ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
27-4-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 86, పేజీలు : 12 వెల : 6.50

సుముద్ర గర్భంలో 900 అడుగుల లోతున భారీ బిలం 9లో
పాడేరు ఘాట్‌లో దుర్ఘటన.. ముగ్గురు మృతి 11లో

## ఇంటర్ ఫలితాల్లో బాలికల హవా



### కృష్ణాజిల్లాలో అత్యధిక ఉత్తీర్ణత
### విజయనగరంలో అతితక్కువ
### ఫలితాలు విడుదల చేసిన మంత్రి బొత్స

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాలు బుధవారం సాయంత్రం విడుదలయ్యాయి.విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఈ ఫలితాలను విడుదల చేసారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో 61శాతం ఉత్తీర్ణత,రెండవ సంవత్సరంలో 72శాతం ఉత్తీర్ణత లభించింది. గతనెలలో ఇంటర్ పరీక్షలు జరిగాయి. కేవలం 22 రోజుల్లోనే ఇంటర్మీడియెట్ బోర్డు ఈ ఫలితాలను విడుదల చేయడం గమనార్హం.మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 4.33లక్షల మంది హాజరయ్యారు.ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 3.79మంది హాజరయ్యారు.వృత్తి విద్యా కోర్సులకు 83,749 మంది హాజరయ్యారు.ఈ ఏడాది పరీక్షా సమయానికి నిమిషం ఆలస్యమైన అనుమతించని పరిస్థితులున్నాయి,ఇంటర్ మొదటి సంవత్సరంలో 2.66 లక్షల మంది, సెకండ్ ఇయర్‌లో 2.72లక్షల మంది ఉత్తీర్ణత సాధించారు. లభించిన సమాచారాన్ని అనుసరించి ఫలితాల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్,సెకండ్ ఇయర్ ఫలితాల్లో విద్యార్థినిలే అత్యధికంగా ఉత్తీర్ణత ≫2

# పిల్లలందరూ లీడర్లు కావాలి

### ప్రతి విద్యార్థి సత్యనాదెళ్ల అవ్వాలి
### మంచి జరిగితే మీరే నా వెంట రండి
### నార్పల సభలో సిఎం జగన్
### వసతి దీవెన కింద బటన్ నొక్కి
### నిధులు మంజూరు చేసిన సిఎం



బుధవారం నార్పలలో జరిగిన విద్యార్థి వసతి దీవెన కార్యక్రమంలో నిధులు విడుదలచేస్తున్న సిఎం జగన్

**అనంతపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త బ్యూరో :** నా దైర్యంమీరే.. నా ఆత్మ విశ్వాసంమీరే..నా నమ్మకం మీరే.. మీ అందరి తోడు జగనన్నే కావాలి, మీ ఇంట్లో జగనన్న వల్ల వైఎస్సార్సీ ప్రభుత్వంలో మేలు జరిగిందో లేదా చూడండి. మంచి జరిగిందని నమ్మితే.. మీరే సైనికులుగా నా వెంట రండి. మీ జగనన్న ఎవరినీ నమ్ముకోలేదు. ఆ దేవుడిని నమ్ముకున్నాడు. ప్రజలైన మిమ్మల్ని నమ్ముకున్నాడని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అబద్దాలను, మోసాలను నమ్మకండి రాబోయే రోజుల్లో మరిన్ని అబద్దాలు చెబుతారని మోసపూరిత మాటలతో మీ ముందుకు వస్తాడని ఆయన ప్రజలకు హెచ్చరించారు.

అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలో విద్యార్థి వసతి దీవెన కార్యక్రమం కింద రాష్ట్రంలోని విద్యార్థులకు బటన్ నొక్కి నిధులు మంజూరు చేసే కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనిమాట్లాడారు. శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర మంత్రులు బొత్స సత్య నారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ≫2

# పేలిన పాతర

### ● చత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఘాతుకం ● 10 మంది జవాన్లు, డ్రైవర్ హతం
### ● దురదృష్టకర చర్య: సిఎం భూపేష్ బఘేల్ ● కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆరా



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

**భద్రాచలం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టులు మరోసారి పంజా విసిరారు. అదును చూసి భద్రత బలగాలపై దాడులకు దిగిన మావోయిస్టులు మరో ఘాతుకానికి పాల్పడ్డారు. దంతేవాడు జిల్లాలోని అరస్‌పూర్ ప్రాంతంలో బుధవారం జవాన్ల ప్రయాణిస్తున్న మినీ బస్సును ఐఈడీ మందు పాతర పెట్టి పేల్చేశారు. ఈఘటనలో 11మంది జవాన్లు అక్కడికక్కడే మృతి చెందారు. మరికొందరు క్షతగాత్రులయ్యారు. మరణించిన జవాన్లను డిఫెన్స్ రీసెర్చ్ టీంకుచెందిన వారుగా గుర్తించినట్లు ఆర్మీ అధికారులు,బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు.మృతులలో 10 మంది డీఆర్జీ జవాన్లు, 1 డ్రైవర్ ఉన్నట్లు అధికారికంగా వెల్లడించారు. వీరిలో హెడ్ కానిస్టేబుల్‌లు జోగా సోధి, మున్నా రామ్‌కడ్తి, సంతోష్‌తమో, కానిస్టేబుల్‌లు దుల్గో మాండవి, లక్ష్మ మార్కం, జోగా కవాసి, హరిరామ్ మాండవి, రాజురామ్ కర్తమ్, జైరా పొడియం, డ్రైవర్ ధనిరామ్ యాదవ్‌లుగా గుర్తించినట్లు వివరించారు. కాగా మృతదేహాలను, క్షతగాత్రులను రాయ్‌పూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే ≫2

## యర్రగొండపాలెం ఘటనపై గవర్నర్‌కు టిడిపి ఫిర్యాదు

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పార్టీ అరాచకాలు హద్దులు దాటుతున్నాయని టిడిపి నేతలు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకుని ఫిర్యాదు చేసారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కాన్వాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణించిన టిడిపి నేతలు స్వయంగా విజయవాడ రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకుని ఫిర్యాదు పత్రాన్ని అందజేసారు. అనంతరం ఆ పార్టీ నాయకులు వర్లరామయ్య, బొండా ఉమా, పీతల సుజాత రాజ్‌భవన్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ సిఎం జగన్ ఉద్దేశపూర్వకంగా పోలీసుల సహకారంతో తమ పార్టీ కార్యకర్తలు, నాయకులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. యర్రగొండవాని పాలెంలో మంత్రి సురేష్ ఆధ్వర్యంలో చంద్రబాబు కాన్వాయ్‌పై దాడులు నిర్వహించారన్నారు. ఇదే అంశాన్ని గవర్నర్‌కు వివరించామన్నారు.ఆయన సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి తమ పార్టీ కార్యకర్తలపైన, ప్రశ్నించిన వారిపైన జరుగుతున్న దుర్మార్గపు దాడుల గురించి వివరించామన్నారు. గవర్నర్ తమ మాటలు సానుకూలరీతిలో విన్నారన్నారు. యర్రగొండపాలెం ఘటనను తీవ్రంగా తీసుకుంటున్నామన్నారు.



E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP
AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.
*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only **Ex – Showroom Price Delhi.



బుధవారం బాదల్ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# బాదల్‌కు ప్రధాని మోడీ నివాళి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** పంజాబ్ సిక్కు దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి ప్రకాష్‌సింగ్ బాదల్ భౌతిక కాయాన్ని ప్రధాని మోడీ బుధవారం సందర్శించి నివాళులర్పించారు. మొహాలిలోని ప్రైవేటు ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన మహానేతకు ఆయన ఘననివాళి అర్పించారు. బాదల్‌మృతికి సంతాప సూచకంగా పంజాబ్‌ప్రభుత్వం బుధవారం సెలవు ప్రకటించింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, బ్యాంకులు రాష్ట్రంలో ఒక్కరోజు బాదల్‌కు గౌరవ సూచకంగా మూసివేసారు. చండీ ఘర్‌పోలీసులు కూడా ట్రాఫిక్ రద్దీని అరికట్టేందుకు పలు మార్గదర్శకాలు జారీచేసారు. అకాలీదళ్‌పార్టీ కేంద్ర కార్యాలయం సెక్టార్ 28 నుంచి ఈ ట్రాఫిక్ సూచనలు అమలుకానున్నాయి. బాదల్ భౌతిక కాయాన్ని కేంద్ర పార్టీకార్యాలయానికి సందర్శకుల వీక్షణార్థం తీసుకువస్తున్నారు. గురువారం ఆయన స్వగ్రామం ముక్త్‌సర్ జిల్లాలోని బాల్‌గ్రామంలో అంత్యక్రియలనిర్వహిస్తారు. బాదల్ పంజాబ్‌కు ఐదుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసారు. 1970ల్లో కేంద్ర మంత్రిగాకూడా పనిచేసారు. పార్టీరహితంగా ఆయన మృతికి వివిధ ప్రముఖులు,నాయకులు సంతాపాలుప్రకటించారు. ప్రధానిమోడీతోపాటు పంజాబ్ సీఎం భగవంత్‌సింగ్‌మాన్ ఇతర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. రాష్ట్రంలో దిగ్గజ నేతగా వెలుగొందిన ప్రముఖ నేత తమకు లేకుండా పోయారని పంజాబీసిఎం నివాళి అర్పించారు.

# మే 1 నుంచి వేసవి సెలవులు

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవులను ప్రకటించింది. మే1వ తేదీనుంచి జూన్11వ తేదీ వరకు ఈ సెలవులు కొనసాగుతాయి.ఈ మేరకు ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.తిరిగి పాఠశాలలు జూన్ 12వ తేదీ సోమవారం నుంచి ప్రారంభమవుతాయని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ పేరిట విడుదల చేసిన ఉత్తర్వుల్లో వెల్లడించింది.రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నింటికి ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని పాఠశాల విద్యాశాఖ తెలిపింది. ఉత్తర్వులు విరుద్ధంగా పాఠశాలలను నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ హెచ్చరించింది. ప్రస్తుత విద్యాశాఖకు సంబంధించిన తుది పరీక్షలు ఈ నెల 29న ముగుస్తాయి.వేసవి శెలువులు అనంతరం పాఠశాలలు ప్రారంభమైన వెంటనే నూతన విద్యాసంవత్సరానికి సంబంధించి జగనన్న విద్యాకానుకను అందించేందుకు పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది.ఇప్పటికే పాఠశాల విద్యార్థులకు అందించే స్కూల్‌బ్యాగులు,షూలు,ఏకరీతి దుస్తులు,స్టేషనరీ తదితరంశాలపై సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది.వేసవిలో విద్యార్థులు బయటకు రాకుండా వారిలో సృజనాత్మకతను పెంచే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

# పిల్లలందరూ లీడర్లు కావాలి

≫మేరుగ నాగార్జున, రాష్ట్ర విద్య సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తదితర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర నాయకులు పాల్గొన్న సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తీరుపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పంచతంత్రంలో పులి, బంగారు కడియం కథ చెప్పి, ఆ కథలో ముసలి పులి తరహాలోనే చంద్రబాబుతీరు ఉందని ఆయన వివరించారు. క్రమం తప్పకుండా నరమాంసం తినే పులి ముసలిది అయిపోయింది. వేటాడే శక్తి, పరిగెత్తే ఓపిక పులికి పోయింది. ఉన్నచోటనే కూర్చుని నాలుగు నక్కలను పులి తోడేసుకుంది. మనుషులను ఎలా తినాలని ప్లాన్ చేసింది. బంగారు కడియం ఆశ చూపి మడుగులోకి మనుషులను దింపి చంపితినేది. దీంతో ఆ పులిని నమ్మేవారు కాదు. అయినా సరే ఆగక నేను సీనియర్ మోస్టు పులిని ఈ అడవిలో 40 ఏళ్ల ఇండస్ట్రీ అనే మాటలు చెప్పేది. నేను గతంలో నరమాంసం తినేవాన్ని ఇప్పుడు మంచోన్ని అయిపోయాను, ఇప్పుడు తినదలచుకోలేదని చెప్పేది. ఆ విధంగా ఆ పులి నమ్మించి కాస్తో కూస్తో నమ్మేవాళ్ల బంగారు కడియాల కోసం మడుగులోకి దిగితే.. మళ్లీ పులి చంపుకుని తినేది ఈకథ ద్వారా ఆ ముసలిపులి ఎవరంటే.. టిడిపి నేత చంద్రబాబుఅని కథ చెప్పి సీఎం జగన్‌మోహన్ రెడ్డి వివరించారు. అపద్దాలు ఆడే వారిని వంచకులను వెన్నుపోటు పొడిచే వారిని మాయమాటలు చెప్పే వారిని ఎలాంటి పరిస్థితుల్లో నమ్మవద్దని, ఆ ముసలాయన ఎవరో కాదు నారా చంద్రబాబునాయుడు అని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సభికులకు వివరించారు. జాబు రావాలంటే బాబు రావాలని, చంద్రబాబు మళ్లీ చెబుతున్నాడు. ఆ మనిషికి ఇంకా బుద్దే రాదని గతాన్ని గుర్తుకు తెచ్చుకోమని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బ్యాంకుల్లో ఉన్న బంగారు తిరిగి రావాలంటే.. బాబురావాలి, పిల్లలకు ఉద్యోగాలురావాలంటే బాబురావాలని టిడిపి అధికారంలోకి రాక ముందు ప్రకటనలు ఇచ్చారని టిడిపి అధికారంలోకి వచ్చాక ఏమి చేయలేదన్నారు. నెలనెలా నిరుద్యోగ భృతి ఇస్తానని చంద్రబాబు నిరుద్యోగులను మోసం చేశారు. ఎన్నికలకు ముందు పింఛన్లు ఇస్తానని, పొదుపు సంఘాలకు ఏదో చేస్తానని హామీలు ఇచ్చి చేతులు ఎత్తేశారన్నారు. చంద్రబాబు సీఎం అయిన తర్వాత పొదుపు సంఘాలకు 14,200 కోట్లు మాఫీ చేయలేదని, సున్నా వడ్డీ పథకాన్ని కూడా రద్దు చేశాడని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గత చంద్రబాబునాయుడు పాలనపై విరుచుకు పడ్డారు. ఇదే పెద్ద మనిషి మళ్లీ టేపరికార్డు ఆన్ చేశారని, అవే డైలాగులు చెబుతున్నాడని ఆయన మాయ మాటలు, మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.

**మన పిల్లలంతా సత్యనాదెండ్లలా తయారు కావాలి :**

మన పిల్లలు అత్యుత్తమంగా తీర్చి దిద్దేలా వైఎస్సార్సీ ప్రభుత్వం విద్యా సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ ప్రయ త్నాలు కేవలం ఉద్యోగాల కోసం కాదు, లీడర్లుగా వారిని తీర్చి దిద్దాలని తపన పడుతున్నానని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. మన పిల్లల్ని లీడర్లుగా చేసేందుకే జగనన్న ఆలోచిస్తున్నాడు. మన పిల్లలంతా మైక్రో సాఫ్ట్ సత్యనాదెండ్లలా తయారు కావాలి. ఒక్క సత్యనాదెండ్ల నాదెండ్ల కాదు, ప్రతి ఒక్కరూ సత్యనాదేండ్ల కావాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల హర్ష ధ్వనుల మధ్య వెల్లడించారు. స్కూళ్లల్లో ఐఎఫ్‌పి ప్యానల్స్ పెడుతున్నాం, డిజిటల్ క్లాసురూముల ద్వారా పాఠాలు చెప్పబోతున్నాం, రాబోయే రోజుల్లో ప్రభుత్వ స్కూళ్లతో ప్రైవేట్ స్కూల్స్ పోటీ పడాల్సి వస్తుందని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అభిప్రాయ పడ్డారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు కూడా ఇస్తున్నాం. వచ్చే జూన్ నెల నుంచి నాడు-నేడు మొదటి దఫా పూర్తి చేసుకున్న 15,750 స్కూళ్లలో 6వ తరగతి ఆపై చదువులకు సంబంధించి దాదాపు 30,230 తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ లాక్ ప్యానల్ ఏర్పాటు చేస్తున్నాం. డిజిటల్ బోధన వైపు ప్రభుత్వ స్కూళ్లు అన్ని అడుగులు వేస్తున్నాయి. ప్రభుత్వ స్కూళ్లల్లో మొదటి సారి సబ్జెక్టు టీచర్స్‌ను తీసుకొచ్చిన ఘనత ఈ నాలుగేళ్ల పాలనలో కనిపిస్తోంది. ప్రభుత్వ స్కూళ్లలో రోజుకో మేనూతో గోరు ముద్ద కనిపిస్తోంది. ప్రభుత్వ బడులన్నీ నాడు-నేడుతో రూపురేఖలు మారుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ప్రైవేట్ స్కూళ్లు కూడా పిల్లలకు ట్యాబులు ఇవ్వక తప్పదు. వారు కూడా 6వ తరగతి నుంచే డిజిటల్ బోధన చేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆయనవెల్లడించారు. ఉన్నత చదువులు చదివే విద్యార్థులు కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆయన వివరించారు. ప్రపంచంలో లీడర్లుగా చేసేందుకే నేను కృషి చేస్తున్నా, మీ అందరికీ ఒక్కటే చెబుతున్నా నాలెడ్జి ఈజ్ ఏ పవర్ అంటారు. ఎడ్యుకేషన్ ఈజ్ ఏ నాలెడ్జ్ అన్నది గుర్తు పెట్టుకోవాలి, మీరు ఎదగాలి. మీ జగనన్న మీ గురించి ఆలోచన చేస్తోంది ప్రపంచంలో బ్రతకడానికి మాత్రమే కాదు ప్రపంచంలో మిమ్మల్ని లీడర్లుగా చేసేందుకు మీఅన్న ఆలోచన చేస్తున్నాడని ప్రతి విద్యార్థి తనకు తాను నిరూపించుకోవా లన్న నిశ్చయం ఉండాలన్నారు. మంచి డిగ్రీలు కూడా మీ చేతిలోకి అందుబాటులోకి వస్తే.. ఆ తర్వాత ప్రపంచం మీ చుట్టూ తిరుగుతుందని ఆ విషయాలు గుర్తించుకుని బాగా చదవాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈసభలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రా రెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, కాపు రామ చంద్రారెడ్డి, ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, శివరామిరెడ్డి, పోతుల సునీత, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




బుధవారం నార్పలలో సిఎం జగన్‌కు ఘనస్వాగతం పలుకుతున్న ప్రజలు

# సిఎం హెలీ కాప్టర్‌కు సాంకేతిక లోపం

## రోడ్డు మార్గాన నార్పల నుంచి పుట్టపర్తికి వెళ్లిన సిఎం జగన్

**అనంతపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా పర్యటనలో హెలీక్యాప్టర్‌కు సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో నార్పల నుంచి పుట్టపర్తికి రోడ్డు మార్గాన వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రోడ్డు మార్గాన వెళ్లిన సమయంలో ధర్మవరం మండలం పోతుల నాగేపల్లి వద్ద రైతులు తమకు నష్ట పరిహారం ఇవ్వాలని సిఎం కాన్వాయ్‌ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. పేదల ఇళ్ల స్థలాల కోసం 210 ఎకరాలు ఇచ్చామని, దానికి పరిహారం ఇవ్వలేదని రైతులు నిరసన వ్యక్తం చేశారు. సిఎం కాన్వాయ్‌ను రైతులు అడ్డుకునే ప్రయత్నం చేయగా సిఎం జగన్ భద్రతా సిబ్బంది వారిని పక్కకు లాగి పడేశారు. వివరాల్లోకి వెళితే.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం అనంతపురం జిల్లాపర్యటనకు వచ్చారు. శింగనమల నియోజకవర్గం నార్పలలో జగనన్న వసతి దీవెన కార్యక్రమం కింద విద్యార్థులకు బటన్ నొక్కి నిధులు మంజూరు చేశారు. బహిరంగ సభ ముగిసిన తర్వాత బుధవారం నార్పలలో ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్‌కు మద్యాహ్నం 1:10కి చేరుకున్నారు. అక్కడ హెలీప్యాడ్ వద్ద 1:10 నుంచి 3:20 వరకు దాదాపు రెండు గంటల 10 నిమిషాలు సమయం వెచ్చించి వైఎస్సార్సీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, ద్వితీయ శ్రేణి నాయకులతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విడివిడిగా మాట్లాడి యోగ క్షేమాలను తెలుసుకోవడం విశేషం. ఆ తర్వాత నార్పల హెలీప్యాడ్ నుంచి హెలీ కాప్టర్‌లో పుట్టపర్తికి వెళ్లాలనుకుంటే హెలీ క్యాప్టర్‌కు సాంకేతిక సమస్య వచ్చింది. దీంతో బుధవారం మధ్యాహ్నం 3:20 గంటలకు నార్పల హెలీ ప్యాడ్ నుంచి పుట్టపర్తి విమానాశ్రయానికి రోడ్డు మార్గాన బయల్దేరి వెళ్లారు.

# కొలిక్కి రాని ఎపి భవన విభజన సమస్య

## వారం తరువాత మరో సారి తెలుగురాష్ట్రాల అధికారుల సమావేశం

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలోని ఏపీ భవన్ విభజన సమస్య ఒక కొలిక్కి రాలేదు.బుధవారం ఎపి భవన్ విభజనపై కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ సంజీవ్‌కుమార్ జిందాల్ అధ్యక్షతన జరిగిన తెలుగు రాష్ట్రాల ఉన్నతాధికారుల సమావేశం ఎటువంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసింది.మరో వారం తరువాత తిరిగి సమావేశం కావాలని నిర్ణయించింది. ఏపీ ప్రభుత్వం తరపున ఉన్నతాధికారులు ఆదిత్య నాథ్‌దాస్, ప్రేమచంద్రారెడ్డి, రావత్, హిమాన్షు కౌశిక్, తెలంగాణా ప్రభుత్వం తరపున రామకృష్ణా రావు, గౌరవ్ ఉప్పల్ ఈ సమావేశానికి హాజర య్యారు. తొమ్మిదేళ్లుగా ఒకే ప్రాంగణంలో ఏపీ, తెలంగాణా భవనాలు కొనసాగుతున్నాయి. తాత్కాలికంగా 58:42 నిష్పత్తి పద్ధతిలో గదుల విభజన, నిర్వహణ జరుగుతుంది. ఎపి విభజన తరువాత, విభజన చట్టం అమలుపై కేంద్ర హోంశాఖ ప్రత్యేక దృష్టిని పెట్టింది.దేశరాజధానిలోని ఏపీ భవన్ విభజనపై తెలుగు రాష్ట్రాల ఉన్నతాధికారులతో కేంద్రం సమావేశాలను నిర్వహిస్తూ వస్తుంది.ఈ అంశంపై ఇప్పటి వరకు ఏ సమావేశంలోను ఇరు రాష్ట్రాలు ఒక అభిప్రాయానికి రాలేదు.ఈ క్రమంలో నేటి సమావేశంలో పలు కొత్త ప్రతిపాదనలు తెర పైకి వచ్చినట్లు సమాచారం.ఢిల్లీలోని సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన ఏపీ భవన్ స్థలాన్ని జనభా నిష్పతిన పంచాల్సి ఉంటుంది.

# పేలిన పాతర

≫ అవకాశం ఉన్నట్లు ఉన్నతాధికారులు తెలియజేశారు. అరన్‌పూర్‌లో మావోయిస్టుల ఉనికి ఉందన్న పక్కా సమాచారంతో డీఆర్జీ బృందం నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టింది. సంఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో వందలాది మంది బలగాలు సంఘటన స్థలానికి చేరుకుని కూంబింగ్ చేపట్టారు. ఈ ఘటనపై ఐజి దంతేవాడ జిల్లాలోని అరన్‌పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్ట్ క్యాడర్ ఉన్నారని సమాచారం అందిందని చెప్పారు. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కోసం దంతేవాడ నుంచి డిఆర్‌జీ ఫోర్స్ ఆపరేషన్ ముగించుకుని వెనుదిరిగి వస్తున్న సమయంలో మావోయిస్ట్‌లు ఐఇడిని పేల్చారని ఆయన వివరించారు. కాగా ఇటీవల కొంతకాలంగా పోలీసులకు మావోయిస్ట్‌లకు మధ్య దాదాపుగా యుద్ధవాతావరణం నెలకొంది. గత వారంలో మావోయిస్ట్‌లు ఒక లేఖ విడుదల చేస్తూ కామ్రేడ్స్‌ను హతమార్చిన పోలీసులపై ప్రతీకార చర్య త్వరలోనే ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారు. ఘటన జరిగిన వెంటనే చత్తీస్‌గడ్ ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. మావోయిస్ట్‌లు ఒక పథకం ప్రకారం పోలీసులను అక్కడికి రప్పించి మందుపాతర పేల్చి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు గుర్తించారు. క్షతగాత్రులను వెంటనే రాయ్‌పూర్ ఆసుపత్రికి తరలించడంతో పాటు వారికి ప్రత్యేక చికిత్స సదుపాయాలను సమకూర్చాలని ఆదేశించారు. మరోపక్క అదనపు బలగాలను ఆ ప్రాంతంలో మోహరింపచేశారు. మావోలు అక్కడి పరిసరాల్లోనే సంచరిస్తూ ఉంటారని, వారిని పట్టుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇది చాలా దురదృష్టకర ఘటనగా అభివర్ణించారు. ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఉపేక్షించదని అన్నారు. మావోల కదలికలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తామని ఆయనఅన్నారు. పోలీసులను హతమార్చిన మావోయిస్ట్‌లను వదిలిపెట్టేది లేదని, వారికి పట్టుకుని చట్టం ముందు నిలబెడతామని ఆయన అన్నారు,

**ఘటనపై కేంద్ర హోం మంత్రి ఆరా ..**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగిన నక్సల్స్ ఘాతుకంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా రాష్ట్ర ముఖ్యమంత్రితో చరవాణి ద్వారా సంప్రదించి సమాచారం తెలుసుకున్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఆర్మీ బలగాలకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుందని, నక్సలెట్‌ల ఏరివేతకు పూర్తి సహకారం అందిస్తామని ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. కాగా ప్రధాని మోడీ ఈ ఘటనపై స్పందించారు. అమరవీరుల త్యాగం వృధాకాదని అన్నారు. పోలీసుల మృతి పట్ల ప్రధాని సంతాపం ప్రకటించారు,

# బాలికల హవా

≫సాధించారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యార్థులు 58శాతం, విద్యార్థినిలు 65శాతం ఉత్తీర్ణత సాధించారు.అదే ద్వితీయ సంవత్సరంలో విద్యార్థులు 68శాతం ఉత్తీర్ణత సాధిస్తే.విద్యార్థినీలు 75శాతం ఉత్తీర్ణత సాధించారు.వృతి విద్యాకోర్సుల ఫలితాలను కుడా విడుదల చేసారు.గతంలో ఎన్నడులేని విధంగా ప్రథమ,ద్వితీయ సంవత్సరాల ఇంటర్ ఫలితాలను ఇంటర్‌బోర్డు ఈ ఏడాది ఒక్కసారే విడుదల చేసింది. ఫలితాల్లో ఎప్పటి మాదిరిగానే కృష్ణా జిల్లా 83శాతం ఉత్తీర్ణత్తో మొదటి స్థానంలో నిలిచింది.విజయనగరం జిల్లా 57శాతం ఉత్తీర్ణత్తో ఆఖరి స్థానంలో నిలిచింది.78శాతం ఉత్తీర్ణతతో గుంటూరు జిల్లా ద్వితీయ స్థానం,77శాతం ఉత్తీర్ణతతో పశ్చిమగోదావరి జిల్లా తృతీయ స్థానంలో నిలిచింది.ఇక ఒకేషనల్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 36,031 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 17,507 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.మొదటి సంవత్సరంలో మొత్తంగా 49శాతం ఉత్తీర్ణత లభించింది.ఒకేషనల్ ఇంటర్ రెండవ సంవత్సరానిగాను 31,293 మంది పరీక్షలకు హాజరయ్యారు. 19,430 మంది పాస్‌గా 62శాతం ఉత్తీర్ణత లభించింది.ఫలితాలను విడుదల చేసిన అనంతరం బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విద్యాసంవత్సరానికి ఏ మాత్రం ఇబ్బందిలేకుండా ఇంటర్ ఫలితాలు వెల్లడించామన్నారు.గత ఏడాది మీద గణీయంగా ఉత్తీర్ణత పెరిగిందన్నారు.సప్లిమెంటరీ పరీక్షలను మే 24 తేది నుంచి జూన్ 1వ తేది వరకు నిర్వహిస్తామన్నారు.సప్లిమెంటరీ ప్రాక్టికల్స్ జూన్ 5వ తేది నుండి 9వ తేది వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.వెలువడిన ఫలితాలకు సంబంధించి రీ కౌంటిగ్, రీవేరిఫికేషన్ల కోసం దరఖాస్తు గడువు తేదిని మే 6వ తేదిలోఆ నిర్ణయించినట్లు మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.షెడ్యూల్ విడుదల కాకముందే ఎవ్వరు అడ్మిషన్లు తీసుకోవద్దని ఫలితాల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్‌బోర్డు కార్యదర్శి ఎంవీ శేషగిరిరావు అన్ని కళాశాల యాజమాన్యాలకు స్పష్టం చేసారు. జూన్ 1కి ముందు తరగతులు నిర్వహించవద్దన్నారు.నిబందనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.అన్ని ప్రభుత్వ,ప్రైవేటు,ఎయిడెడ్,కేజీబీవీలు,హైస్కూల్ ప్లస్, ఏపీఆర్‌జెసీ, గురుకులాలు, మోడల్ స్కూళ్లు, రైల్వే, సాంఘిక సంక్షేమం,గిరిజన సంక్షేమం ఆశ్రమ కళాశాలలు, వృత్తి విద్యాజూనియర్ కళాశాలలకు ఈ ఆదేశాలు వర్తిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యా కమీషనర్ సురేష్‌కుమార్ ఎస్ఎస్ఏఎస్ బీడీ శ్రీనివాస్,ఎండీఎం డైరెక్టర్ నిధి మీనన్,పాఠ్యపుస్తకాల ముద్రణా సంస్థ డైరెక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి, బోర్డ్‌ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**27-4-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె అశ్వని
సప్తమి మ.12-45; పునర్వసు ఉ.06-26
వర్జ్యం మ.03-17 ల 05-03
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విదేశీ వస్తువులు కొనుగోలు. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి.

**వృషభం:** ఆకస్మిక ధన లాభం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మిథునం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. రుణాలు తీరుస్తారు. స్త్రీలకు సమస్యలు.

**సింహం:** ఉన్నతాధికారం లభిస్తుంది. శత్రువులపై విజయం సాధిస్తారు.

**కన్య:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**తుల:** ఆర్థికంగా బాగుంటుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి.

**వృశ్చికం:** వాహన యోగం. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం కుదుట పడుతుంది. ఆర్థిక లాభం.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచన. కుటుంబ గౌరవం వృద్ధి.

**మీనం:** చిరు వ్యాపారులకు లాభం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్


SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:26/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 734896
2nd Prize Rs.7000/- 05281
3rd Prize Rs.3500/-
00796 24143 31860 36373 39504
57136 64163 81032 92761 98927
4th Prize Rs.200/-
1935 1945 3912 4062 4340 4854 5607
5628 5813 7858
5th Prize Rs.100/-
0417 1980 3245 3779 4064 4694 5512
7033 8289 9044
6th Prize Rs.50/-
0080 1508 3022 3802 5744 7672 8972
0142 1517 3160 3980 5909 7886 9154
0292 1654 3279 4413 5915 7920 9351
0476 1801 3284 4445 6053 7926 9369
0538 1897 3348 4465 6182 7949 9580
0717 1974 3364 4787 6206 8023 9728
0719 2195 3408 5148 6245 8094 9791
0810 2201 3433 5202 6280 8142 9799
0838 2465 3463 5245 6536 8436 9809
0864 2629 3673 5262 6801 8478 9918
0890 2656 3685 5484 6983 8628
0944 2730 3716 5505 7001 8640
1021 2907 3725 5613 7011 8852
1245 2952 3781 5668 7068 8884
1289 2967 3796 5736 7141 8934

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 229753
2nd Prize Rs.7000/- 81905
3rd Prize Rs.3500/-
08084 28344 32940 37095 43585
49393 52161 83712 83911 87464
4th Prize Rs.200/-
0141 0749 0934 2188 2250 3580 4614
6367 7234 8438
5th Prize Rs.100/-
0611 0922 2319 4513 5377 5422 6109
6916 7074 9251
6th Prize Rs.50/-
0102 1978 3844 5269 6948 8369 9338
0225 2022 3857 5303 6968 8398 9345
0374 2136 3975 5341 6990 8475 9361
0559 2148 4015 5369 7109 8544 9394
0743 2175 4030 5512 7119 8545 9722
0938 2318 4289 5579 7378 8724 9724
1005 2418 4344 5584 7446 8826 9743
1035 2539 4499 5909 7505 8831 9889
1291 2706 4508 6235 7535 8862 9944
1353 2900 4610 6249 7691 8864 9979
1357 3032 4689 6415 7720 8939
1526 3104 4795 6420 7831 9024
1683 3110 4907 6532 8181 9186
1906 3134 5160 6810 8293 9213
1950 3464 5206 6938 8296 9249

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:26/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 513864
2nd Prize Rs.7000/- 92600
3rd Prize Rs.3500/-
03577 08277 28559 48015 49657
54012 55561 57109 62595 78907
4th Prize Rs.200/-
0708 1916 2320 2778 4219 6876 7065
7245 7448 7955
5th Prize Rs.100/-
0043 0729 0921 1375 3597 4807 6439
6550 8475 8691
6th Prize Rs.50/-
0291 2133 3321 4851 6011 7120 8717
0417 2237 3366 4862 6153 7195 8892
0435 2268 3453 4967 6178 7196 8979
0489 2461 3538 5015 6302 7215 9237
0569 2491 3743 5055 6313 7365 9274
0584 2592 3813 5060 6453 7486 9630
0839 2647 3965 5177 6511 7659 9699
0906 2671 4023 5191 6542 7730 9711
1051 2686 4040 5291 6588 7748 9781
1078 2771 4178 5294 6926 7792 9852
1091 2846 4191 5335 6952 7984
1172 2929 4349 5400 7007 8163
1380 3043 4400 5437 7022 8438
1715 3095 4401 5584 7079 8521
1883 3143 4809 5672 7082 8658

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 342414
2nd Prize Rs.7000/- 95518
3rd Prize Rs.3500/-
29002 41488 46111 48451 59037
60661 82202 87248 87655 92854
4th Prize Rs.200/-
0322 0540 2032 2197 2684 3381 4547
5822 7905 8415
5th Prize Rs.100/-
0234 0244 0333 0656 1258 2733 3037
4687 5567 7568
6th Prize Rs.50/-
0003 1554 2579 3863 5404 7594 9275
0183 1611 2658 3923 5572 7671 9355
0260 1684 2890 4001 6010 7891 9433
0290 1819 2929 4105 6340 7917 9488
0317 1884 3114 4246 6386 7988 9552
0342 1947 3157 4291 6388 8091 9575
0475 1983 3230 4341 6401 8195 9712
0553 1998 3327 4415 6498 8444 9750
0722 2189 3388 4529 6534 8472 9790
0787 2219 3425 4675 6603 8536 9854
1087 2257 3550 4783 6726 8566
1162 2267 3637 5147 7280 8838
1497 2322 3669 5155 7440 9041
1515 2328 3718 5198 7515 9042
1534 2389 3787 5397 7570 9141

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:26/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 654489
2nd Prize Rs.7000/- 52993
3rd Prize Rs.3500/-
00050 09381 15926 23788 30980
31193 46113 57256 68822 88720
4th Prize Rs.200/-
0826 1904 2131 2787 3022 5541 8371
9202 9310 9840
5th Prize Rs.100/-
0027 1896 2537 3266 4445 5163 6348
7365 8724 9388
6th Prize Rs.50/-
0127 1833 2828 4307 6425 7466 8760
0272 1836 2896 4528 6632 7469 8778
0401 1909 2958 4949 6676 7495 8974
0514 2086 3156 5030 6781 7516 9184
0516 2237 3187 5085 6830 7537 9242
0716 2328 3323 5218 6840 7550 9371
0762 2382 3326 5279 6898 7681 9389
1085 2436 3709 5286 6947 7722 9489
1142 2464 3765 5362 6998 7740 9572
1224 2524 3849 5581 7015 7879 9755
1277 2541 3868 5651 7019 7919
1287 2586 3940 5657 7143 7921
1477 2598 4031 5869 7215 8009
1609 2620 4080 6123 7336 8380
1798 2650 4299 6352 7338 8578

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 158247
2nd Prize Rs.7000/- 65171
3rd Prize Rs.3500/-
13034 14808 17147 34695 37915
63660 68712 69411 70417 94048
4th Prize Rs.200/-
0588 5296 5449 5588 6167 6648 6738
7820 8192 8893
5th Prize Rs.100/-
0624 1713 3367 4123 4717 7738 8199
8424 9178 9952
6th Prize Rs.50/-
0064 1440 2416 3276 5113 6382 8875
0250 1575 2490 3310 5150 6683 8920
0341 1582 2523 3373 5214 6973 9156
0403 1595 2575 3467 5243 7415 9282
0471 1615 2638 3676 5410 7502 9395
0545 1675 2775 3799 5492 7512 9652
0578 1778 2827 3800 5590 7694 9745
0609 2045 2921 4031 5954 8061 9886
0803 2064 2932 4298 6000 8105 9908
0904 2107 3003 4327 6107 8207 9933
1032 2143 3036 4476 6116 8230
1172 2244 3081 4561 6211 8252
1189 2386 3102 4594 6264 8502
1244 2387 3150 4655 6334 8671
1391 2408 3172 5072 6370 8771

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:26/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 194267
2nd Prize Rs.7000/- 55412
3rd Prize Rs.3500/-
09847 25770 35679 37418 38792
49015 54127 68535 84158 88334
4th Prize Rs.200/-
0072 2991 3980 4486 4556 5558 6359
7544 7719 7924
5th Prize Rs.100/-
0605 1141 2031 3527 4132 4865 6498
7958 8356 8804
6th Prize Rs.50/-
0099 1498 3640 4480 5781 7058 8951
0282 1727 3713 4517 5865 7097 8998
0297 1739 3714 4594 6097 7143 9349
0459 1751 3717 4694 6106 7181 9451
0487 1813 3738 4832 6258 7182 9547
0798 1818 3876 4935 6350 7230 9563
0805 2077 3879 5074 6400 7338 9638
0845 2144 3940 5119 6408 7800 9737
0903 2220 3983 5163 6472 8074 9902
0936 2443 4090 5323 6544 8096 9910
1133 2712 4128 5500 6645 8323
1136 2726 4136 5564 6914 8413
1205 2940 4147 5640 6971 8439
1260 3147 4350 5645 7014 8463
1486 3263 4389 5732 7021 8656

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 583143
2nd Prize Rs.7000/- 28123
3rd Prize Rs.3500/-
00700 01557 04706 30042 41435
50218 54195 60816 85403 96508
4th Prize Rs.200/-
0273 0844 0945 1399 1950 5909 7915
8757 9327 9762
5th Prize Rs.100/-
0185 0312 0569 1100 4928 4965 6820
8340 9688 9995
6th Prize Rs.50/-
0025 1556 3650 5345 6448 7647 9164
0174 1576 3667 5415 6469 7797 9189
0231 1797 3702 5549 6686 7961 9190
0325 2043 3931 5589 6698 8041 9274
0775 2084 4112 5590 6907 8064 9319
0808 2359 4183 5771 7045 8085 9466
0862 2366 4413 5772 7052 8140 9511
0911 2377 4422 5866 7083 8554 9567
0923 2462 4676 6011 7112 8705 9701
1010 2747 4689 6118 7216 8743 9986
1200 2823 4806 6134 7227 8926
1261 3199 4889 6146 7293 8960
1274 3257 4978 6154 7294 9104
1288 3538 4988 6189 7457 9143
1475 3562 5045 6437 7474 9152

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:26/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 663435
2nd Prize Rs.7000/- 42302
3rd Prize Rs.3500/-
11565 15202 22445 44312 54880
69449 73003 85398 87980 91558
4th Prize Rs.200/-
2569 4659 5790 7506 7886 8072 8126
8433 8681 8688
5th Prize Rs.100/-
0052 0886 2636 2697 2941 3787 4366
6547 9063 9609
6th Prize Rs.50/-
0048 1049 2782 4346 6128 8160 9576
0054 1191 2996 4475 6221 8233 9591
0064 1256 3015 4626 6389 8254 9636
0165 1385 3391 4708 6456 8637 9701
0190 1507 3651 4791 6650 8698 9794
0235 2092 3652 4925 6799 8852 9804
0239 2141 3658 5112 6915 8903 9846
0360 2162 3676 5156 6978 8939 9894
0487 2201 3805 5561 7069 8973 9921
0502 2242 3894 5590 7088 9110 9980
0558 2312 4010 5662 7250 9253
0564 2443 4051 5863 7422 9267
0662 2544 4110 5939 7468 9364
0909 2549 4201 6010 7639 9392
0952 2567 4242 6104 7769 9454

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 742224
2nd Prize Rs.7000/- 53477
3rd Prize Rs.3500/-
15400 39856 48057 52368 66269
70376 79003 80138 86316 96987
4th Prize Rs.200/-
1286 1445 1651 3438 3922 6131 8167
8925 9074 9275
5th Prize Rs.100/-
0341 3781 3886 4314 4668 4760 5249
6087 9324 9664
6th Prize Rs.50/-
0003 1172 2714 4758 6126 7688 9186
0239 1179 2823 4994 6305 7751 9332
0255 1475 3075 5009 6319 7793 9355
0275 1681 3275 5067 6384 7802 9388
0350 1748 3312 5167 6736 8063 9434
0411 1785 3412 5244 6950 8106 9599
0462 1849 3482 5248 7110 8160 9700
0481 1871 3571 5313 7283 8355 9761
0492 1972 3699 5426 7295 8423 9872
0567 2047 3841 5502 7342 8432 9984
0695 2153 4048 5543 7563 8553
0889 2175 4211 5733 7580 8751
0907 2336 4409 5746 7597 8826
0948 2463 4448 5894 7645 8865
0984 2513 4551 5954 7650 9020

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:26/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 965621
2nd Prize Rs.7000/- 76634
3rd Prize Rs.3500/-
19600 21239 32411 32717 43536
54380 65114 76245 87802 98988
4th Prize Rs.200/-
0975 1886 2203 4721 5263 5310 5455
6921 7565 9759
5th Prize Rs.100/-
1388 2543 7268 8163 8403 8496 8597
8738 8959 9433
6th Prize Rs.50/-
0078 1032 2864 4179 5410 7110 9223
0173 1112 3109 4230 5461 7181 9262
0177 1211 3169 4263 5480 7407 9385
0227 1387 3172 4278 5622 7556 9490
0446 1492 3366 4281 5912 7844 9639
0450 1642 3403 4284 6026 8124 9668
0511 1729 3408 4337 6159 8375 9702
0568 1753 3547 4351 6294 8379 9729
0651 1968 3551 4432 6383 8545 9874
0732 2124 3566 4468 6430 8795 9955
0825 2412 3571 4697 6569 8823
0862 2578 3593 4795 6640 8843
0917 2600 3604 4938 6685 8856
0967 2682 3674 4986 6744 8984
1005 2713 4042 5324 6909 9175

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 831730
2nd Prize Rs.7000/- 42791
3rd Prize Rs.3500/-
18315 29108 29830 31337 31995
42624 53607 64932 86420 97343
4th Prize Rs.200/-
0651 1860 3100 4154 5180 7221 7529
8559 9133 9562
5th Prize Rs.100/-
3741 5066 5146 5215 6026 6350 7357
7780 7858 8598
6th Prize Rs.50/-
0227 1643 3320 4730 5720 6821 8980
0282 1816 3364 4771 5944 6921 8990
0354 2297 3386 4782 6047 6930 8991
0393 2368 3393 4804 6060 7329 9159
0406 2385 3477 4879 6080 7548 9235
0470 2478 3573 4919 6208 7809 9312
0540 2483 3783 5104 6249 7915 9420
0627 2500 3849 5204 6275 7945 9542
0742 2572 3867 5277 6446 8076 9643
0829 2649 3955 5494 6488 8205 9858
0841 2734 3970 5515 6523 8317
1042 2812 4109 5520 6540 8341
1051 2860 4201 5565 6550 8648
1225 2894 4614 5641 6588 8921
1571 3019 4627 5667 6674 8952

### సులభ్ కార్మికులు నిరవధిక సమ్మెచేసినా....

# తిరుమలలో పారిశుద్ధ్యం భేష్!



## నాలుగు షిఫ్టుల్లో అదనపు సిబ్బంది 24 గంటలూ సేవలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** న్యాయమైన డిమాండ్ల సాధనకోసం సులభ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె నాల్గవరోజుకు చేరుకున్నా కలియుగ వైకుంఠం తిరుమల పుణ్యక్షేత్రంలో పరిశుభ్రతకు తిరుమల తిరుపతి దేవస్థానం పెద్దపీట వేస్తోంది. ఇందుకు అవసరమైన అదనపు కార్మికులను తిరుపతి నుంచి తిరుమలకు డిప్యూటేషన్‌పై తీసుకువచ్చారు. టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రి, టిటిడి వసతి సముదాయాల్లో ఆరోగ్యవిభాగంలో పారిశుద్ధ్యంవిధులు నిర్వహిస్తున్న సుమారు 500మంది కార్మికులు కొండపై చెత్త, వ్యర్థాలను తొలగించేందుకు ఉపక్రమించారు. నాలుగుషిఫ్టుల్లో 24గంటలూ కొండపై వెంకన్న ఆలయం పరిసరాల్లో, మాఢవీధులు, భక్తుల సంచారం ఉండే పద్మావతి అతిథిగృహాలు, సిఆర్ఒ, పిఎసిలు, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు తదితర ప్రాంతాల్లో ఈ అదనపు సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి శుభ్రం చేస్తున్నారు. తిరుమలలో ఆరోగ్య విభాగం, అన్నప్రసాదం భవనం, క్యాంటీన్లు, కౌంటర్లలో సులభ్ ప్రైవేట్ సంస్థ తరపున కాంట్రాక్టుకార్మికులుగా సుమారు 3వేలమంది వరకు మూడుదశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్నారు. మూడు షిఫ్టుల్లో ఈ సిబ్బంది దేవదేవుడు గోవిందుని ఆలయం పరిసరాలు, వైకుంఠమ్ క్యూ కాంప్లెక్స్‌లు, లడ్డూకాంప్లెక్స్, బహిరంగ ఉచిత మరుగుదొడ్ల నిర్వహణ, తిరుమలలోని టిటిడి అధికారుల కార్యాలయాలలో, పలుప్రాంతాల్లో చెత్త తరలింపు, ఘాట్‌రోడ్లపై చెత్తతొలగింపు తదితరచోట్ల అంకితభావంతోసేవలందిస్తున్నారు.

అయితే కాంట్రాక్టు సంస్థ కార్మికుల చాకిరీని దోచుకుంటోందని, కనీసం సదుపాయాలు వారాంతపు సెలవులు, ఇఎస్ఐ,పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించలేదు. ఇటీవల పలుఏజెన్సీలక్రింద ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సిబ్బందిని శ్రీలక్ష్మీశ్రీనివాస మ్యాన్‌పవర్ కార్పొరేషన్ క్రింద విలీనంచేశారు. వీరికి అన్ని సదుపాయాలు, దర్శనం, సబ్సిడీ విధానంలో లడ్డూకార్డు తదితర సౌకర్యాలు టిటిడి యాజమాన్యం కల్పించింది. ఇదే సదుపాయాలు కల్పించాలని సులభ్‌కార్మికులుఉన్నఫళంగా నాలుగు రోజులుగా విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెకు దిగారు,సమ్మె విరమించాలని టిటిడి అధికారుల విజ్ఞప్తిని కార్మికులు ఖాతరుచేయలేదు. దీంతో టిటిడి తిరుమల పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యతనిస్తూ డిప్యూటేషన్‌పై తిరుపతి నుంచి కార్మికులను తీసుకుంది.

**నాలుగుషిఫ్టుల్లో 24గంటలు సేవలు:**

తిరుమలకొండ ప్రాధాన్యత,పవిత్రతను దృష్టిలో ఉంచుకుని భక్తుల రద్దీకి తగ్గట్లు పారిశుధ్యసేవలకు అదనపు కార్మికులను నాలుగుషిఫ్టుల్లో 24గంటలూ పనిచేసేలా చూస్తున్నారు. పుణ్యక్షేత్ర పరిశుభ్రతపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దృష్టి సారించారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, అధికారులను పర్యవేక్షించేలా సూచనలు చేశారు. ఇదే సమయంలో ఓవైపు వేసవిసెలవులు, మరోవైపు రాష్ట్రగవర్నర్ జస్టీస్ అబ్దుల్‌నజీర్ పర్యటన ఉండటంతో అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. భక్తులకు ఎక్కడా చెత్తతో అసౌకర్యం కలగకుండా పారిశుధ్య చర్యలు చేపడుతున్నారు. కొండపై బహిరంగ మరుగుదొడ్లను శుభ్రం చేయడం, రోడ్లు శుభ్రం చేడం తదితర పనులు చేస్తున్నారు. నాలుగుయంత్రాలతో ఎప్పటికప్పుడు కొండపై రోడ్లను శుభ్రం చేస్తున్నారు. తిరుమలలోని అన్ని ప్రాంతాల్లో పారిశుధ్యం పనులు మెరుగుపడటంతో భక్తులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## కోదండరామునికి శోభాయమానంగా పుష్పయాగం

**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో శ్రీరాముని జన్మ నక్షత్రం పునర్వసునక్షత్రాన బుధవారం సాయంత్రం శోభాయమానంగా పుష్పయాగం నిర్వహించారు. మొదటగా అర్చకులు 108సార్లు విష్ణు గాయత్రి మంత్రాన్ని పఠించి పుష్పాలకు అధిపతిఅయిన పుల్లుడు అనే దేవుడ్ని ప్రసన్నం చేసుకున్నారు. ఇలా చేయడం వల్ల ప్రకృతిమాత పులకించి ఎలాంటి వైపరీత్యాలు తలెత్తకుండా స్వామివారు కరుణిస్తారని నమ్మకం. కోదండరామస్వామి పుష్పయాగ మహోత్సవంలో భాగంగా ఉదయం 10గంటల నుంచి సీతాలక్ష్మణసమేత కోదండరామస్వామి ఉత్సవర్లకు పాలు, పెరుగు,తేనె, చందనం, పసుపు, కొబ్బరినీళ్లతో స్నపనతిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 4గంటల నుంచి ఊంజల్‌మండంలో అర్చకుల వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగాజరిగింది. తులసి,చామంతి, గన్నేరు, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, రోజా, తామర, కలువ, మొగలిరేకులు వంటి 11రకాల పూలు, ఆరు రకాల పత్రాలు, మొత్తం 3టన్నుల పుష్పాలతో స్వామిఅమ్మవార్లకు సువాసనల పుష్పాలతో యాగం నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళ నాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి దాతలు పుష్పా లను విరాళంగా అందించారు.ఆద్యంతం శోభాయ మానంగా పుష్పయాగంలో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ప్రధాన అర్చకులు, టిటిడి ఉద్యానవన విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఆలయ సూపరింటెండెంట్ రమేష్‌బాబు, భక్తులు పాల్గొ న్నారు. ఈ యాగం నిర్వహణ వల్ల ఆలయంలో అధికారులు, అనధికారులు, భక్తులు,అర్చకుల వల్ల జరిగిన సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం.

## డిఆర్ఎం కార్యాలయం మార్గంలో చలివేంద్రం ఏర్పాటు

**గుంటకల్లు రైల్వే, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి కాలంలో, రాయలసీమ జిల్లా నుంచి తమ తమ అవసరాల నిమిత్తం నిత్యం రైల్వే డివిజనల్ కేంద్రానికి నిత్యం రాకపోకలు సాగించే వినియోగదారుల దాహార్తిని తీర్చేందుకు, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లురైల్వే డివిజనల్ కేంద్రంలో భారత స్కౌట్స్, గైడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన ప్రత్యేక చలివేంద్రాన్ని డిఆర్ఎం కె.వెంకట రమణారెడ్డి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక రైల్వే డిఆర్ఎం కార్యాలయానికి వెళ్లే మార్గంలో భోలు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని వేసవి కాలమంతటా నిర్విరామంగా కొనసాగించాలని వక్తలు కోరారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, రైల్వేకు చెందిన ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, పుష్పరాజ్, మురళీధర్, స్కౌట్స్, గైడ్స్, ప్రతినిధులు ఎడ్వర్డ్, విజయకళ, రైల్వే ఇన్స్‌టిట్యూట్ కార్యదర్శి మల్లిఖార్జున, బాబు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లు ముమ్మరం

**విజయనగరం, ఏప్రిల్ 26 (ప్రభాత వార్త) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు శంకుస్థాపనకు మే3వ తేదీన సిఎంజగన్ వస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం యావత్తూ నిమగ్నమైంది. కేవలం వారం రోజులు మాత్రమే సమయం వుండటంతో పలువురు జిల్లా ఉన్నతాధికారులు భోగాపురం మండలంలో ఈ శంకుస్థాపన కార్యక్రమం జరిగే ఎ.రావివలస గ్రామాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక పాటిల్ బుధవారం శంకుస్థాపన జరిగే ప్రాంతంలో వాహనాల పార్కింగ్ కోసం ప్రదేశాలను ఇతర పోలీసు అధికారులతో కలసి పరిశీలించారు. వందలాది వాహనాల్లో ప్రజలు ఈ కార్యక్రమానికి తరలి రానున్న దృష్ట్యా అందుకు తగిన పార్కింగ్ ప్రదేశాలను గుర్తించే నిమిత్తం పలు ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో చేరుకోనున్న దృష్ట్యా హెలిపాడ్ నిర్మాణం చేసే ప్రాంతాన్ని మార్కింగ్ చేసి హెలిపాడ్ నిర్మాణ కార్యక్రమాలను రోడ్లు భవనాలశాఖ ఎస్.ఇ. విజయశ్రీ తదితరులు పరిశీలించారు. సిఎం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించే ప్రదేశంలో ఏర్పాట్లు, సభాస్థలి వద్ద వేదిక ఏర్పాట్లను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.సుదర్శన దొర తదితరులు పర్యవేక్షించారు.

## పాలసేకరణ ధర పెంచిన కృష్ణా మిల్క్ యూనియన్



సమావేశంలో ప్రసంగిస్తున్న యూనియన్ చైర్మన్ చలసాని

**విజయవాడ, ఏప్రిల్26, ప్రభాత వార్త ప్రతినిధి:** కృష్ణా మిల్క్‌యూనియన్ పాలసేకరణ ధరలను పెంచింది. బుధవారం జరిగిన యూనియన్ 30వ సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈసమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుపక్షపాతిగా పేరు పొందిన కృష్ణా మిల్క్ యూనియన్‌వారిశ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సేకరణ ధరను పెంచిందన్నారు.ఇకపై లీటరుకు 10 శాతం వెన్నగల పాలకు కిలోకి రూ.20 ధరను పెంచి కేజీ ఫ్యాట్ రూ.800గా, ఆవుపాలు టోటల్ సాలిడ్స్‌కి రూ.10 రేటును పెంచి రూ.278గా నిర్ణయించి నట్లు తెలి పారు.పెంచిన ధరలు మే1వ తేదినుంచి అమలుపర్చాలని సమావేశం నిర్ణయం తీసుకుందని తెలిపారు.ఈ నిర్ణయం వల్ల సమితి(యూనియన్)కు రూ.16కోట్లు అదనపు భారం పడుతున్నప్పటికి రైతు శ్రేయస్సు దృష్ట్యా ఈ సాహసోపేత నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

తమ సమితి 2022-23 ఆర్థికసంవత్సరంలో టర్నోవర్ రూ.1100 కోట్లుపైగా సాధించడం జరిగింద న్నారు.గత ఏడాదితో పోలిస్తే 10శాతం వృద్ధి ఉందని తెలిపారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో లీటరు రూ.8 పాల సేకరణ ధరను పెంచడంతో పాటూ రైతులకు 55కోట్లు బోనస్ చెల్లించామ న్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1250 కోట్లు టర్నోవరు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.కృష్ణా జిల్లా వీరవల్లిలో సమితి నిర్మిస్తున్న నూతన డెయిరీ సంబంధిత పనులు వేగవంతంగా చేపడుతూ 2023లో ప్రారంభించడానికి చర్యలుతీసుకుంటున్నామన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయాలపై ఎసిబి దాడులు

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్,తహసీల్దార్ కార్యాలయాలపై ఎసిబి బుధవారం దాడులు నిర్వహిస్తుంది. ఆయా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భారీగా అవినీతి చోటు చేసుకుంటుందనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. తహసీల్దార్ కార్యాలయాల్లో అవినీతికి హద్దులేకుండా పోతుందనే అభియోగాలు వచ్చాయి.ఆయా కార్యాలయాలో పారదర్శకత పూర్తిగా లోపించిందనే విమర్శలు వెల్లువెత్తాయి,ఆ దిశలో ఎసిబి 14400 కాల్‌సెంటరకు ఎసిబి యాప్‌కి పలు ఫిర్యాదు చేరాయి.వీటన్నింటిని గమనించిన తరువాత భారీగా ఫిర్యాదుల వచ్చిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలపైన,తహసీల్దార్ కార్యాలయాలపైన ఆకస్మిక తనిఖీలకు డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలు జారీచేసారు. దాంతో అధికారులు నేడు దాడులు నిర్వహిస్తున్నారు.కడప జిల్లా బద్వేల్ సబ్‌రిజిస్ట్రార్‌కార్యాలయం (ఎస్ఆర్వో), తిరుపతి రూరల్ ఎస్ఆర్వో, అనంతపుకం రూరల్ ఎస్ఆర్వో,విశాఖ జగదాంబ సెంటర్లోని ఎస్ఆర్వో, కాకినాడ జిల్లా తుని ఎస్ఆర్వో, ఏలూరు జిల్లా నర్సాపురం ఎస్ఆర్వో,నెల్లూరు జిల్లా కందుకూరు ఎస్ఆర్వో కార్యాలయాల్లో ఎసిబి తనిఖీలు నిర్వహిస్తోంది. ఈ రోజు రాత్రవుతున్నఈ దాడులు కొనసాగుతున్నాయి, ఆయా కార్యాలయాల్లో రికార్డులను ఎసిబి అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. గుంటూరు జిల్లా మేడికొండూరు తహసీల్దార్ కార్యాలయంలోను, శ్రీకాకుళం జిల్లా జలమూర తహసీల్దార్ కార్యాలయంలో ఎసిబి అధికారులు దాడులు నిర్వహించి కీలక రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

## నిత్య కల్యాణం: పార్వతీ పరమేశ్వరుల వైభవం



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో నిత్యం పరివార దేవతల పూజలతో పాటు నిత్యకళ్యాణం సేవలకు భక్తులనుంచి విశేష స్పందన వస్తుంది. ఈ నేపథ్యంలో బుధవారం ఆలయంలోని మూకతీర్థం పక్కనే నిర్వహించే 'నిత్యకళ్యాణోత్సవానికి' భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది.ఆలయంలో కంచుగడప నుంచి ప్రవేశించగానే ఆకాశవినాయక ఆలయం పక్కనే స్వామి అమ్మవార్ల 'నిత్యకళ్యాణ సేవ' నిర్వహిస్తారు. ఇది భక్తులకోసం ఏర్పాటు చేసిన సేవ.ఈ సేవలకు రోజు రోజుకు విశేష స్పందన వస్తుంది. మన సంప్రదాయానికి అద్దం పట్టే రీతిలో నిర్వహిస్తున్నారు.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. బుధవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణకార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి షోడషాభిషేకాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది.



## మా అబ్బాయిల చిత్రాలు విజయవంతంకావాలి

### - తిరుమలలో నాగార్జున దంపతులు

**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** అఖిల్ నటించిన "ఏజెంట్" చిత్రం, నాగచైతన్య నటించిన "కస్టడీ"చిత్రం విజయవంతం కావాలని దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నామని సినీనటుడు అక్కినేని నాగార్జున, అమల తెలిపారు. త్వరలో ఈరెండుచిత్రాలు విడుదలవుతున్నాయన్నారు. అఖిల్,సాక్షివైద్య జంటగా నటించిన ఏజెంట్ చిత్రం నేడు విడుదలవుతోందన్నారు. యేడాదితరువాత తిరుమలకు వచ్చి వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్న అక్కినేని నాగార్జున, అమల విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు.

## 14 జిల్లాల్లో రూ.925 కోట్లతో మంచినీటి పథకాలకు టెండర్లు

### జలజీవన్‌మిషన్ ద్వారా పనులు చేపట్టేందుకు ఉత్తర్వులు

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 14 జిల్లాల్లో జలజీవన్‌మిషన్ ద్వారా మంచి నీటి పథకాలు ఏర్పాటుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆర్‌డబ్ల్యుఎస్ చీఫ్ ఇంజనీర్ బుధవారం టెండరుఉత్తర్వులను జారీ చేశారు. శ్రీకాకుళం, విశాకపట్టణం, కాకినాడ, గుంటూరు, ప్రకాశం, నంద్యాల, నెల్లూరు, తిరుపతి, శ్రీసత్య సాయి, అన్నమయ్య, చిత్తూరు, పశ్చిమగోదావరి, ఎన్‌టిఆర్ జిల్లాల్లో 55 ఎల్‌పిసిడి సర్వీస్ లెవల్‌తో పాటు నూరు శాతం ఎఫ్‌హెచ్‌టిసి ద్వారా అన్ని నివాస ప్రాంతాలకు తాగునీటి సదుపాయాలు కల్పించేందుకు నిర్ణయించి పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. మండలాలవారిగా 99 ప్యాకేజిలుగా ఈపనులనువిభజించారు. ఈమేరకు టెండరు ఉత్తర్వులను జారీ చేశారు. మే 1 నుంచి 20వ తేది వరకు గుత్తేదారులు టెండర్లలో పాల్గొనవచ్చు అని టెండరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఎంపి అవినాష్‌రెడ్డి అరెస్టు తప్పదు



బుధవారం వేంపల్లెలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, టిడిపి నాయకులు

### అవినాష్‌రెడ్డిపై సిబిఐకి ఎందుకు కక్ష ఉంటుంది?

### ఒకరిచ్చిన స్క్రిప్టు చదివే మనస్తత్వం నాది కాదు

### సునీతకు త్వరలో న్యాయం జరుగుతుంది

### మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి

**వేంపల్లె, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో వైఎస్‌ఆర్‌సీపీ కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అరెస్టు ఖాయమని టిడిపి మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్ రవి) వ్యాఖ్యానించారు. బుధవారం వేంపల్లె టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి గత రెండేళ్ల నుండి ఈ కేసుకు సంబంధించి సీరియస్‌గా తీసుకోకపోవడం వల్ల ఈ పరిస్థితులు వచ్చాయని మాట్లాడటం సమంజసం కాదన్నారు. తన అన్న అధికారాన్ని వాడుకుని వివేకానందరెడ్డి హత్యకేసు నుండి బయటపడే వాడిని అని ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి చెప్పకనే చెప్పారని తెలిపారు. రాత్రికి రాత్రే మర్డర్‌కు ప్లాన్ చేసి రక్తపు మరకలను తుడిచిన నీగురించి ఈ జిల్లా ప్రజలకు అంతా తెలుసునని ఆయన ఆరోపించారు. నీ మంచితనం గురించి తెలియడానికి నువ్వేమీ పుచ్చలపల్లి సుందరయ్య లేక తరిమెళ నాగిరెడ్డివా అని ప్రశ్నించారు. వివేకా హత్యకేసులో సాక్ష్యాలను తుడిచి డెడ్‌బాడీకి కుట్లు వేసి హత్యను గుండెపోటుగా చిత్రీకరించిన వారిపై మాకు కోపం ఉంటుందే తప్ప, వ్యక్తిగతంగా ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డిపై ఎలాంటి కోపం తమకు లేదన్నారు. మాపై నిందలు మోపి రాజకీయంగా జిల్లాలో మళ్లీ తిరగాలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి భావిస్తున్నారు. పులివెందుల ప్రజలు అంత అమాయకులు కాదని, సరైన సమయాన్ని వేచి చూస్తున్నారే తప్ప మరోటిలేదని, సరైనసమయంలో సరైన సమాధానం చెబుతారన్నారు. ఎంపి అవినాష్‌రెడ్డి తప్పుఏశారు కాబట్టి సిబిఐ మీపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సిబిఐకి మీపై ఎందుకు కక్ష ఉంటుందో సూటిగా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని మిగతా వైఎస్సార్సీకి చెందిన ఎంపీలపై సిబిఐ ప్రశ్నించడం లేదని, వివేకా హత్య కేసులో సంబంధం ఉంది కాబట్టే సిబిఐ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిపై దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసుకు సంబంధించి ఎటువంటి సంబంధం లేని మాపై ఆరోపణలు చేస్తొంటే మా కుటుంబ మానసిక పరిస్థితులపై కూడా ఒకసారి ఆలోచించాలని కోరారు. అలాగే ఒకరిచ్చిన స్క్రిప్టు చదివే మనస్తత్వం తనది కాదని చెప్పారు. వైఎస్ వివేకా కుమార్తె డాక్టర్ సునీతకు త్వరలోనే న్యాయం జరుగుతుందని తెలిపారు. పులివెందుల ప్రజలు అవినాష్‌రెడ్డి మాటలకు మోసపోవద్దని, త్వరలోనే వీళ్లకు బుద్ధిచెప్పే సమయం వస్తుందని, సరైన సమయంలో బుద్ధి చెప్పాలని కోరారు.

**చీప్ ట్రిక్స్ మానుకోవాలి**

రాజకీయ రంగప్రవేశం చేస్తున్న డాక్టర్ సునీతమ్మకు స్వాగతం అంటూ పోస్టర్లు వేయడం దిగజారుడుతనమని, దీనివెనుక ఉన్న వారు ఇలాంటి ఛీప్ ట్రిక్స్ మానుకోవాలని బీటెక్ రవి సూచించారు. ఈ పోస్టర్లకు, టిడిపికి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. నిజానికి తన అన్న అధికారంలో ఉన్నప్పటికీ, అవన్నీ వదులుకుని తన తండ్రి వైఎస్ వివేకానందరెడ్డిని హత్యచేసిన వారిపై న్యాయం పోరాటం చేస్తున్న డాక్టర్ సునీత లాంటి వ్యక్తులు పార్టీలోకి వస్తున్నారంటే ఎటువంటి అభ్యంతరాలు చెప్పాల్సిన అవసరం ఉండదన్నారు. రాజకీయ పార్టీలకు న్యాయ పోరాటం చేసే వ్యక్తులే కావాలన్నారు. ఇంతవరకు వారితో ఎలాంటి సంప్రదింపులు చేయలేదని, వారికి రాజకీయ ప్రవేశం చేయాల్సిన యోచన కూడా లేదని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో టిడిపి మండల కన్వీనరురామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణాధ్యక్షుడు ఆర్.వి.రమేష్, శేషారెడ్డి, పాపిరెడ్డి, గణేష్‌నాయక్, చెంద్రాయుడు, గోపాల్‌రెడ్డి, దక్కా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బహిరంగసభ

### సభకు రానున్న రాహుల్

**విజయవాడ,ఏప్రిల్26, ప్రభాతవార్తప్రతినిధి:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తెలిపారు.ఈ సభకు రాహుల్ గాంధీ హాజరవుతారని తెలిపారు. కర్ణాటక ఎన్నికల తరువాత ఈ సభను ఏర్పాటు చేస్తా మన్నారు. బుధవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లా డుతూ జై భారత్ సత్యా గ్రహ్ సభను విజయ వంతం చేసినందుకు కాంగ్రెస్ శ్రేణులకు ధన్య వాదాలు తెలియ జేసారు. 1921 సంవత్స రంలో జాతీయ పతాకాన్ని ఎగరువేసిన ప్రదేశంలో సభను నిర్వహించామన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎక్కడ ఉందన్న వాళ్లకు ఈ సభ కనువిప్పు కలిగించిం దన్నారు. అన్ని జిల్లాల్లో ఇలాంటి సభలు నిర్వహి స్తామన్నారు. నియోజకవర్గం స్థాయిలో పార్టీ నేతలతో సమీక్ష చేస్తామన్నారు.కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకుని వచ్చే విధంగా పెద్దలతో కలిసి ముందుకు సాగుతామని తెలిపారు.కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయం సాధిస్తుందనే ధీమా వ్యక్తం చేసారు. కర్ణాటకలోని 12 జిల్లాల్లో తెలుగువాళ్ల ప్రభావం ఉందన్నారు.ఆ ప్రాంతాల్లో మే1 నుంచి తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానన్నారు. ఇప్పటికే రఘు వీరారెడ్డి, శైలజానాథ్, మస్తాన్‌వలీలకు కొన్ని ప్రాంతాల్లో బాధ్యతలు ఇచ్చినట్లు చెప్పారు. ఎపికి బిజెపి తీరని అన్యాయం చేసిందన్నారు.విభజన చట్టంలోని ఉన్న అంశాలను అమలు చేయలేదన్నారు. దేశంలో,రాష్ట్రంలో పరిస్థి తులపై ఒక్కసారి ఆలోచనచేయాలని సూచించారు. అనేక బిల్లులపై చట్టం చేసిన బిజెపి ఎపి విష యంలో మాత్రం మాట తప్పిందన్నారు


**AMARAVATI SMART & SUSTAINABLE CITY CORPORATION LIMITED**
Lenin Centre, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

**E PROCUREMENT TENDER NOTICE**

Lr. No. 04/MAU61USI0HB(BG)/9/2023-IFR1 Dt: 26.04.2023

Name of Work: "ASSCCL-CITIIS Wing-Construction of Compound Wall on Front(R&B Road) Side for Anganwadi Center at Kuragallu under CITIIS (City Investments to Innovate, Integrate and Sustain) Challenge Project, Amaravati, Andhra Pradesh"- Est Amt: Rs.5.00 Lakhs. The bid can be downloaded on AP e-procurement portal from 28.04.2023 to 12.05.2023 up to 14.00 Hrs. Due date for submission of Bid is 12.05.2023 up to 15.00 Hrs, Technical bid opening 12.05.2023 @ 16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.

Sd/- MD&CEO, ASSCCL, Vijayawada

MAHADHAN **NOTICE**

In order to make the Indian Farmers internationally competitive, Mahadhan Agritech Limited & Mahadhan Farm Technologies Pvt. Ltd., brings to you the following Imported & Indigenous 100% Water Soluble Mixture Fertilisers as per order dated 24.10.2015, issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

| Name of Fertiliser | Total N (%) | Total $P_2O_5$ (%) | Total $K_2O$ (%) | Total S (%) |
|---|---|---|---|---|
| NPK 14:26:13 | 14 | 26 | 13 | - |
| NPK 8:27:22 | 8 | 27 | 22 | - |
| NPKS 7:0:40:12 | 7 | 0 | 40 | 12 |

**Salient Features:**
1. 100% Water Soluble.
2. Improves Quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar application.

**Packing:** Available in 500 gm, 1 Kg, 5 Kg, 10 Kg and 25 Kg Packing.

**Supply and sales of above Mahadhan WSF grades will be done after 30-35 days.**

Manufactured by - MAHADHAN FARM TECHNOLOGIES PVT. LTD. Corporate Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036.

Marketed / Imported & Marketed by - MAHADHAN AGRITECH LIMITED Corporate Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036.

www.mahadhan.co.in

వార్త

పిల్లలు సమాజ వాతావరణానికి అలవాటుపడే ప్రక్రియలో తల్లిదండ్రులే ప్రధాన పాత్ర వహిస్తారు.

-మీరా యన్.మహాతే

# ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలలేమా?

ఎన్ని చట్టాలు చేసినా, కఠిన చర్యలు తప్పవని ఎందరు నేతలు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీల్లో కొనసాగుతున్నదనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రస్తుతం వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో మొదటిసంవత్సరం చదువుతున్న పిజి విద్యార్థి డాక్టర్ ప్రీతి ఆత్మహత్య మళ్లీ అన్నివర్గాల్లో చర్చనీయాంశమైంది. వేధింపుల కారణంగానే ప్రీతిఆత్మహత్యకు చేసుకున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ప్రీతి బంధువులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వాస్తవంగా చూస్తే కాకతీయ వైద్యకళాశాలలో మొదటిసారి సంవత్సరం ఒక విద్యార్థిన్ని సీనియర్లు ర్యాగింగ్ చేసిన సంఘటన 2021లోనే తీవ్ర చర్చకు దారితీసింది. అప్పుడే అధికారులు సకాలంలో స్పందించి పటిష్టమైన చర్యలకు శ్రీకారంచుట్టి ఉంటే ఇప్పుడు ప్రీతి సంఘటన జరిగి ఉండేదికాదనే వాదనను తోసిపుచ్చలేం. దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ సంఘటనలు రానురాను పెరిగిపోతున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. 2017లో ర్యాగింగ్‌కు సంబంధించి దేశవ్యాప్తంగా 901 ఫిర్యాదులు అందాయి. 2022 నాటికి వాటిసంఖ్య 1094కు పెరిగినట్లు గత యేడాది రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇవి అధికారిక రికార్డులు మాత్రమే. ఎన్నో సంఘటనలు రికార్డులోకి ఎక్కడం లేదు. కొన్ని కళాశాల యాజమాన్యాలు రాజీపేరుతో వెలుగు చూడకుండా చేస్తున్నాయి. ఫలితంగా ఈ ర్యాగింగ్ కొన్ని కాలేజీల్లో శృతిమించిపోతున్నది. ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతున్నారు. వీటిలో కొన్ని మాత్రమే వెలుగు చూస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక వారిలో వారు కుమిలిపోతుంటే, మరికొందరు ఆత్మహత్యలు చేసుకోవడానికి వెనుకాడడం లేదు. అందుకు ప్రీతి ఆత్మహత్యను ఉదహరించవచ్చు. చట్టాలకు సామాన్యులు లోకువైతే సమర్థులకు చట్టాలు లోకువవుతున్నాయి. అందుకే నిందితులు ఏదో రకంగా చట్టం నుంచి తప్పించుకోగలుగుతున్నారు. ఈ ర్యాగింగ్‌పర్వంలో ఎక్కువశాతం మంది నిందితులు రాజకీయ అండదండలున్న లక్ష్మీప్రసన్నుల పుత్రులు కావడంతో అధికారులు వారిజోలికి వెళ్లడానికి వెనుకాడుతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడానికి బాధితులు వెనుకంజవేస్తున్నారు. కొందరు విద్యార్థులు ఈర్యాగింగ్ పేరుతో చేస్తున్న కార్యక్రమాలు వినడానికే జుగుప్సాకరంగా ఉంటున్నాయి. ఈ వికృత చేష్టలను వీడియోలో టేప్ చేసి దాంతో జూనియర్లను బ్లాక్‌మెయిల్ చేసి మళ్లీ మళ్లీ ఉపయోగించుకునే తలంపే సభ్యసమాజాన్ని తలవంచుకునేలా చేస్తున్నది. ర్యాగింగ్ పేరుతో తమపై జరుగుతున్న అమానుషాన్ని కొందరు విద్యార్థులు వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లినా వారు కాలేజీ యాజమాన్యాలకు ఫిర్యాదు చేసినాఅంతగా పట్టించుకున్న దాఖలాలు కన్పించడం లేదు. కొన్నిసార్లు పోలీసులు రంగప్రవేశం చేసి నిందితులను అరెస్టు చేసి దర్యాప్తుచేసిన తర్వాత కూడా యాజమాన్యాలు స్పందించడం లేదు. వివేచణ, విచక్షణాజ్ఞానం కోల్పోయి అరాచక కృత్యాలకు పాల్పడుతున్న వీరిని విద్యార్థులంటే విద్యార్థిలోకానికే అగౌరవం. ర్యాగింగ్ అనేది ముందుగా ఇంజినీరింగ్, మెడిసిన్‌లాంటి ప్రొఫెషనల్ కాలేజీల్లో 19వ శతాబ్దం ఆరంభంలోనే మొదలైనట్లు చెప్తారు. ఇది రాను రాను అన్ని కాలేజీలకు పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకుఓర్చి ఇంటర్మీడియేట్ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్తును ఊహించుకుంటూ కాలేజీలోనికి అడుగుపెట్టిన విద్యార్థులకు బెరుకు, భయం పోగొట్టి నలుగురు కలిసిమెలిసి ఉండేలా చేసేందుకు చేపట్టిన పరిచయవినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైనా ఆ తర్వాత శృతిమించి కొందరు విద్యార్థులకు ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేతమనసులు తట్టుకోలేకపోతున్నాయి. దీనికి అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం పరాకాష్టకు చేరింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా మెరికల్లాంటి విద్యార్థులు ఎందరో దీనికి బలైపోయారు. ర్యాగింగ్‌కు భయపడి మరెందరో విద్యార్థులు ఏకంగా చదువులకే స్వస్తిచెప్పున్న సంఘటనలు చాలా ఉన్నాయి. ర్యాగింగ్‌ను నిరోధించేందుకు పాలకులు ఏం చేయడం లేదని చెప్పడం లేదు. చర్చలు, తర్జనభర్జనలు ఎన్నోసార్లు జరిగాయి. మితిమీరుతున్న ఈ విషసంస్కృతికి అడ్డుకట్టవేసేందుకు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది. 1997 మార్చి 18న రాష్ట్రశాసనసభ ఆమోదించిన ర్యాగింగ్‌చట్టం ప్రకారం జరిమానాలతోపాటు కఠిన జైలుశిక్షలు విధించవచ్చు. కానీ ఆ తర్వాత కూడా ఎన్నో సంఘటనలు జరిగాయి. రాక్షసక్రీడ ఇంతగా వికృతరూపం దాలుస్తున్నా కారకులకు న్యాయస్థానాల ముందు శిక్షలు వేయించలేకపోతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. అక్కడక్కడ కేసులు నమోదు చేసినా కొద్దిపాటి శిక్షలతో బయటపడుతున్నారు. ప్రాణసమానంగా పెంచుకున్న తమబిడ్డలు తమకళ్లముందే చదువు సంస్కారం ఉందనుకున్న వింతపశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఊహించగలమా? అది ఎప్పటికి తీరుతుంది? పాలకపెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా పటిష్టమైన చర్యలు తీసుకున్నప్పుడే, నిందితులకు శిక్షలు పడినప్పుడే ర్యాగింగ్‌కు పాల్పడేవారికి, ప్రోత్సహించేవారికి ఒక తిరుగులేని హెచ్చరికను అందించగలుగుతాం. ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం.

నేటి బాధ్యతలను అకుంఠిత దీక్షతో నెరవేరిస్తే, రేపటి కర్తవ్యమేమిటో గ్రహించడానికి అట్టే ఇబ్బంది ఉండదు.



సర్దార్ వల్లభాయ్ పటేల్

బాధ్యతలను గుర్తించి, వాటిని సంపూర్ణంగా నిర్వర్తించిన వారికే హక్కుల గురించి పోరాడే అధికారం ఉంటుంది.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### వీధి దీపాల ఏర్పాటుకు గడువు కావాలా?

రాష్ట్ర హైకోర్టు ఏర్పాటు చేసి నాలుగు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు ఏర్పాటు చేయలేదు. హైకోర్టు ఉద్యోగులు కోర్టును ఆశ్రయించి కోర్టు ఆర్డర్ వేసిన తర్వాత కూడా రాజధాని ప్రాధికారిక సంస్థ పదేపదే గడువు కోరడం వారి ప్రాధాన్యతలకు అద్దం పడుతున్నది. రైతులు రాజధాని నిర్మాణానికి ఇచ్చిన భూములు కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా అమ్మకానికి పెట్టిన పాలకులు వీధి దీపాల ఏర్పాటుకు ఇంకా గడువు కోరడం సిగ్గు చేటు. ఆపైన మూడు రాజధానులు, మూడు కాపురాలు అంటూ సొల్లు కబుర్లు చెప్పడం ప్రజలను వెర్రివాళ్లుగా భావించడమే.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### దయనీయ స్థితిలో ప్రభుత్వాస్పత్రులు!

కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగ పరీక్షా కేంద్రాల దుస్థితిపై లోకాయుక్త సుమోటోగా కేసునమోదు చేసింది. నిజానికి రాష్ట్ర వ్యాప్తంగా ఏ ప్రభుత్వ ఆస్పత్రిలోనూ కనీస సౌకర్యాలు లేవు. ఎసిలు పనిచేయవు. విద్యుత్ కోతలు, సిబ్బంది కొరత, నిధులు పక్కదారితో పేదప్రజలకు వైద్యసేవలు మృగ్యమైపోయాయి. వైద్యశాఖ ఉన్నతాధికారులు మాత్రం మన రాష్ట్రం దేశానికి రోల్‌మోడల్ అంటూ బడాయి కబుర్లు చెబుతున్నారు. అధికారుల తప్పుడు సమాచారంతో ప్రభుత్వం అభాసుపాలవుతుంది. ముఖ్యమంత్రి, మంత్రులు తరచు ఆస్పత్రులను తనిఖీ చేస్తేనే అధికారుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

-జి.భారతిదేవి, కర్నూలు

### డార్విన్ సిద్ధాంతాన్ని కొనసాగించాలి

ఈ సృష్టిలో మానవుని జీవ పరిణామం ఎలా జరిగింది అనే విషయాన్ని గూర్చి లక్షల్లో పరిశోధనలు జరిగాకే డార్విన్ సిద్ధాంతం వాస్తవమనే విషయాన్ని ఎంతో మంది శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. కానీ ఈ రోజు ఎన్‌సిఇఆర్‌టి పదవ తరగతి పాఠ్యపుస్తకాల్లోంచి డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం సరైనది కాదు. 1800 మంది శాస్త్రవేత్తలు దీన్ని విమర్శించారు. కాబట్టి శాస్త్రవేత్తల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యపుస్తకాల్లో కొనసాగించాలి. పాఠ్యపుస్తకాల్లో నుంచి ఇలాంటి ముఖ్యమైన సిద్ధాంతాల వల్ల పిల్లలు ఎంతో నేర్చుకుంటారు. సంక్షిప్తంగానైనా పాతసిలబస్‌ను పిల్లలకుఅంద చేయాలి. ఏకంగా సిలబస్‌లోని అంశాలనుమార్చడం సరికాదు.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేటజిల్లా

### న్యాయం ఖరీదు?

వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడు అవినాష్‌రెడ్డి అరెస్ట్, విచారణలో తెలంగాణా హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు పలు సందేహాలకు తావిస్తున్నాయి. విచారణ ఎలాజరపాలో కోర్టుసిబిఐని ఆదేశించడం సామాన్యులకు సైతం ఆశ్చర్యంకలిగించింది. గతంలో సిబిఐ విచారణలో ఓ జడ్జిగారు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం గుర్తుకు వస్తుంది. మరి వివేకానందరెడ్డి కుమార్తె సుప్రీంకోర్టును ఆశ్రయించకపోతే పరిస్థితి ఏమిటి? సామాన్యులు న్యాయం కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్లగలరా? ప్రజలకు వ్యవస్థలపై నమ్మకం ఉంటుందా? ఇలాంటి పరిణామాలు మన ప్రజాస్వామ్యం ప్రమాదం అంచుకు చేరిందన్న భయాన్ని పెంచుతున్నాయి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రైతులను ఆదుకోవాలి

ఈ వేసవికాలంలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ప్రధానంగా రైతులు పెద్దస్థాయిలో నష్టపోతున్నారు. చేతికి అంది వచ్చిందనుకున్న పంట నీటిపాలు అయింది. రాళ్ల వానకు కోతకు వచ్చినవరిపంట గింజలన్నీ నేలరాలిపోయాయి. ఈ అకాల వర్షా లకారణంగా ఎంతో మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇక ఈదురుగాలులకు మామిడికాయలు రాలిపోతున్నాయి. అకాల వర్షాల కారణంగా మామిడిపండ్లు కూడా పాడైపోయేపరిస్థితి ఏర్పడింది. పత్తి, మిర్చి ఇతరవాణిజ్య పంటల రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఈ వర్షాల కారణంగా పంటలకు తెగుళ్లు వ్యాపించే అవకాశం ఎక్కువ. పంటలను అమ్ముకునే సమయంలో ఇలాంటి పరిస్థితులు ఏర్పడడం దురదృష్టకరం. కాబట్టి నష్టపోయిన రైతులందరికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి. పంట నష్టాన్ని త్వరగా లెక్కించివారికి తగిన ఆర్థికసహాయాన్ని అంద చేయాలి. లేకుంటే రైతులు ఆత్మహత్యలకు గురయ్యే ప్రమాదం ఉంది.

-కాల్వనిఖిత, సిద్ధిపేట జిల్లా

### సౌకర్యాలు కల్పించాలి

దేశ జనాభా పెరిగిన రీతిలో వాహనాల సంఖ్య కూడా పెరుగుతుంది. పెట్రోల్‌బంకులలో వాహనదారులకు తగిన వసతులునిబంధనల ప్రకారంతప్పనిసరిగా ఉండాలి. వాటిలో వాహనాలకు సంబంధించిన ఎయిర్ మిషన్‌తో ఉచితంగా వాహనాలకు ఎయిర్ పెట్టాలి. తాగునీరు సౌకర్యం కల్పించాలి. ధరలసూచికబోర్డులను ఏర్పాటుచేయాలి. మరుగుదొడ్లను నిర్మించాలి. వాహనదారులకు ప్రభుత్వం నిర్ణయించిన అన్ని సౌకర్యాలు కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సేద్యాన్ని కాపాడకపోతే దేశానికి అధోగతే!

**ప్రకృతి విపత్తుల వలన పంటలు నష్టపోయిన వారికి కనీస స్థాయి పరిహారం అందించే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం రెండు లక్షల తొంభైవేల కోట్లతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో రైతాంగానికి విదిలింపులు తప్ప తగిన కేటాయింపులు చేయలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక, వ్యవసాయ వ్యతిరేక పెట్టుబడిదారీ కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితంగా వ్యవసాయరంగం కునారిల్లిపోతుంది. మూడు వ్యవసాయ చట్టాలు వెనక్కి తీసుకున్నప్పటికీ వ్యవసాయరంగంపై కార్పొరేట్ కత్తి ఇంకా వేలాడుతూనే ఉంది. దేశంలో రైతు కూలీలు, గ్రామీణ పేదల బతుకులు మారనంతకాలం దేశం అభివృద్ధి చెందదని చెప్పుకునే గొప్పలకు అర్థమే లేదు. తిండిగింజల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండి ఆహార భద్రతకు గ్యారంటీ ఉండాలంటే వ్యవసాయరంగాన్ని సామ్రాజ్యవాద శక్తుల నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.**



గౌని ఐలయ్య

పంతొమ్మిది వందల తొంభై ఐదులో ప్రపంచవాణిజ్య సంస్థలో మనదేశం భాగస్వామిగా మారిన తర్వాత వ్యవసాయానికి గడ్డుకాలం ప్రారంభమైనది. 2014 నుండి బిజెపి పాలనలో అది మరింత సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నది. 75 సంవత్సరాల స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపుకొంటున్న వేళ రైతుల ఆత్మహత్యల పరంపర జోరందుకొంటుంది. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రకటించిన ప్రధాని నరేంద్రమోడీ మొత్తం వ్యవసాయ రంగాన్నే కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే చట్టాలను తీసుకొచ్చాడు. ఉత్తరభారత రైతాంగం వీరోచితంగా పోరాడి, సంవత్సర కాలం పాటు కేంద్ర ప్రభుత్వాన్ని ఉక్కిరి బిక్కిరి చేసి ఆ నల్ల చట్టాలను వెనక్కు తీసుకొనేలా చేసింది. రైతు పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేస్తామని రైతు పోరాట నాయకులకు హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం 18 నెలలు గడిచినా దాని అమలుకు పూనుకోలేదు. బడ్జెట్లో వ్యవసాయరంగానికి, దాని అనుబంధ రంగాలకు కోతలు పెడుతూ, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, పెట్రోల్, డీజిల్ ధరలతోపాటు వ్యవసాయ పరికరాల ధరలను విపరీతంగా పెంచుతూ సేద్యాన్ని భారంగా మారుస్తున్నారు. గ్రామీణ పేదలకు వేసవిలో పనులు కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తున్నారు. 1991 నుండి విత్తన ఉత్పత్తి పరిశ్రమలోకి 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు. 1997 నుండి విద్యుత్ రంగంలో సంస్కరణలను అమలు చేస్తూ ఇప్పుడు ఏకంగా రైతులపై పెను భారాన్ని మోపే నూతన విద్యుత్ సవరణ బిల్లును సిద్ధం చేశారు. పెట్టుబడిదారులకు భారీ రాయితీలు, రుణమాఫీలు ప్రకటిస్తూ, రైతాంగానికి కనీస సాయం అందించడానికి ముందుకు రావడం లేదు. ఇతర దేశాలలో రైతులకు 25 శాతం నుండి 60 శాతం వరకు సబ్సిడీలిస్తుంటే మనదేశంలో ఈ సబ్సిడీ నాలుగు శాతానికి మించడం లేదు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు మద్దతు ధర లభించక దేశంలో యేటా రెండు లక్షల 28వేల కోట్ల రూపాయల మేర రైతులు నష్టపోతున్నారు. రైతు పంటలకు మద్దతు ధర కల్పిస్తామని గంభీర ప్రకటనలు చేసిన మోడీ ప్రభుత్వం తాముఅలాంటి హామీ ఇవ్వలేదని సుప్రీం కోర్టుకు చెప్పడం భావ్యంకాదు. వ్యవసాయరంగంలో క్రమంగా ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోతుంటే ప్రైవేట్ పెట్టుబడులు యేటేటా పెరుగుతున్నాయి. అటు ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు, ఇటు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దోపిడీ ఫలితంగా రైతులు అప్పుల సుడిగుండంలో కూరుకుపోతున్నారు. దేశంలో 46శాతం మంది రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. అప్పుల భారాన్ని మోయలేక వ్యవసాయాన్ని వీడలేక సతమతమవుతున్న




రైతులు ఆత్మహత్యల బారినపడుతున్నారు. సగటున రోజుకు 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. దేశంలో చోటు చేసుకొంటున్న ఆత్మహత్యలలో 11 శాతం రైతులవేనంటే ప్రమాద ఘంటికలు ఏ స్థాయిలో మోగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయ కూలీలు, కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. వారిని పట్టించుకొనే నాధుడే లేడు. ప్రభుత్వాలిచ్చే అరకొర సాయం కూడా వీరికి అందడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ మాటలకు ఆచరణకు పొంతన లేదు. రైతు రాజ్యం అంటూ దేశవ్యాప్తంగా ఉదరగొడుతూ టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చిన ఆయనకు రాష్ట్రంలోని రైతుల గోస పట్టడం లేదు. 2018 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన రైతుల లక్షల రూపాయల రుణమాఫీ హామీ నేటికీ అమలు కాలేదు. రైతుబంధు, కౌలు రైతులు, పోడు రైతులకు ఇవ్వకుండా భూస్వాములకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వర్తింప చేస్తున్నారు. రైతుల పంటలు కొనడానికి తాము మిల్లర్లమా, వ్యాపారులమూ కాదని, ఎవరి పంటలను వారు ఎక్కడైన అమ్ముకోండని చెపుతున్నారు. ప్రకృతి విపత్తుల వలన పంటలు నష్టపోయిన వారికి కనీస స్థాయి పరిహారం అందించే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం రెండు లక్షల తొంభైవేల కోట్లతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో రైతాంగానికి విదిలింపులు తప్ప తగిన కేటాయింపులు చేయలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక, వ్యవసాయ వ్యతిరేక పెట్టుబడిదారీ కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితంగా వ్యవసాయరంగం కునారిల్లిపోతుంది. మూడు వ్యవసాయ చట్టాలు వెనక్కి తీసుకున్నప్పటికీ వ్యవసాయరంగంపై కార్పొరేట్ కత్తి ఇంకా వేలాడుతూనే ఉంది. దేశంలో రైతు కూలీలు, గ్రామీణ పేదల బతుకులు మారనంతకాలం దేశం అభివృద్ధి చెందదని చెప్పుకునే గొప్పలకు అర్థమే లేదు. తిండిగింజల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండి ఆహార భద్రతకు గ్యారంటీ ఉండాలంటే వ్యవసాయరంగాన్ని సామ్రాజ్యవాద శక్తుల నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కువ, తక్కువ తేడాలు తప్ప ఇప్పటివరకు పాలకులందరూ వ్యవసాయరంగాన్ని బలిపీఠంపై ఎక్కించడంలో భాగస్వాములే. ఢిల్లీ కేంద్రంగా రైతాంగం మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నడిపిన మహోత్తర పోరాటం భారత రైతాంగానికి ఆదర్శప్రాయమైనది. ఆమార్గంలో ఐక్యంగా ఉద్యమిస్తేనే వ్యవసాయాన్ని, రైతును కాపాడుకోగలుగుతాం. బలమైన రైతాంగ పోరాటాల ద్వారానే ఇప్పటివరకు సాధించుకొన్న అరకొర చట్టాలను రక్షించుకోవడంతోపాటు కనీస మద్దతు ధర, రైతు రుణవిముక్తి చట్టాలను సాధించుకోగలుగుతాం. భూమిని సామ్రాజ్యవాదుల చేతుల్లోకి పోకుండా దక్కించుకోవాలంటే రైతు కూలీలు, పేదలు ఐక్యంగా పోరాడాలి. ఆవైపుగా రైతుకూలీలను సంఘటిత పర్చాల్సిన బాధ్యత రైతుకూలీ, సంఘాలపై ఉన్నది. సిరిసిల్ల, జగిత్యాల రైతాంగ పోరాటాల ప్రేరణతో పురుడు పోసుకొన్న ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం నేడు అఖిలభారత రైతుకూలీ సంఘంగా అభివృద్ధి అయి రైతుకూలీల పోరాట వేదికగా కొనసాగుతున్నది. ఆలేరులో రాష్ట్ర మహాసభలలో ఉద్యమాన్ని సమీక్షించుకొని తగిన పోరాట కర్తవ్యాలను రూపొందించుకోబోతున్నది. ●

# చరిత్రను వక్రీకరిస్తున్న పాఠ్యాంశాలు!

ముచ్చుకోట సురేష్‌బాబు

కేంద్ర ప్రభుత్వం హిందూ ఆధిపత్య ఎజెండాను అనుసరిస్తున్నందున పాఠ్యపుస్తకాల నుండి ముఖ్యమైన చారిత్రక, శాస్త్రీయ వాస్తవాలను తొలగిస్తుంది. 2018లో భారతీయ జనతాపార్టీ రెండవసారి అధికారంలోకి రావడానికి ఒక సంవత్సరం ముందు, అప్పటి విద్యామంత్రి భారతీయులు హిందూ 'రుషుల వారసులని' కోతులు కాదని తాను నమ్ముతున్నాని చెప్పారు. 2021-22 విద్యాసంవత్సరం నాటికి తొమ్మిదోవ, పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సిలబస్ నుంచి డార్విన్ సిద్ధాంతాన్ని సిలబస్ నుండి తొలగించబడింది. 2022-2023 నాటికి పాఠశాల పాఠ్యపుస్తకాల నుండి డార్విన్ సిద్ధాంతం పరిణామం, అంశం పూర్తిగా తొలగించబడింది. ఇప్పుడు లక్షలాది మంది పాఠశాల విద్యార్థులకు డార్విన్ ఎవరో లేదా అతని సిద్ధాంతం ఏమి చెబుతుందో తెలియదు. వారు 11వ తరగతి, 12వ తరగతిలో జీవశాస్త్రాన్ని ఎంచుకుంటే తప్ప ప్రస్తుత ప్రభుత్వం పాఠశాల పాఠ్యాంశాలను విషపూరితం చేయడం ద్వారా భారతదేశం నైతికతపై దాడి చేస్తోంది. పాఠ్యపుస్తకాల్లో మార్పులను ఫెడరల్ ఎడ్యుకేషన్ మినిస్ట్రీ ఆధ్వర్యంలోని స్టేట్‌రన్ బాడీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సూచించింది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ పాఠ్యపుస్తకాలు పది లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడేలా భారతదేశ సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌కి అనుబంధంగా ఉన్న 24వేల కంటే ఎక్కువ పాఠశాలలచే సూచించబడ్డాయి. సిబిఎస్ఇ ప్రపంచవ్యాప్తంగా 26 దేశాలలో దాదాపు 240 అనుబంధ పాఠశాలలను కలిగి ఉంది. అంతేకాకుండా, భారతదేశంలోని 14 రాష్ట్రాలలో కనీసం 10 పాఠశాల బోర్డులు తమ తరగతి గదులలో ఎన్సీఆర్టీ పుస్తకాలను కూడా ఉపయోగిస్తాయి. డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పుస్తకాల నుండి తొలగించడానికి ఎన్సీఆర్టీ చర్యను సైన్స్ కమ్యూనిటీ నిందించింది. ట్రావెస్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు సంతకం చేసిన బహిరంగ లేఖలో ఈ ప్రాథమిక ఆవిష్కరణకు గరికాకుండా ఉంటే విద్యార్థుల ఆలోచనా విధానం తీవ్రమైన వైకల్యానికి గురవుతుంది అని పేర్కొంది. సైన్స్ పాఠ్యపుస్తకాల నుండి ముఖ్యమైన అధ్యాయాన్ని తొలగించడం విద్యను అపహాస్యం అని పేర్కొంటూ దేశవ్యాప్తంగా 1800మంది శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సైన్స్ ప్రముఖులు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్‌ని విమర్శిస్తూ బహిరంగ లేఖ రాశారు. 9, 10 తరగతుల పాఠ్యపుస్తకాల నుండి చార్లెస్ డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించవద్దని



అన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆప్ ఫండమెంటల్ రీసెర్చ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ వంటి దేశంలోని ప్రముఖ సైన్స్ సంస్థల నుండి సంతకం చేసిన వారితో పాఠ్యాంశాల నుండి ఎవల్యూషన్ మినహాయింపుకు వ్యతిరేకంగా ఒక అప్పీల్ అనే శీర్షికతో బ్రేక్‌త్రూ సైన్స్ సొసైటీ ఏప్రిల్ 20 నాటి పత్రికా ప్రకటనలో ఉంది. సాంకేతికత, విద్యార్థులు సైన్స్ ప్రాథమిక ఆవిష్కరణకు గురికాకుండా ఉంటే వారి ఆలోచనా ప్రక్రియలలో తీవ్రంగా వికలాంగులుగా ఉంటారని శాస్త్రీయ సంఘం భావిస్తోంది అని లేఖ పేర్కొంది. సిద్ధాంతం ఔచిత్యాన్ని వివరిస్తూ లేఖ జోడించబడింది. జీవ ప్రపంచం నిరంతరం మారుతున్నది వాస్తవం. పరిణామం అనేది జోక్యం అవసరం లేని చట్టం. నిర్వహణ ప్రక్రియ. మానవులు కొన్ని కోతిజాతుల నుండి ఉద్భవించారని డార్విన్ తన సహజ ఎంపిక సిద్ధాంతాన్ని ప్రతిపాదించినప్పటి నుండి హేతుబద్ధమైన ఆలోచనకు మూలస్తంభాలు. కొవిడ్-19 తర్వాత విద్యార్థులపై సిలబస్ భారాన్ని తగ్గించేందుకు పాఠశాల విద్యకు సంబంధించిన విధానాలు, కార్యక్రమాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించే ప్రభుత్వ సంస్థ అయిన ఎన్సీఆర్టీ నిర్వహించిన హేతుబద్ధీకరణ వ్యాయామంలో భాగంగా కంటెంట్ ముఖ్యమైన అధ్యాయాలను తొలగించడం జరిగింది. ఎన్‌సిఇఆర్‌టి పత్రం ప్రకారం 10వ తరగతి పాఠ్యపుస్తకాలలోని హేతుబద్ధీకరించబడిన కంటెంట్ జాబితాలో సైన్స్ పాఠ్యపుస్తకంలోని 9వ అధ్యాయనం, ఇంతకు ముందు హెరెడిటీ అండ్ ఎవల్యూషన్ పేరుతో హెరెడిటీతో భర్తీ చేయబడింది. శాస్త్రీయ నిగ్రహాన్ని హేతుబద్ధమైన ప్రపంచ దృక్పథాన్ని నిర్మించడంలో పరిణామప్రక్రియపై అవగాహన కీలకం. డార్విన్ శ్రమతో కూడిన పరిశీలనలు అలాగే అతని నిశితమైన అంతర్దృష్టి అతనిని సహజ ఎంపిక సిద్ధాంతానికి దారితీసింది. సైన్స్ ప్రక్రియ విమర్శనాత్మక ఆలోచన. ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తుంది అని లేఖలో పేర్కొన్నారు. 10వ తరగతి తర్వాత జీవశాస్త్రాన్ని అభ్యసించని విద్యార్థులను ఈ కీలకమైన రంగానికి గురిచేయకుండా చేయడం విద్యను అపహాస్యం అని పేర్కొంది. విద్యార్థులు పాఠశాలలకు తిరిగి వచ్చినప్పటికీ మహమ్మారి సమయంలో తీసుకున్న తాత్కాలిక చర్యలు కొనసాగుతున్నాయని శాస్త్రవేత్తలు విద్యావేత్తలు వాదించారు. రాజ్యాంగపరంగా లౌకిక భారతదేశాన్ని హిందూ రాజ్యంతో భర్తీ చేయాలనే రాజకీయ లక్ష్యంతో సరిపోయే భారతదేశ పాఠ్యపుస్తకాలను సవరించాలని చాలాకాలంగా ప్రచారం జరుగుతుంది. ఎన్సీఆర్టీ పాఠ్యపుస్తకాలను హేతుబద్ధీకరిస్తుందని, అలాగే కొవిడ్ మహమ్మారి బారిన పడిన విద్యార్థులపై పని భారాన్ని తగ్గిస్తుందని పేర్కొంది. ఇది 7వ తరగతి చరిత్ర పాఠ్యపుస్తకం నుండి తుగ్లక్లు, ఖిల్జీలు, ఢిల్లీ సుల్తానేట్ పాలకులను సూచించే అనేక పేజీలను తొలగించింది. లోడిస్ ఇది మొఘల్ చక్రవర్తుల మైలురాళ్లు, విజయాలను వివరంగా వివరించే రెండు పేజీల పట్టికను కూడా తొలగించింది. ●

# సామాన్యుడికి భారంగా రైలు ప్రయాణం!

రావుశ్రీ

ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే వ్యవస్థగా భారత్ పేరు పొందింది. అనేక లక్షల మంది ఉపాధి పొందుతూ గత దశాబ్దాలుగా జీవనం సాగిస్తున్నారు. ఇక దీనికి అనుసంధా నంగా అనేక లక్షల మంది తినుబండారాలు, ఇతర వ్యాపారాలు చేసుకుంటూ జీవనయానం కొనసాగిస్తున్నారు. బ్రిటిష్‌వారు మొద ట్లో మనదేశ సంపద, ప్రకృతి వనరులు, ఖనిజాలు వంటివి దోపిడీ చేసే నిమిత్తం ఈ రైల్వేవ్యవస్థ నిర్మాణం చేసినా, తరు వాత కాలంలో మనదేశంలో వివిధ ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సాధనంగా ఆనాటి నుంచి నేటివరకు ప్రాధాన్యత సంతరించు కుంది. ముఖ్యంగా చౌకగా ప్రయాణం చేయడానికి, సురక్షితంగా దూర ప్రాంతాలకు వెళ్లేందుకు రైల్వేకు మించిన వేరొక ప్రయాణ సాధనం లేదంటే అతిశయోక్తి కాదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రైల్వేశాఖలో అనేక ఆధునీకరణ పనులు చేపట్టారు. ముఖ్యంగా బొగ్గుతో నడిచే ఇంజన్లు స్థానంలో డీజిల్ ఇంజన్లు, తదుపరి ప్రస్తుతం చాలా రైళ్లు విద్యుత్‌తో నడుస్తూ దూర ప్రాం తాలను అతి తక్కువ సమయంలో చేరవేయడం జరుగుతుంది. ముఖ్యంగా మీటర్‌గేజ్, బ్రాడ్‌గేజ్‌గా మార్చుట, సింగిల్ లైన్ వ్యవస్థను డబుల్ లైన్‌ఏర్పాటు చేయడం, రైళ్లు నడిచే వేగం పెంచుట, కొన్ని రైళ్లను పొడిగించుట జరుగుతుంది. ఇక వస్తు రవాణా చేసే గూడ్స్ రైళ్ల ద్వారా అనేక ప్రాంతాలకు వివిధ వస్తువులను ఎగుమతి, దిగుమతి చేయడం ద్వారా అధిక ఆదా యం సమకూర్చుకుంటూ దేశానికి ప్రధాన ఆదాయ వనరుగా రైల్వే దినదినాభివృద్ధి చెందుతూ ఉంది. ఇక గత మూడు దశా బ్దాలుగా దేశవ్యాప్తంగా అమలు అవుతున్న సరళీకరణ విధానాలు, రైల్వేవ్యవస్థపైన ప్రభావం చూపుతూ లాభాల్లో నడుస్తున్న రూట్లో కూడా ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం వల్ల రైల్వే అస్థిత్వానికి ప్రమాదం ఉందని అందరూ గ్రహించాలి. ఇప్పటికే అనేక విభాగాల్లో కేటరింగ్, టికెట్స్, మెయింటైనెన్స్, కోచ్ తయారీ, లైన్లు, వర్క్‌షాప్ వంటివి ప్రైవేటీకరణ చేయడం జరిగింది. భవిష్యత్తులో మరెన్నో విభాగాల్లో ప్రైవేటీకరణ చేయడం జరగబోతోంది. ఎంతో ప్రెస్టేజియస్‌గా, స్వదేశీ పరిజ్ఞానంతో తయారై ప్రవేశపెట్టినా, తరచూ మన ప్రధాని జెండా ఊపి ప్రారంభించిన వందేభారత్ రైలు సామాన్య ప్రజలకు ఆమాటకొస్తే మధ్యతరగతి ప్రజలకు భారంగా ఉన్నమాట వాస్తవం. ఎక్కువ ధరలతో చాలా మంది



నడ్డివిరిచే ప్రయాణాలు. అనగా ధనికులు, భూస్వాములకు మాత్రమే ఈ ప్రయాణాలు అనుకూలం. అనగా అనాదిగా పేదలకు, అల్పాదాయ వర్గాలకు అనుకూలంగా, సౌకర్యంగా ఉండే రైలు ప్రయాణం బహుభారం కానుంది. కరోనా పుణ్యమా అని ఇప్పటికే ప్యాసింజర్ రైళ్లు రద్దు చేసి పేదలకు చౌక ప్రయాణం దూరం చేశారు. వృద్ధులకు, ఇతర మినహాయింపు ఇచ్చేవారికి ఇచ్చే సౌకర్యాలు, రాయితీలు రద్దు చేశారు. ఇదేనా నేటి పాలకులు, ప్రభుత్వాలు సామాన్య, వృద్ధులకు ఇచ్చే బహుమతి? ఆలోచన చేయాలి. స్వాతంత్ర్యసమర యోధులు, రాజ్యాంగ ఆశయాలు సామాన్య ప్రజలకు అన్ని వసతులు అనగా విద్య, వైద్యం, రవాణా, తాగునీరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి అని ఆకాంక్షిస్తూ ఉంటే వాటినే ఖరీదైన వాటిగా, అందుబాటులో లేకుండా చేయడమా నేటి పాలకుల విధానం. ప్రతీదీ ప్రైవేటీకరణ చేయడానికా ఈ ప్రభుత్వాలకు అధికారం కట్టబెడుతుంది. పౌర సమాజం కూడా నేటి ప్రభుత్వాల విధానాలపై విశ్లేషణ చేయాలి. వాస్తవాలను గ్రహించాలి. భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలి. ఇటీవల కాలంలో 2.40 లక్షల కోట్ల రూపాయలు అనగా 25 శాతం పైబడి లాభాలతో రైల్వేశాఖ ఉందని గణాంకాలు చెబుతున్నాయి. పేద ప్రజల నడ్డివిరిచి సంపాదించే ఈ లాభాలు ఎవరి కోసం అనేది అందరూ ప్రశ్నించాలి. ఒక పక్క బుల్లెట్ ట్రెయిన్ అని, మరొక పక్క వందే భారత్ అని నూతన రైళ్లు ప్రస్తుతం ఆధునిక కాలంలో అవసరతల రీత్యా అవసరమే కానీ అదేసమయంలో పేద, సామాన్య ప్రజలకు రైల్వే ప్రయాణం భారం చేయడం సమంజసమా? ఒక పక్క దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి. కానీ నేటికీ మనదేశంలో మూడు పూటలా తిండిలేనివారు 22 కోట్ల మంది ఉన్నారు అనే విషయం మరువరాదు. అభివృద్ధి అంటూ జాతీయ రహదారులు, పెద్దపెద్ద విగ్రహాలు భవనాలు నిర్మాణాలు విమానాశ్రయాలు వంటివి ప్రపంచానికి చూపెడుతూ, పేదరికాన్ని దాచిపెడుతూ పాలనసాగించడం వాస్తవ అభివృద్ధా? ప్రపంచ సూచికల్లో అనేక రంగాల్లో మనం వెనుకబడిన సంగతి మరువరాదు. అదనపు భారాన్ని ప్రజలపై మోపకుండా ఆధునిక విధానాలు అమలు చేయ డం ద్వారా రైల్వేలకు లాభాలు సంపాదించవచ్చు. ఉదాహరణకు మెట్రో రైలు ప్రయాణించడానికి టికెట్ లేకుండా ప్రయాణించడం దాదాపు అసాధ్యం. ఆ విధంగా దాదాపు అన్ని రైల్వే స్టేషన్లో దశలవారీగా ఈ విధానం అమలు చేయడం ద్వారా ప్రతీ ఒక్కరూ టికెట్ కొని ప్రయాణం చేయడం ద్వారా లాభాలు వస్తాయి. సరుకు రవాణాపై అవకాశం మేరకు ఛార్జీలు పెంచాలి. నిత్యావసరాలపై తగ్గించాలి. ధనికులు, పెద్దపెద్ద వ్యాపార సంస్థలు, పారిశ్రామికవేత్తలకు ఇచ్చే రాయితీలు ప్రోత్సాహకాలు తగ్గించాలి. ప్రభుత్వాలు పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు కలిగించే రీతిలో రైల్వేవ్యవస్థలో మార్పు చేస్తూ, మనదేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ రైల్వేలు భారతదేశ ప్రజలకు మేలు చేసే విధంగా ఉంటుందని ఆశిద్దాం. ●

# టిడిపి హయాంలోనే ముస్లింలకు మేలు

**అమరావతి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** టిడిపి హయాంలోనే ముస్లింలకు మేలు జరిగిందని మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. అమరావతి దేవి గార్డెన్‌లో ముస్లిం మైనార్టీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ




మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు



సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ పేద ముస్లింలకు దుల్హన్ పథకం, విదేశీ విద్య, మక్కా యాత్ర, చంద్రన్న రంజాన్‌తోఫా ఇలా అనేక పథకాలు అమలు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. నేడు వైకాపా ప్రభుత్వం ఆ పథకాలన్నీ తొలగించిందని తెలిపారు. ముస్లింలను ఓటు బ్యాంక్‌గానే వాడుకున్నారని తెలిపారు. రానున్నది తెలుగుదేశం పార్టీయేనని ఆ పథకాలన్నీ తిరిగి పునరుద్ధరిస్తామని నారా చంద్రబాబునాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, జి.వి.ఆంజనేయులు, షేక్.ముంతాజ్, జానీ పాల్గొన్నారు.

# ప్రాథమిక సూత్రాలకు విరుద్ధం ఐటి సవరణ నిబంధనలు

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** కేంద్ర ఎలక్ట్రానిక్స్,ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ నిబంధనలు-2023 పాలనకు సంబంధించి ప్రాథమిక సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని,ప్రభుత్వానికి ఏకపక్షంగానూ,విచక్షణకు లోబడి అధికారాన్ని ఇచ్చేలా ఉన్నాయని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.ఆన్‌లైన్ గేమింగ్ సెక్టార్‌ని క్రమబద్ధం చేయడానికే కాకుండా నకిలీది,పెడదోవ పట్టించేది అయిన సమాచారాన్ని గుర్తించే అధికారం పత్రికా సమాచార వ్యవస్థ పిఐబికి ఇచ్చిందని కేంద్ర నిబంధన 3(1)(బి)(వి) ఎటువంటి సమాచారాన్ని అయినా గుర్తించే అధికారం పిఐబికి ఇవ్వడం జరిగిందని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చే ఎటువంటి సమాచారాన్ని అయినా అడ్డుకోవడాన్ని కూడా నకిలీ సమాచారం గా పరిగణిస్తారని ఈ పరిణామం ఆందోళన కలిగిస్తుందని ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన పరిస్థితుల్లో ఇది చాలా బాధాకరమని అవగాహన సంస్థ ఖండిస్తుంది.

# 26 నుంచి రీ సర్వే కార్యక్రమం

**అమరావతి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** మండలంలో 27 నుంచి రీ సర్వే కార్యక్రమం జరుగుతుందని తహశీల్దార్ విజయశ్రీ బుధవారం తెలిపారు. జూపూడి గ్రామం నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. రైతులు రీ సర్వేకు సహకరించాలని కోరారు. రెవిన్యూ సమస్యలు ఏవైనా ఉంటే తహశీల్దార్ ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజశేఖర్, విఆర్ఓ, విఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సెప్టెంబరులోగా నాక్ పర్యటన

**- ఉత్తమ గ్రేడు సాధించేందుకు ప్రతీఒక్కరి బాధ్యత- సోమవారం నుంచి విభాగాల సందర్శన**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్26, ప్రభాతవార్త:** వర్సిటీకి నాక్ కమిటీ పర్యటన సెప్టెంబరులోగా వచ్చే అవకాశం ఉంది. కమిటీ పర్యటనకు సంబందించి యూనివర్సిటీ సమర్పించే సెల్ఫ్ స్టడీ రిపోర్ట్ (ఎస్ఎస్ఆర్)ను త్వరితగతిన పూర్తిచేయాలని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ సూచించారు. బుధవారం జరిగిన వర్సిటీ అంతరకళాశాలల ప్రిన్సిపాల్స్, విభాగాధిపతుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా ఎస్ఎస్ఆర్ రిపోర్ట్ పూర్తిపైనే జరిగింది. చాలా విభాగాలు ఆయా విభాగాలకు సంబందించిన సమాచారం అందించారని మిగిలిన విభాగాలుకూడా సకాలంలో తగు సమాచారం పంపాలని ఆదేశించారు. నాక్ పర్యటన ఆగస్ట్, సెప్టెంబరులో ఉండే అవకాశాలున్నాయని అప్పటిలోగా మన యూనివర్సిటీ అన్ని విధాలుగా సిద్ధంచేయాలని సూచించారు. ఏ విభాగానికి మినహాయింపులు లేవని ప్రతీ విభాగం వారి అభివృద్ధిని తప్పనిసరిగా చూపాలన్నారు.



ఇందులోభాగంగా సోమవారం నుంచి ప్రతీ విభాగాన్ని సందర్శించేదుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. విభాగాల వారీగా వారి పనితీరు నివేదికలను సకాలంలో సిద్ధం చేసి నాక్ పర్యటనకు సమాయత్తం కావాలని సూచించారు. వర్సిటీకి ప్రస్తుతం ఉన్న నాక్ ఏ గ్రేడునుమించిన ర్యాంకు పొందేలా ప్రతీ ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. ఇప్పటినుంచే నాక్ పర్యటన ముగిసేంతవరకు శక్తివంచన లేకుండా కృషిచేసి యూనివర్సిటీ అభివృద్ధిని నాక్ బృందానికి తెలియచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, కోఆర్డినేటర్లు, నాక్ కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన సదస్సు

**పెదనందిపాడు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన సదస్సు ఇన్‌చార్జీ ఏండిఓ సాయిలీల,అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ బాలమ్మ,డిబిటి మేనేజర్ ఎస్కె గౌస్‌పీరా,ఏపివో గోపి పాల్గొన్నారు.బాలమ్మ మాట్లాడుతూ లేబర్ పని వారి సంఖ్య పెంచే విధంగా ఉండాలని కొత్త పనులు గుర్తించాలి,పొలాల్లో గుంతలు తీయించాలి నీరు లభ్యమయ్యే చోట మామిడి,పూల చెట్లు,ఉద్యాన తోటల పెంపకానికి చర్యలు తీసుకోవాలి,పని అడిగిన వారందరికీ జాబ్ కార్డు అవ్వాలి,మండల పరిధిలో 1200మందికి ఉపాధి కల్పించారు.రేపటి నుండి 2000 మందికి ఆపైన 4000మందికి పని కల్పించి ఒక లక్ష్యం చేరాలని,ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేసే ప్రతివారికి అకౌంట్లు దగ్గరుండి ఏర్పాటు చేయాలని తెలిపారు.

# విద్యుత్ ఆదా పరికరాల వినియోగం పెరగాలి

**గుంటూరు విద్య, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** సాధారణ పంకాలతో పోలిస్తే ఓరియెంట్ యొక్క 5స్టార్ రేటెడ్ బిఎల్‌డిసీ ఫ్యాన్లు 50శాతం వరకు తక్కువ విద్యుత్‌ను వినియోగించుకుంటాయని,తద్వారా గాలి పంపిణీతో ఎలాంటి రాజీలేకుండా గణనీయంగా విద్యుత్ బిల్లులను సైతం ఆదా చేసుకోవచ్చని సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు.అత్యధిక రేటింగ్‌ను బ్రష్‌లెస్ డైరెక్ట్ కరెంట్ (బిఎల్‌డిసీ) అందిస్తాయని పేర్కొన్నారు.సాంప్రదాయ మోటర్స్‌లా కాకుండా విద్యుత్‌ను శాశ్వత అయసాంతాలు దీనిలో సరఫరా చేస్తాయని,ఇవి ఎలక్ట్రోమాగ్నెటిక్ ఇండక్షన్ కలిగి ఉంటాయని తెలిపారు.

# 10 మంది ఉమెన్ ఫ్రూనర్లకు సీడ్ ఫండ్

**గుంటూరు విద్య, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** బ్రిటానియా మేరీ గోల్డ్ మై స్టార్టప్ ఇనిషియేటివ్‌లో భాగంగా మొదటి పది మంది విజేతలను సంస్థ ప్రకటించిందని సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు.విజేతలుగా నిలిచిన మహిళలు వారి వ్యాపారాలను ప్రారంభించేందుకు ఒక్కొక్కరికి రూ.10లక్షలను ప్రధానం చేసినట్లు పేర్కొన్నారు.బ్రిటానియా మేరీ గోల్డ్ మై స్టార్టప్ ఇనిషియేటివ్ అనేది మహిళలు తమ సొంత వ్యాపారాన్ని ప్రారంభించి పారిశ్రామికవేత్తలుగా మారేందుకు దోహదకారిగా నిలుస్తుందన్నారు,ఉపాధి సృష్టికర్తలుగా,ఆర్థికంగా స్వతంత్రంగా ఉండేలా ప్రోత్సహించే ఇది ఒక వేదిక అని అన్నారు.

విజయవాడ వార్త

# యార్డుకు 1లక్షా 10వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 1,10,068 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 1,14,895 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 80562 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.9,000నుంచి 22,500వరకు,ఐదవ నంబర్ రకం రూ.11,500నుంచి 20,000 వరకు, 273 నంబర్ రకం రూ.10,000 నుంచి రూ.19,000 వరకు, 341 నంబర్ రకం రూ.12,000 నుంచి 22,000 వరకు, తేజ రకం రూ.9,000నుంచి రూ.23,000వరకు, బాడిగి రూ.12,000 నుంచి 24,000వరకు,తాలురకం రూ.5,500 నుంచి రూ.13,500 వరకు ధరపలికింది.

# గాడితప్పిన పాలనను తిరిగి గాడిలో పెడతాం

**పెదకూరపాడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని తిరిగి దానిని గాడిలో పెడతామని మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో రోడ్ షో నిర్వహించారు. స్థానిక ప్రజలను ఉద్దేశించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మీ అందరిని చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని తెలిపారు. నాపై అభిమానం చూపిస్తున్న వారికి పాదాభివందనాలు అని తెలిపారు. సుపరిపాలన అందించేందుకు 2024లో సిఎంగా మళ్ళీ వస్తానని తెలిపారు. మీ సమస్యల పరిష్కారానికి, మీ బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు చేసేందుకు టిడిపి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబునాయుడు వెంట మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ, టిడిపి మండల అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్, జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి షేక్.ముంతాజ్, సర్పంచ్ గుడపూడి రాజు తదితరులు పాల్గొన్నారు.





బుధవారం పెదకూరపాడులో ప్రసంగిస్తున్న చంద్రబాబునాయుడు

# గంజాయి విక్రయదారులపై పిడి యాక్ట్

**: సిపి క్రాంతి రాణా టాటా**

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త**



గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరిపై పిడి యాక్ట్‌ను అమలు చేస్తూ సిపి క్రాంతి రాణా టాటా ఆదేశాలు జారీ చేశారు. ఎన్టీఆర్ జిల్లలో గంజాయి విక్రయిస్తూ పరోక్షంగా నగరంలో శాంతి భద్రతలకు భంగం కల్గిస్తున్న అజిత్ సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన మల్లవరపు విజయ్‌కుమార్ అలియాస్ జెమిని అలియాస్ మస్తాం,కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు చెందిన రావి మహేష్‌కుమార్‌ల వలన ప్రజా శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కల్గుతున్నందున వీరిపై పిడి యాక్ట్‌ను అమలు చేస్తున్నట్లు సిపి క్రాంతి రాణా టాటా తెలిపారు. సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్‌కు చెందిన మల్లవరపు విజయ్‌కుమార్ అలియాస్ జెమిని అలియాస్ మస్తాం 12 కేసుల్లో ప్రధాన నిందితుడు. కృష్ణలంక,భ్రమరాంబపురం,గంగానమ్మ గుడి ఏరియాకు చెందిన రావి మహేష్‌కుమార్ 10 కేసులలో నిందితుడు. వీరు పలుమార్లు గంజాయి విక్రయ కేసుల్లో పట్టుబడి అరెస్ట్ అయిన తర్వాత కూడ నేర ప్రవృత్తిని మార్చుకోకుండా గంజాయిని విక్రయిస్తూ నగరంలోని ప్రజలను మత్తు పదార్థాలకు బానిసలుగా చేయడానికి ప్రయత్నిస్తూ నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కల్గచేస్తున్నందున వీరిపై పిడి యాక్ట్‌ను అమలు చేస్తు ఆదేశాలు జారీ చేసినట్లు సిపి క్రాంతి రాణా టాటా తెలిపారు.

**వినోద్‌కుమార్ జైన్‌కు జీవితఖైదు,రూ.3లక్షల జరిమానా**

**+రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కల్గించిన కేసులో 15 నెలల్లో తీర్పు**

చిన్న పిల్లతో అసభ్యంగా ప్రవర్తించి,సదరు బాలిక ఆత్మహత్య చేసుకునేలా చేసిన వినోద్‌కుమార్ జైన్‌కు జీవితఖైదుతో పాటు రూ.3 లక్షల జరిమానాను విధిస్తూ,జరిమనాలో రూ.2లక్షల40వేలను భాధిత బాలిక కుటుంబానికివ్వాలని, విజయవాడ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి బుధవారం తీర్పు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వినోద్‌కుమార్ జైన్ సమీపంలో నివసించే మైనరు బాలిక యెడల అసభ్యంగా ప్రవర్తిస్తుండటంతో భరించలేని బాలిక 2022 జనవరి 29న కుమ్మరిపాలెం సెంటర్ సమీపం లోని తాను నివస్తున్న అపార్ట్‌మెంట్ పైనుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్యకు ముందు ఇంట్లో తన బాధను వివరిస్తూ పుస్తకంలో సూసైడ్ నోట్‌ను వ్రాసింది.ఈ ఘటన అప్పట్లో రాజకీయ రంగు పులుముకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనమైంది.బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన భవానీపురం పోలీసులు వినోద్‌కుమార్ జైన్‌ను అరెస్ట్ చేసి,కోర్టులో అతనిపై ఛార్జిషీటును దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున ఎపిపి జి.నాగిరెడ్డి 20 మంది సాక్షులను విచారించగా నేరం

# ఆరు నెలల పసికందు కడుపు నుంచి బటన్ బ్యాటరీ తొలగింపు

**గుంటూరు విద్య, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఆడుకుంటూ బాటన్ బ్యాటరీ నోట్లో పెట్టుకొని మింగిన ఆరు నెలల పసికందు కడుపు నుంచి సకాలంలో బటన్ బ్యాటరీని బయటకు తీసి ప్రాణాపాయ స్థితి నుంచి వైద్యులు బాలుడ్ని కాపాడారు.స్థానిక గుంటూరువారితోట లోని కేర్‌వెల్ సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ షేక నాగూర్‌భాషా మీడియాకు ఆయా వివరాలు వెల్లడించారు.తెనాలి వైకుంఠపురానికి చెందిన కె.తిరుపతమ్మ,తేజల ఆరు నెలల పసికందు ధనుష్ ఇంట్లో ఆడుకుంటూ సోమవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో బటన్ బ్యాటరీ నోట్లో పెట్టుకొని ఆటలాడుతూ మింగేశాడు.తొలుత తెనాలిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి వెళ్ళగా వారు గుంటూరు వెళ్ళాలని రిఫర్ చేశారు.సాయంత్రం 6గంటల సమయంలో పసికందును గుంటూరు కేర్‌వెల్ ఆసుపత్రికి తీసుకొచ్చారు.బటన్ బ్యాటరీ



కడుపులో ఉన్నట్లు పరీక్షచేసి నిర్ధారించామని గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ నాగూర్‌భాషా చెప్పారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉండడంతో ఎండోస్కోపిక్ ద్వారా పొట్టలో ఇరుక్కుపోయిన బటన్ బ్యాటరీని కేవలం ఐదు నిమిషాల వ్యవధిలో బయటకు తీశామన్నారు.మత్తు వైద్యులు డాక్టర్ త్రినాధ్ సహకారంతో విజయవంతంగా బటన్ బ్యాటరీని బయటకు తీసినట్లు వెల్లడించారు.సకాలంలో బటన్ బ్యాటరీని బయటకు తీయని పక్షంలో పిల్లవాడికి ప్రాణాపాయ స్థితి ఏర్పడేదన్నారు.తల్లిదండ్రులు తప్పనిసరిగా చిన్నారులు ఆడుకునే సమయంలో నోట్లో పట్టే సైజులో ఉండే వస్తువులు అందుబాటులో లేకుండా చూడాలన్నారు.అంతేకాకుండా పిల్లలు ఆడుకునే సమయంలో తప్పనిసరిగా వారిని కనిపెడుతూ ఉండాలని,ప్రమాదవశాత్తు ఏదైనా వస్తువు మింగితే తక్షణమే గ్యాస్ట్రో ఎంట్రాలజి వైద్యులను సంప్రదించాలన్నారు.

# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**

స్థానిక సంపత్‌నగర శ్రీ రామనామ క్షేత్రంలో నెలవారి పునర్వసు నక్షత్ర సందర్భంగా జరుగుతున్న శ్రీ సీతారాముల కళ్యాణాలలో భాగంగా బుధవారం ఉదయం రాగం వెంకట లీలాసుందరి మస్తాన్‌రావు దంపతుల ఆధ్వర్యంలో శ్రీ రామ సేవ కుటుంబ సభ్యులు,భక్తుల జై శ్రీరామ్ నామస్మరణతో ఆలయ అర్చకులు వేదమంత్రాలతో కళ్యాణ విశేషాలను వివరిస్తూ శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత



వైభవంగా నిర్వహించారు. కళ్యాణానంతరం భక్తులకు తీర్థప్రసాదాలను,ప్రసాదాలను అందించారు.

# ఘనంగా ప్రేమమూర్తి ఖమ్మున్నీసా ఉర్సు మహోత్సవం

**ఎఎబిఎస్‌టి దర్బార్ జంపని**

**వేమూరు, ఏప్రియల్ 26, ప్రభాత'వార్త' :** హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ అల్ బాగ్దాదీ బాబా (ర.అ) వారి ధర్మపత్ని, సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తిగా అందరిని తనకన్నా బిడ్డలా ఆదరించే తన మమతానురాగాలను పంచిన ప్రేమమూర్తి దయాశీలి, ధర్మమూర్తి, ఆదర్శమూర్తి అయిన మాసాహెబా హజరత్ బీబీ ఖమ్మున్నీసా అమ్మజాన్ (ర.అ) పీరానిమా మాసాహెబా హజరత్ ఖమ్మున్నిసా



అమ్మజాన్ వారి ఫాతెహా ఖానీ రెండో ఉర్సు మహోత్సవం వేమూరు మండలం జంపని ఎఎబిఎస్‌టిఎ దర్బార్‌లో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా ఫౌండర్ అతామొహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషాఖాదరీ (జంపని) నిజాంబ నిర్వహించారు. ఈ సందర్భంగా నఖీబుల్ ఔలియా అతావుల్లా బాబా దివ్య ఆశీస్సులతో కులమతాల కతీతంగా దర్బార్‌కు వచ్చిన భక్తులకు లంగర్ షరీఫ్ నిర్వహించారు. నిజాంబ కుటుంబ మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొని వైభవంగా నిర్వహించారు.

# బ్యాంకింగ్‌ప్రో ప్రారంభించిన టైమ్స్‌ప్రో

**విజయవాడ, ఏప్రియల్ 26, ప్రభాత'వార్త' :**

భారతదేశపు ఉన్నత ఎడ్‌టెక్ వేదిక అయిన టైమ్స్‌ప్రో, తన ప్రత్యేక బిఎఫ్ఎస్ఐ ప్రోగ్రామ్ బ్యాంకింగ్‌ప్రో - సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఇన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్‌ను ప్రారంభించింది. పట్టభద్రులను పరిశ్రమ కోసం ఆశించిన వృత్తి నిపుణులుగా చేయుటకు కొత్తతరం సామర్థ్యాలను సన్నద్ధం చేస్తోంది. ఈ సర్టిఫికెట్ ప్రోగ్రామ్ చేసిన వారికి ప్రముఖ బిఎఫ్ఎస్ఐ కంపెనీల్లో వివిధ పదవుల్లో ఉద్యోగావకాశాల హామీ ఇస్తోంది. 2025నాటికి భారత బిఎఫ్ఎస్ఐ రంగం ప్రపంచంలోనే మూడవ అతి పెద్ద పరిశ్రమ అయ్యే అవకాశం ఉంది. 10వారాలలో ప్రోగ్రామ్ జాతీయ నైపుణ్య వికాస మండలి (ఎన్ఎస్‌డిసి) క్రింద ఆమోదించబడి మరియు 250 గంటల శిక్షణ ఉంటుంది. టైమ్ ప్రో ద్వారా బ్యాంక్, ఇన్సూరెన్స్ ఫలితాల ఆధారంగా పాల్గొనేవారు వివిధ ఉద్యోగ పదవులకు రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్ / మేనేజర్ పదవులకు అర్హులవుతారు.

# లూబ్రికెంట్ ఆయిల్ విభాగంలోకి బ్రేక్స్ ఇండియా

**విజయవాడ, ఏప్రియల్ 26, ప్రభాత'వార్త' :** ఆటో మోటివ్ పరిశ్రమలో ప్రసిద్ధిచెందిన బ్రేక్స్ ఇండియా సరికొత్తగా 'రెవియా' లూబ్రికెంట్‌తో ఆయిల్ విభాగంలోకి ప్రవేశించింది. పాసింజర్ కార్లతో పాటు కమర్షియల్ వెహికల్ విభాగంలో ఇంజన్ ఆయిల్‌తో రెండింటికి వైవిధ్యభరితమైన అవసరాలను తీర్చనున్నదని బ్రేక్స్ ఇండియా ఆఫ్టర్ మార్కెట్, బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ మరియు హెడ్ ఎస్ సుజిత్ నాయక్ మాట్లాడుతూ 6 దశాబ్దాల క్రితం ఆటోమోటివ్ పరిశ్రమలో టివిఎస్ గర్లింగ్, టివిఎస్ అపాచీ మరియు టివిఎస్ ప్రింటర్‌లకు చెందిన భద్రతా ఉపకరణాలకు ప్రసిద్ధి చెందిన బ్రేక్ ఇండియా రెవియా పేరుతో ఇంజన్ ఆయిల్‌ను విడుదల చేయడానికి సంతోషిస్తున్నామన్నారు.

# యాక్సిస్ బ్యాంక్‌చే ఉచిత ఆరోగ్య శిబిరాలు

**విజయవాడ, ఏప్రియల్ 26, ప్రభాత'వార్త' :** అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని యాక్సిస్ బ్యాంక్ రాష్ట్రంలో ఉచిత ఆరోగ్య శిభిరాలను విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నంలో ఎంపిక చేసిన యాక్సిస్ బ్యాంక్ కేంద్రాల వద్ద నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ ఆరోగ్య శిబిరాల్లో సుప్రసిద్ధ దయాగ్నోస్టిక్ కేంద్రాలు, హాస్పిటల్స్ అయిన అపోలో హాస్పిటల్స్, కేర్ హాస్పిటల్స్, మాక్సివిజన్ హాస్పిటల్స్, శంకర్ నేత్రాలయ వంటి వాటితో భాగస్వామ్యం చేసుకోనుంది. ఈ ఆరోగ్య శిభిరాల్లో కంటి పరీక్షలు, బిపి, ఆర్‌బిఎస్, ఈసిజి వంటి తదితర ఉచిత వైద్య పరీక్షలతో పాటు డాక్టర్ కన్సల్టేషన్ కూడా ఉచితంగా అందిస్తారు.

# ఆరాధ్యులు జగద్గురు ఆదిశంకరాచార్యులు

**గుంటూరు విద్య, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**

వేద ఉపనిషత్తుల సారాన్ని భగవద్గీత బ్రహ్మ సూత్రాలు సారాంశాన్ని ప్రస్థాన త్రయంగా భాష్యం రాసి దేహమే దేవాలయం ఆత్మయే పరమాత్మయని ఆధ్యాత్మిక సత్యాన్ని చాటిచెప్పిన ఆధ్యాత్మకవేత్త ఆత్మజ్ఞాని పండితులు జగద్గురువు ఆదిశంకరాచార్యులు జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా



విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు పావులూరి హనుమంతరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.గుంటూరు అరండల్‌పేట దేశీయ విశ్వ బ్రాహ్మణ సమాజంలో జయంతి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్ద శ్రీనివాసరావు,మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు అంగలకుదురు సుశీల జిల్లా అధ్యక్షులు ఏడూరి శివ రామబ్రహ్మం,కార్యనిర్వాహక అధ్యక్షుడు నాగేశ్వరాచారి ప్రధాన కార్యదర్శి అదంకి భద్రయ్య కోశాధికారి కొండేపు వెంకటరావు,జాతీయ బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముంజేపల్లి శివకుమార్,విశ్వకర్మ పీఠం మల్లేశ్వరరావు,విశ్వహిందూ పరిషత్ పెద్దలు సదాశివరావు,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న వసతి దీవెన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**బాపట్ల.ఏప్రియల్26,ప్రభాతవార్త :** జగనన్న వసతి దీవెన పథకాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జగనన్న వసతి దివేన నగదు చెక్కును అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న వసతి దివేన పేద విద్యార్థులకు మంచి అవకాశం అన్నారు.పేద విద్యార్థుల చదువుకు పేదరికం అటంకం కాకూడదని విద్యా దివేన తో పాటు వసతి దివనే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. జిల్లాలో 30611 మంది ఎస్సీ.ఎస్టీ విద్యార్థులకు సంబందించి 27439 మంది తల్లుల ఖాతాలో 29.16 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగిందనా న్నరు. అనంతరం ఈ చెక్కులను విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేసారు.ఈ కార్యక్రమంలో జెసి సిహెచ్ శ్రీధర్,జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి రాజ్‌దిబోరా,జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కల్పన,సాంఘీక సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల వర్క్‌షెడ్ పనుల పరిశీలన

**మంగళగిరి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** మంగళగిరి పట్టణం రాజీవ్ గృహ కల్ప వద్ద 146నుంచి చేనేత కార్మికుల సౌకర్యార్థం నిర్మిస్తున్న వర్క్‌షెడ్ పనులను బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు,శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డితో కలసి పరిశీలించారు.వర్క్‌షెడ్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి మీడియాతో మాట్లాడుతూ చేనేత సోదరులు తమ నేత పని చేసుకోవడానికి వారికి సమీపంలోనే వర్క్ షెడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తెలిపారు.ఈ షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా రూ.1.2కోట్లతో పాటు మంగళగిరి-తాడేపల్లి మున్సిపాల్ కార్పొరేషన్ ద్వారా సుమారు రూ.2కోట్ల నిధులతో నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తెలిపారు.146మంది చేనేత కార్మికులకు ఇంటి పక్కనే చేనేత పనులు చేసుకునేందుకు వీలుగా రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ఒకేచోట ఈ షెడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ పనులన్నీ శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు,స్థానిక శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి అధికారులను సమన్వయ పరచుకొని పనుల పూర్తికి కృషిచేస్తున్నట్లు తెలిపారు.ఏంఎస్ఎఈ ద్వారా నవీన సాంకేతికతతో రూ.10కోట్ల అంచనాతో కామన్ ఫెసిలిటీ సెంటర్ త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని,దీనివల్ల నేతన్నలకు మరింత ఆర్థికలబ్ది చేకూరుతుందని తెలిపారు.అలాగే ఈ 146మంది చేనేత కార్మికులు సొంత మగ్గాలతో పనులు చేపట్టడం వల్ల నేతన్న నేస్తం పథకం కింద ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.24వేలు ఆర్థిక లబ్ది చేకూరుతుందని తెలిపారు.మే మాసాంతానికి నిర్మాణ పనులు పూర్తి అయిన వేంటనే నేతన్నలకు షెడ్లను అప్పగించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంటిఎంసీ కమీషనర్ శారదా,వివర్స్ సర్వీస్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ సాహు, జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారిణి వి.వనజ,అసిస్టెంట్ డైరెక్టర్ రియాజ్ సుల్తానా,ఫీల్డ్ ఆఫీసర్లు శ్రీధర్,రాఘవరావు,మంగళగిరి తహసీల్దార్ రామ్‌ప్రసాద్,చేనేత కార్మికులు పాల్గొన్నారు.



# మార్కెట్‌యార్డు కమిటి చైర్మన్ సీతారామరెడ్డికి అభినందనలు



**బాపట్ల.ఏప్రియల్26,ప్రభాతవార్త :** నూతనంగా మార్కెట్‌యార్డు కమిటి చైర్మన్‌గా ఇటివల ప్రమాణస్వీకారం చేసిన దొంతిబోయిన సీతారామిరెడ్డిని కర్లపాలెం మండల మెప్మా సిబ్బ ంది బుధవారం పూలమాలలు ,దుశ్శాలువాల తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భం గా సీతారామిరెడ్డి మాట్లాడుతూ యువ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి సహాకారంతో మహిళా సంఘాలు జీవన ప్రమాణాలు పెంచుకుని ఆర్ధికంగా,సామాజికంగా రాజకీయంగా ముందజలో ఉన్నారన్నారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం దృష్టిలో పెట్టుకుని మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకుని మ హిళలు అదాయ వనరులు మెరుగుపర్చుకోవడంతోపాటు పంట నిల్వకోసం రైతుకు గోడౌన్ వసతి కల్పించి గిట్టుబాటు ధర అమలయ్యే విదంగా రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా రైతు కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో మార్కెట్‌యార్డు నుంచి తగిన సహాకారం అందించి మహిళా రైతు సంఘాల ద్వారా వ్యవసాయ హారిత విప్లవాన్ని సాధించే ముఖ్యమంత్రి కళ నిజం చేయడంలో తన వంతు సహాకారాని ి అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఎం ఎన్, శ్రీనివాసరెడ్డి,సిసిలు ఎస్ పూర్ణచంద్రరావు,కె.శివకోటేశ్వరరావు,లక్ష్మిసోమేశ్వరీ,అకౌంటెంట్ లక్ష్మి,మార్తమ్మ,నసీమా,వీరమ్మ,నూరా,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టిహారం సక్రమంగా అందించాలి



**బాపట్లరూరల్,ఏప్రియల్26,ప్రభాతవార్త :** పట్ట ణంలోని ఎస్ఎం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మద్యాహ్న భోజన పథకం నిర్వహాణను బుధవారం రాష్ట్ర కమీషన్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సభ్యులు పరిశీలించారు.ఈ సందర్భంగా రా ష్ట్ర కమిటి సభ్యులు,రిటైర్డ్ ప్రొఫెసర్ ఫుడ్ అండ్ న్యూట్రిషన్ జాగర్లమూడి లక్ష్మి పద్మావతి మాట్లాడుతూ రాగిజావను వివిధ పరిమాణాలలో రాగిపిండి,బెల్లంతో చేయించి,ఏ పరిమాణంలో రాగిపిండి బెల్లం వినియోగించి తయారు చేసిన రాగి జావను ఇష్టపడతారో పరిశీలించామన్నారు. అన్ని తరుగతుల నుంచి 30 మంది విద్యార్థులను పరీక్షించామన్నారు. పాఠశాలలో చేసిన మెనూ వెజిటేబుల్ ఫలావును కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈ పరిశీలనలో సభ్యులు అభిజిత్, సాయదీపిక,ఎంఈవో పి.నిరంజన్‌కుమార్,పాఠశాల హెచ్ఎం శాంతకుమారి, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సభకు తరలివేళ్లిన తెలుగు తమ్ముళ్లు

**రాజుపాలెం,ఏప్రిల్26,ప్రబాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన సత్తెనపల్లి పట్టణంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు సభకు రాజుపాలెం మండలం నుండి తెలుగు తమ్ముళ్ళ అధిక సంఖ్యలో తరలివేళ్లారు. మండలంలోని ఆకులగణపవరం, నెమలిపురి, బలిజేపల్లి,ఉప్పలపాడు తదితర గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివేళ్లారు. నియోజకవర్గ టీడీపీ నాయకులు వైవి ఆంజనేయులు, డాక్టర్ కోడెల శివరాం, మన్నెం శివనాగమల్లేశ్వరరావు, నాగోతు శౌరయ్య, కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్ల బారీగా తరలివేళ్లారు. నాయకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాలల్లో తరలివేళ్లారు.

# రాష్ట్రస్థాయిలో వివేకా విద్యార్థులదే అద్భుత ఫలితాలు

**పొన్నూరు, ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయసంవత్సరం ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అద్భుత ఫలితాలను సాధించారని డివిసి వివేక జూనియర్ కళాశాల డైరెక్టర్ ఉప్పల సుకుమార్ తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎస్.నందినీ దుర్గ-986 మార్కులు, ఐ.తారక్ వెంకట్-985, ఎ.యామిని-984 సాధించారన్నారు. బైపిసి విభాగంలో షేక్ షబ్నమ్-985మార్కులు, ఎ.దీపిక-981, ఎం.స్నేహిత-975 మార్కులు సాధించినట్లు చెప్పారు. జూనియర్ ఇంటర్‌లో కె.శ్రీవైష్ణవి, ఎ.దుర్గా స్రవంతి-462మార్కులు, వి.శ్రీనిధి-461, జి.చిన్మయి, కె.శ్రీహాసిని-460 సాధించినట్లు వివరించారు. అత్యంత ప్రతిభ కనబరచిన విద్యార్థులను డైరెక్టర్ యు.సుకుమార్, ప్రిన్సిపాల్ జి.భవానీప్రసాద్, అకడమిక్ డీన్ బోసు, సీనియర్ ఫ్యాకల్టీ నాగమల్లేశ్వరరావు, ప్రసాద్, వసంత్, స్కూల్ ఇన్‌చార్జి సుబ్బారావు విద్యార్థులను అభినందించారు.



## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# లంక గ్రామాల భూములకు ఆన్‌లైన్ పట్టాలు అందించే విధంగా ప్రతిపాధనలు సిద్ధం చేయాలి

**బాపట్ల.ఏప్రియల్26,ప్రభాతవార్త :** లంక గ్రామాల భూములకు అన్‌లైన పట్టాలు ఇవ్వడానికి తహాశీల్దార్‌లు ప్రతిపాధనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై జిల్లా,డివిజన్,మండలస్థాయి అధికారులతో బుధవారం వీక్షణా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంక గ్రామాల భూములను అనుభవిస్తున్న వారికి భూమి హాక్కు కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భూ పంపిణికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. దీనికోసం సమగ్ర వివరాలను అన్‌లైన్ కమిటికి అందజేయాల్సి ఉందన్నారు. మే నెల రెండవ తెది లోగా స్పష్టమైన నివేధక కలెక్టర్ కార్యలయానికి అందించాలన్నారు. రీసర్వేలో 2200 మంది భూ హాక్కు దారుల ఫోటోలను అనుసందానించకపోవడం ఏమిటని అధికారులను నిలదీసారు.వెబ్‌ల్యాండ్డింగ్‌లో సమగ్ర వివరాలు ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో తహాశీల్దార్‌లు సరిగా పనిచేయకపోవడం వలననే పిర్యాదులు వస్తున్నాయన్నారు. మిని ఫిష్ రిటైల్‌షాపులు 276 ఏర్పాటు చేయాలని లక్ష్యం ఉండగా 74 దుకాణాలు ఏర్పాటు చేయడానికి కారణమేమిటన్నారు. నిజాంపట్నంలో 280 ఎకరాల్లో అక్వా పార్కు ఏర్పాటుకు ఆధికారులతో చర్చించారు.హార్బర్‌కోసం 22 ఏకరాల భూ సేకరణ పెండ్డింగ్‌లో ఉండటం పై ఆయన ఆరా తీసారు. సుస్ధిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. 200 మంది తీవ్ర పోషణ లోపానికి గురై ప్రమాద స్థాయిలో అనారోగ్యంతో బాదపడుతుంటే అధికారులు పట్టించుకో కపోవడం ఏమిటన్నారు. వారికి అందుతున్న పోషణ అరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు కలెక్టరేట్‌కు వివరాలు అందేలా అన్‌లైన్‌లో నివేదిక అందించాలన్నారు. భాదితులు పర్యవేక్షణ భాద్యత అధికారులపై ఉందన్నారు. జిల్లాలో డ్రాపవుట్ వివరాలనుసేకరించి బాలులందరిని బడులలో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నాడు నేడు పనులను వేగంగా జరిగే విధంగాఅదికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామి పనులు మరింతగా పెంచాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు ప్రాధాన్యత క్రమంలో నాణ్యతతో చెపట్టాలన్నారు. ఇప్పటి వరకు 53 పనులు ప్రారంబించక పోవడానికి కారణమేమిటన్నారు. అదే విధంగా మరో 39 సచివాలయాల పరిదిలోని పనుల వివరాలను అన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయకపోవడం పై అసహనం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలో గృహాలు లబ్ధిదారులు వేగంగా నిర్మించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు. పునాది దశలో ఉన్న 7500గృహాలు 3 నెలలో పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ అనుమతి లేకుండా తహాశీల్దార్‌లు,ఎంపిడివోలు సెలవులు పెట్టకూడదన్నారు. సమావేశానికి గైరహాజరైన అమర్తలూరు గృహనిర్మాణశాఖ ఏఈని సస్పెండ్ చేయాలని పిడిని అదేశించారు. రీసర్వే ప్రక్రియలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు.25 గ్రామాల్లో హద్దురాళ్ల వేసే ప్రక్రియ మే 5లోపు పూర్తి చేయాలన్నారు. అడంగల్ భూమి హాక్కుదారుల ఫోటోలను జతచేయాలన్నారు. రెవిన్యూ దస్త్రాల స్వచ్ఛీకరణ పక్కాగా నిర్వహించాలన్నారు. భూమి యజమానులకు హాక్కు పత్రాలతో పాటు పాస్ పుస్తకాలు జారీ చేయాలన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వడం లేదని రెవిన్యూ అధికారులపై అధికంగా పిర్యాదులు వస్తున్నాయన్నారు. పిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌వో కె.లక్ష్మిశివజ్యోతి,ఆర్‌డివోలు జిల్లాస్థాయి అధికారులు,మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే నెల 15లోపు టిడ్కో ఇళ్ళు అందజేస్తాం

- ఎపి టిడ్కో ఛైర్మన్ జమాన్న ప్రసన్నకుమార్

**పొన్నూరు, ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** వచ్చే నెల 15వ తేదీ లోపు టిడ్కో లబ్ధిదారులకు గృహాలను అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ టిడ్కో ఛైర్మన్ జమాన్న ప్రసన్న కుమార్ చెప్పారు. నిడుబ్రోలులో నిర్మించిన టిడ్కో ఇళ్ళ సముదాయాన్ని బుధవారం ఆయన సందర్శించి పరిశీలించారు. నూరుశాతం టిడ్కో ఇళ్ళలో అవసరమైన మౌలిక వసతులను కల్పించడం జరిగిందన్నారు. లబ్ధిదారులు ఎంతో కాలంగా ఇళ్ళ కోసం ఎదురు చూస్తున్నారని, ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేయించుకొన్నటువంటి వారికి అందజేస్తామన్నారు. పేదవాటి సొంతింటికల త్వరలో నెరవేరుతుందన్నారు. గృహనిర్మాణశాఖామంత్రి, ఎమ్మెల్యే, ఇతర అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తేదీని ప్రకటిస్తామన్నారు. ఇప్పటికే విద్యుత్, తాగునీరు, ఇతర మౌళిక వసతులన్నీ కల్పించడం జరిగిందన్నారు. పొన్నూరులో 2368లబ్ధిదారులకు గాను ఇప్పటి నేటి వరకు 1650మందికి రిజిస్ట్రేషన్లు చేయడం జరిగిందన్నారు. త్వరలో మిగిలిన లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేసి ప్రతి లబ్ధిదారునికి ఇంటిని అప్పగించడం జరుగుతుందన్నారు. ఛైర్మన్ వెంటమునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, టిడ్కో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ గేర ప్రసాద్, మెప్మా పిడి వెంకటనారాయణ, టిడ్కో ఏజెన్సీ సిబ్బంది, సచివాలయాల ఎమెనిటీస్ పాల్గొన్నారు.



# మొక్కజొన్న వ్యర్థాలను తగులపెట్టవద్దు

**పొన్నూరు, ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** రైతులు తమ పొలాల్లో పండించిన మొక్కజొన్న వ్యర్థాలను తగులపెట్టవద్దని ఎడిఎ సిహెచ్ తిరుమలాదేవి కోరారు. మండల పరిధిలోని తాళ్ళపాలెం గ్రామంలో బుధవారం మొక్కజొన్న వ్యర్థాలను పొలంలో కలియదున్నే మల్చర్ యంత్రాన్ని ప్రారంభించారు. పొలాల్లో ప్రయోగాత్మకంగా కలియదున్నడం జరిగింది. కలియదున్నడం ద్వారా భూమికి సేంద్రియ ఎరువు సమకూరుతుందన్నారు. కలియదున్నేటప్పుడు సింగిల్ సూపర్ పాస్పేట్ 50కిలోలు ఒక ఎకరానికి చల్లుకొని దున్నితే వ్యర్థాలు అన్ని కూడా భూమిలో సక్రమంగా కుళ్ళబడతాయన్నారు. ఇలా చేయడం వల్ల భూమికి నీటిని నిల్వ ఉంచుకొనే శక్తి పెరుగుతుందన్నారు. భూమిలో సూక్ష్మజీవుల సాంద్రత పెరుగుతుందన్నారు. పైరు ఎదుగుదలకు కావలసిన పోషకాలు కొద్ది మొత్తంలో నేలలో లభ్యమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, సర్పంచి చుండూరు వీరయ్య తదితరులున్నారు.



# పేరెంట్స్ కమిటీ ద్వారా సామాజిక తనిఖీ చేయించాలి

**పొన్నూరు, ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** పాఠశాలల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన పనులను పాఠశాల పేరెంట్స్‌స కమిటీ ద్వారా సామాజిక తనిఖీ చేయించే విధంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ పెట్టాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రధానోపాధ్యాయులకు సామాజిక తనిఖీపై జరిగిన అవగాహనా సదస్సులు ఆయన మాట్లాడారు. సామాజిక తనిఖీ ప్రశ్నాపత్రంలో మొత్తం ఆరు ప్రధాన అంశాలు పాఠశాల మౌళిక వనరులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల ప్రగతి సౌకర్యాలు, విద్యార్థుల సెక్యూరిటీ కమ్యూనిటీ మొబలైజేషన్ కమ్యూనిటి, 4 ఉప అంశాల గురించి, నాలుగు స్థాయిల్లో వివరించారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల లెక్చరర్ అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# హామీలు మరిచిన మోడీ ప్రభుత్వం

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎన్.భావన్నారాయణ

**కొల్లివర,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** నిత్యావసర సరుకులు ధరలు తగ్గిస్తాం..నిరుద్యోగులకు ఏటా 2 కోట్ల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం..పంటలకు ధరలు కల్పిస్తాం అని చెప్పిన మోడీ ప్రభుత్వం ఏ ఒక్క వాగ్ధానాన్ని ఈ 9 సంవత్సరాలలో అమలు చేయటంలో విఫలమయ్యారని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎన్.భావన్నారాయణ విమర్శించారు. సిపిఎం,సిపిఐ ప్రచార యాత్రలో భాగంగా బుధవారం కొల్లివర,దావులూరులో ప్రచారయాత్ర నిర్వహించారు.సీనియర్ నాయకులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్లకు కట్టబెట్టే కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు కలసి రావాలని కోరారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్,బత్తుల సుబ్బారావు,రవిచంద్ర,సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా సుబ్రమణ్యస్వామి కళ్యాణ వేడుక



**తెనాలి, ఏఫ్రియల్ 26, ప్రభాత వార్త :** మండలంలోని పెదరావూరు గ్రామం శివారులో మహా విద్యాపీఠం అభయహస్త సుబ్రమణ్యస్వామి వారి క్షేత్రంలో బుధవారం చింతపల్లి సుబ్రమణ్యశర్మ పర్యవేక్షణలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ కార్యక్రమంలో పోలేపెద్ది రామకృష్ణశర్మ దంపతులు పీటలపై కూర్చుని కళ్యాణ వేడుకలను నిర్వహించారు. ఆలయ అర్చకులు సుభంశర్మ, కార్తీకేయ శర్మ కళ్యాణ వేడుకను నిర్వహించారు. కార్యక్రమానుద్దేశించి పీఠం వ్యవస్థాపకులు సుబ్రమణ్యశర్మ మాట్లాడుతూ ప్రతి నెలా సష్టి పూజలో పాల్గొన దలచిన వారు ముందుగా వివరాలు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. సుబ్రమణ్యస్వామి మహిమలను ఆయన వివరించారు. కార్యక్రమంలో విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఏడుగురు నిందితులు అరెస్టు

- రేపల్లె డిఎస్పీ మురళీకృష్ణ



**రేపల్లె, ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** టిడిపి కౌన్సిలర్ హత్య కేసులో ఏడుగురు ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు స్థానిక డిఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ సాయంత్రం 8గంటల సమయంలో పరిటాల ధరణీకుమార్ సూచనల మేరకు వారి అనుచరులు నిజాంపట్నం రహదారిలోని ఎడిబి బ్యాంకు వద్ద కాపు కాసి 14వ వార్డు కౌన్సిలర్ అన్నె రామకృష్ణను రాడ్లుతో కొట్టడంతో తీవ్ర గాయాలు అవడంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అన్నె రామకృష్ణ చికిత్స పొందుతూ 18వ తేదీ తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు. దర్యాప్తులో భాగంగా బుధవారం 11.30గంటల సమయంలో పెనుమూడి వంతెన వద్ద నిందితులు సంచరిస్తున్నట్లు పట్టణ సిఐ ఎస్.విజయ్‌చంద్ర తన సిబ్బందితో పకడ్బందీగా వెళ్ళి ఏడుగురు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఎస్పీ వకుల్ జిందాల్ సూచనల మేరకు పోలీసు సిబ్బంది గ్రూపులుగా ఏర్పడి నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నాలు చేయడం జరిగిందన్నారు. పెనుమూడి వంతెన వద్ద నిందితులు దొరకడంతో వారిని కోర్టుకు హాజరుపరుస్తున్నామన్నారు. నిందితులలో దండమూడి వెంకట ధరణీకుమార్, కందేపి పవన్‌బాబు, ఎలవర్తి రాజేష్, ఉప్పల యోగేంద్ర, రేపల్లె పాపారావు, దివి శివ పృధ్వీ, తుమ్మల కృష్ణ చైతన్లను అరెస్టు చేశామన్నారు. హత్యకు ఆదిపత్య పోరే కారణమని డిఎస్పీ చెప్పారు. అన్నె రామకృష్ణ టిడిపి కౌన్సిలర్‌గా పనిచేస్తూ ఉన్నాడనిచ, నిందితుడు దండమూడి వెంకట ధరణీకుమార్ టిడిపి బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉండడంతో ఫ్లెక్సీలో గొడవ చిలికి చిలికి గాలివానగా మారి హత్యా రాజకీయానికి తెరతీశారని ఆయన తెలియజేశారు. హత్య జరిగిన కొద్ది రోజులలోనే నిందితులను అరెస్టు చేసిన డిఎస్పీ టి.మురళీకృష్ణ, సిఐ విజయచంద్రన్‌లను ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.

# హామీలు నెరవేర్చడంలో చిత్తశుద్ధితో పని చేస్తున్న ప్రభుత్వం

కత్తెర సురేష్‌కుమార్

**తెనాలి,ఏఫ్రియల్ 26, ప్రభాత వార్త :** గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే ఓ నిర్ధిష్టమైన ప్రణాళికతో సంక్షేమ పధకాలను ప్రజలకు చేరువ చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నాయకత్వాన్ని ప్రజలు మరింతగా బలపరాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం మా నామ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలోని బిసి కాలనీలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. స్థానికుల ద్వారా గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సురేష్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా తన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33లక్షల మందికి ఇళ్ళ స్థలాలు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గంలో జగనన్న కాలనీల నిర్మాణం శరవేగంగా కొనసాగుతుందన్నారు. కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు, జెసిఎస్ కన్వీనర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# కళాకారుడు రామకోటేశ్వరరావుకు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, ఏఫ్రియల్ 26, ప్రభాత వార్త :** శకపురుషుడు శత జయంతి మహోత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని ధియేటర్‌లో గురువారం ఎన్టీఆర్ నటించిన నిండు సంస్కారం చిత్రాన్ని ప్రదర్శించారు. శత జయంతి



సత్కారాల పండుగలో ప్రముఖ పౌరాణిక, నాటక కళాకారుడు రావులపల్లి రామకోటేశ్వరరావును ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించారు. టిడిపి నాయకులు 27వ వార్డు కౌన్సిలర్ బోయపాటి అరుణ, కోగంటి మణి, దివి నగరాజకుమారి, కిలారు మాధవిలత, కోగంటి వెంకటేశ్వరరావు, మునిపల్లె సాంబశివరావులు సత్కార కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, సోమవరపు సాంబశివరావు, ఎన్టీఆర్ జగన్, పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, ముళ్ళపూడి వెంకట్, నల్లూరి శ్రీనివాస్, కాకుమాను ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** వైఎస్సార్‌సీపీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, సముచిత స్థానం లభిస్తుందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఎంపికైన ధూళిపాళ్ళ గ్రామానికి చెందిన చిలక జైపాల్ మర్యాదపూర్వకంగా మంత్రి అంబటిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన జైపాల్‌ను అభినందిస్తూ మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆశీర్వదించారు. దళిత సామాజిక వర్గాల నాయకులను కలుపుకొని పార్టీకి




మేలు జరిగేలా చూడాలన్నారు. జైపాల్ మాట్లాడుతూ నన్ను నమ్మి అవకాశం కల్పించిన మంత్రి అంబటి రాంబాబుకు, ఇతర జిల్లా నాయకులకు రుణపడి ఉంటానన్నారు. సమిష్టి కృషితో పార్టీ కార్యక్రమాలను బలోపేతం చేసేందుకు ఎస్సీలను చైతన్యం చేసేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం జైపాల్‌ను శాలువాతో సత్కరించి పూలమాల వేసి అభినందించారు. జైపాల్‌కు అభినందనలు తెలిపిన వారిలో పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం కన్వీనర్ అచ్యుత శివప్రసాద్, నకరికల్లు, రాజుపాలెం, ముప్పాళ్ళ, పట్టణ, రూరల్ మండలాల జెసిఎస్ ఇన్‌ఛార్జిలు మేడం ప్రవీణ్‌రెడ్డి, పులిబండ్ల అశోక్, బొంత వెంకటరెడ్డి, కొణతం స్వాతి, ధూళిపాళ్ళ సొసైటీ ఛైర్మన్ నల్లబోతు శివన్నారాయణ, రవితేజ, పలు గ్రామాల దళిత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో గో బ్యాక్ చంద్రబాబు ఫ్లెక్సీల కలకలం

**సత్తెనపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**

సత్తెనపల్లి పట్టణంలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పర్యటన నేపథ్యంలో గో బ్యాక్ చంద్రబాబు అంటూ అర్ధరాత్రి తాలూకా సెంటర్‌లో వైకాపా నాయకులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అది చూసిన పోలీసులు వెంటనే తొలగించారు. వైద్య ఆరోగ్య రంగానికి టిడిపి హయాంలో చంద్రబాబు చేసింది ఏమి లేదని విమర్శలు చేస్తూ పల్నాడు జిల్లా వైకాపా డాక్టర్ సెల్ కన్వీనర్ గజ్జల నాగభూషణ్‌రెడ్డి ఈ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.

# సమిష్టి కృషితో అభివృద్ధి పనులు జరగాలి

: మంత్రి అంబటి

**సత్తెనపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** మండల పరిధిలో జరిగే అభివృద్ధి పనులకు ఆసక్తి ఉన్న గుత్తేదారులు ముందుకు వస్తే ప్రోత్సహించి పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేయించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు



అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మారూరి పద్మ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో మంత్రి అంబటి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నిధుల లేమిలేని ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా కలిసి పూర్తి చేసుకోవాలన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి వేదికగా ఈ సమావేశం జరగాలని సూచించారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎంపిడిఓ ఎం.శ్రీనివాసరావు, తహశీల్దార్ భవానిశంకర్, పలుశాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామస్వామిని పరామర్శించిన మంత్రి అంబటి

**సత్తెనపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** రెడ్డిగూడెం కోల్డ్ స్టోరేజ్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బత్తుల రామస్వామి గాయపడ్డారు. ఆయనను చికిత్స నిమిత్తం గుంటూరులోని ఆదిత్య హాస్పటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు హాస్పటల్‌కు వెళ్ళి రామస్వామిని పరామర్శించి



ధైర్యం చెప్పారు. అలాగే వైద్యులతో మాట్లాడి రామస్వామి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. మంత్రి అంబటి వెంట మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, ముఖ్య నాయకులు ఉన్నారు.

# చంద్రమౌళిరెడ్డికి ఎమ్మెల్యే నివాళి

**క్రోసూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** క్రోసూరు గ్రామానికి చెందిన తిప్పిరెడ్డి చంద్రమౌళిరెడ్డి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు బుధవారం పరామర్శించారు. చంద్రమౌళిరెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే శంకరరావు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# బిజెపిని సాగనంపాలి

**అచ్చంపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** బిజెపిని సాగనంపాలని సిపిఐ నాయకులు అన్నారు. అచ్చంపేటలో బుధవారం ప్రజాభేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టి.కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజల ఓట్లు దండుకున్నారని విమర్శించారు. 30వతేదీ వరకు జరిగే ప్రచారభేరి కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం పార్టీ శ్రేణులతో పాటు ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధుబాబు, ఏడుకొండలు, నరసింహారావు, జయన్న, నాగేశ్వరరావు, బాజీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరంతా పసుపు మయం

- బోసిపోతున్న పార్టీ కార్యాలయం

**సత్తెనపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**


సత్తెనపల్లి పట్టణంలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పర్యటన ఉండటంతో పార్టీ శ్రేణులు ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు, జెండాలతో పసుమయం చేశారు. కానీ పార్టీ కార్యాలయమైన ఎన్టీఆర్ భవన్ వద్ద మాత్రం ఎటువంటి హడావుడి లేదు. కార్యాలయ భవనంపై చంద్రబాబు ఫ్లెక్సీ కనిపించకపోవడం కొందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. సత్తెనపల్లిలో ఇప్పటికే నాలుగు గ్రూపులుగా విడిపోయాయి.

కార్యాలయం వద్ద బ్యానర్ల విషయంలో ఆధిపత్యం చూపించుకుంటూ తరచూ గొడవలు పడుతున్నారు. ఇటీవల కార్యాలయంపై ఫ్లెక్సీ విషయంలో కోడెల శివరామ్, వై.వి.వర్గీయుల మధ్య కొంత వాగ్వివాదం చెలరేగింది. కోడెల శివరామ్ వారు వేసిన ఫ్లెక్సీని చించి కొత్త ఫ్లెక్సీ వేయటంతో వివాదం రాజుకుంది. ఈ నేపథ్యంలో అధినేత చంద్రబాబు పర్యటన ముగిసే వరకు ఏ వర్గానికి చెందిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని అనుకున్నారేమో పార్టీ కార్యాలయంపై ఎటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయలేదు. ఊరంతా ఉత్సవంలా పసుపుమయం చేసిన నాయకులు పార్టీ కార్యాలయం వద్ద కనీసం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అని ముద్రించి చంద్రబాబుకు స్వాగతం తెలియజేయాల్సింది అంటూ కొందరు తెలుగుదేశం పార్టీ అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

# అంకమ్మతల్లి వార్షికోత్సవం

**క్రోసూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**

క్రోసూరు గ్రామంలో అంకమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. ఆలయ 41వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు హాజరయ్యారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలను ఆయన నిర్వహించారు. అమ్మవారి చల్లని దీవెనలతో నియోజకవర్గంలోని ప్రజలందరూ



సుఖశాంతులతో వర్ధిల్లాలని, పాడి పంటలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలి

ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. పట్టణంలోని పీఎల్ఆర్ కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమన్నారు. రైతుల అభ్యున్నతికి కృషి చేసే ఏకైక పార్టీ వైసీపీ అన్నారు. అ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ శివశంకర్‌పై ఆయన ప్రశంశలు కురిపించారు. శివశంకర్ ఎంతో



మంచి వ్యక్తి అని, జిల్లాలో ఎక్కడైనా ఏదైనా సమస్య వస్తే అక్కడకు చేరుకొని పరిష్కరిస్తారని కొనియాడారు.

**రైతుల శ్రేయస్సుకు కృషి చేయాలి....జిల్లా కలెక్టర్ శివశంకర్**

సమావేశానికి విచ్చేసిన శివశంకర్ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. రైతులు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలన్నారు. తక్కువ వ్యయంతో పంటలో ఎక్కువ దిగుబడి సాధించాలన్నారు. ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతు బాగుంటేనే మనమంతా బాగుంటామని అన్నారు. అనంతరం అధికారులు ముఖ్య అథిథులైన ఎమ్మెల్యే పీఆర్కే, కలెక్టర్ శివశంకర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డిలను దుశ్శాలువలు, గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ గోపిరెడ్డి, రెంటచింతల ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, పోలా శ్రీనివాసరావు, రామాంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరికపూడిశెలకు ఇంకెన్నిసార్లు భూమిపూజ చేస్తారు..?

డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి

**మాచర్ల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**

వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణానికి ఇంకెన్నిసార్లు భూమిపూజ చేస్తారంటూ కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వరికపూడిశెల నిర్మాణానికి ఇప్పటికే మూడు సార్లు భూమిపూజ నిర్వహించారన్నారు. వరికపూడిశెలను సాధించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. వరికపూడిశెలపై మాచర్ల, వినుకొండ ఎమ్మెల్యేల ప్రకటనలు భిన్నంగా ఉన్నాయన్నారు. ఆయన వెంట జీవీ సత్యనారాయణ, రాగిడి ప్రతాప్‌బాబు, షకీరలి తదితరులు ఉన్నారు.

# పల్నాడంతా ప్రశాంతంగా ఉండాలి

డీఎస్పీ జయరాం ప్రసాద్

**రెంటచింతల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** పల్నాడంతా ప్రశాంతంగా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు గురజాల డీఎస్పీ మెహర్ జయరాం ప్రసాద్ అన్నారు. బదిలీపై వెళ్తున్న సందర్భంగా బుధవారం ఆయన రెంటచింతలలో విలేకరులతో మాట్లాడారు. పల్నాట డీఎస్పీగా తొలి పోస్టింగ్ తనకెంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఇక్కడి ప్రజలు కుళ్ళు, కుతంత్రాలు లేని వారన్నారు. 2020 నవంబరు 17న అప్పటి డీజీపీ గౌతమ్ సవాంగ్ సమక్షంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టినట్లు వివరించారు. 2016లో గ్రూప్-1లో రాష్ట్రస్థాయిలో ఐదో ర్యాంకు సాధించి సీటీవోగా ఉద్యోగంలో చేరానని గుర్తు చేసుకున్నారు. తన తల్లి సుబ్బలక్ష్మి కోరిక మేరకు 2018లో గ్రూప్-1 పరీక్ష రాస్తే రాష్ట్రస్థాయిలో 9వ ర్యాంకు రావడంతో కర్నూల్‌లో శిక్షణ పొంది పల్నాట ఉద్యోగంలో చేరానన్నారు. దాచేపల్లి బ్యాంకు దొంగతనం కేసులో



నిందితులను పట్టుకోవడంతోపాటు రూ. 77 లక్షలు రికవరీ చేశామన్నారు. మాజీ సర్పంచ్ పురంశెట్టి అంకులు హత్య కేసులో నిందితులను వారం రోజుల వ్యవధిలోనే అరెస్ట్ చేశామని డీఎస్పీ ప్రసాద్ చెప్పారు.

# వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

**రెంటచింతల, ఏప్రిల్ 26:**

మండలంలోని పశర్లపాడులో వేంచేసియున్న గోవిందమాంబ సమేత శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారులు గొట్టిముక్కల లక్ష్మీనారాయణ, రాంబాబుల నేతృత్వంలో గణపతిపూజ, పుణ్యాహావచనం పూజాధికాలు జరిపారు. 11 మంది దంపతుల పీటలపై కూర్చొని స్వామి వారి కల్యాణం జరిపించారు. కాగా మే 2వ తేదీన గ్రామ తిరునాళ్లను జరపనున్నారు.

# అనాధ పిల్లల సంక్షేమం కోసమే మిషన్ వాత్సల్య పథకం

**కారంపూడి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** అనాధ పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం మిషన్ వాత్సల్య పథకం ప్రవేశపెట్టిందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటి సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. బుధవారం స్థానిక ఆర్అండ్‌బి బంగ్లాలో విలేకరులతో మాట్లాడుతూ 18సంవత్సరాల వయసు ఉండి తల్లిదండ్రులను కోల్పోయిన వారు మిషన్ వాత్సల్య పథకానికి అర్హులవుతారన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరు కూడా ఈనెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ప్రతి నెలా వారికి ప్రభుత్వం రూ. 4 వేల ఆర్థికసాయం అందిస్తుందన్నారు. అనాధ పిల్లలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని, పథకం దీర్ఘకాలికంగా కొనసాగుతుందని, ప్రతి నెలా 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఐసీడీఎస్, అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. పల్నాడు జిల్లాలో మిషన్ వాత్సల్య పథకంపై ప్రజలకు అవగాహన లేదని, కారంపూడి, దుర్గి, గురజాల, వెల్దుర్తి, రెంటచింతల మండలాల్లో అనాధ పిల్లలు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికి 4426 దరఖాస్తులు మాత్రమే అందినట్లు చెప్పారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో పథకం అమలుపై ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, పీడీ అరుణ, ఐసీడీఎస్ అధికారిణి రుక్సానా, సూపరువైజర్లు పాల్గొన్నారు.

# కొలిక్కిరాని శ్మశానస్థల వివాదం

మా స్థలం మాకు కేటాయించండి

**కారంపూడి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**

వివాదాస్పదంగా మారిన ఎస్సీ మాల సామాజిక వర్గ శ్మశాన స్థలం వివాదం ఇంకా కొలిక్కి రాలేదు. మండల కేంద్రమైన కారంపూడిలోని దాచేపల్లి రహదారిలో ఉన్న సర్వే నంబరు 299బై2బి లోని 1.62 ఎకరాల భూమి పూర్వం నుంచి ఎస్సీ సామాజిక వర్గీయులు శ్మశాన స్థలంగా ఉపయోగించుకుంటున్నారు. స్థలం ఆక్రమణకు గురైందని సామాజిక వర్గానికి చెందిన కాలే రాంబాబు, మర్రి శేషయ్య, కాలే మల్లేశ్వరరావులు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌క స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన ఆక్రమణలు తొలగించి నివేదికను అందించాలని అధికారులు ఆదేశించారు. అయినా ఇప్పటి వరకు శ్మశాన స్థలాన్ని సర్వే చేయలేదని బుధవారం సామాజిక వర్గానికి చెందిన వారు వీఆర్వో కృష్ణ ప్రసాద్‌ను ప్రశ్నించారు. శ్మశాన స్థలానికి సంబంధించి కొందరు నకిలీ పత్రాలను సృష్టించారని, ఆక్రమణలు తొలగించి శ్మశాన స్థలాన్ని కాపాడాలని వారు కోరారు.

# పాలకులకు మా బంజారాల సమస్యలు పట్టవా....?

**వినుకొండ, ఏప్రిల్26, ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వంలో గిరిజనుల సమస్యలు ఆలకించే నాయకులు లేకుండా పోయారని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వినుకొండ పట్టణ అధ్యక్షులు వాకుడావత్ బాబునాయక్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన బోయ, వాల్మీకి, బెంతో, ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ చేసిన తీర్మానానికి వ్యతిరేకంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరామని అయితే ప్రభుత్వం మొండి వైఖరితో నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుండా తమ గిరిజన జాతులకు అన్యాయం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు



ప్రయత్నిస్తున్నా అనుమతి నిరాకరిస్తునా న్నరని ఇది తమపై ప్రభుత్వానికి ఉన్న చిన్న చూపు అన్నారు. ప్రశ్నిస్తున న్న తమ నాయకులను అక్రమ అరెస్టులు, హౌస్ అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. జాతి ప్రయోజనాలు కాపాడేందుకు తామంతా ఒక్కటై ఉధృత ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# న్యాయమూర్తి తౌషిద్ హుస్సేన్‌కు ఘన సన్మానం

**వినుకొండ, ఏప్రిల్26, ప్రభాతవార్త:** స్థానిక జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తి ఏ. తౌషిద్ హుస్సేన్‌ను న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానించారు. న్యాయమూర్తి తౌషిద్ హుస్సేన్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని న్యాయ విభాగంలో



ఆయన సేవలను కొనియాడారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు ఆయన్ను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చాగంటి వీరాంజనేయచౌదరి, కె. హనుమంతరావు, కార్యవర్గ సభ్యులు సీతారామాంజనేయులు, వి.వి రమణారెడ్డి, కాకాని నాగేశ్వరరావు, జాన్ లూకా, ఎం.ఎన్ ప్రసాద్, గంధం వెంకటేశ్వర్లు, ఎలీషాబాబు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# నూజెండ్ల మండల మాలమహానాడు కార్యదర్శిగా గురవయ్య నియామకం

**నూజెండ్ల, ఏప్రిల్26, ప్రభాతవార్త:** నూజెండ్ల మండల మాలమహానాడు కార్యదర్శిగా మండలంలోని రవ్వారం గ్రామానికి చెందిన మాలపాటి గురవయ్య నియమితులయ్యారు. ఈ మేరకు నియోజకవర్గ కమిటీ సభ్యులు గురవయ్యను అభినందించి నియామక పత్రాలు అందజేశారు. మండలంలోని మాలల



సమస్యల పరిష్కారం కోసం పోరాడతామని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోరాటాలకు క్రియాశీలంగా వ్యవహరిస్తామని గురవయ్య అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కీర్తిపాటి వెంకటేశ్వర్లు, నూజెండ్ల, శావల్యాపురం, బొల్లాపల్లి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన

: ఎమ్మెల్యే శంకరరావు

**అచ్చంపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. కోనూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసేందుకు అహర్నిశలు కష్టపడుతున్నామన్నారు. దివంగత సిఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి



తొలుత పూలమాలలు వేసి నివాళులర్పించారు. 150వ రోజుకు కార్యక్రమం చేరడంతో కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తుండటంతో ప్రభుత్వంపై నమ్మకం ప్రజలకు రోజు రోజుకు పెరుగుతుందన్నారు. టిడిపి పాలనలో లంచాలు ఇస్తేనే పథకాలు అందేవని తెలిపారు. నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో సిఎం జగన్ నగదు జమ చేస్తున్నారని తెలిపారు. పారదర్శక పాలన అందుతుందని తెలిపారు. గురువారం మూడవ రోజు కోనూరులో గడపగడపకు కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలియజేశారు.

# శ్రీవీర్ల అంకమ్మతల్లికి ప్రత్యేక పూజలు

**దాచేపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీవీర్ల అంకమ్మతల్లి 23వ కొలుపుల తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి శ్రీవీర్ల అంకమ్మతల్లిని బుధవారం దర్శించుకొన్నారు. ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్సీకి ఘన స్వాగతం పలికారు. దేవాలయంలో



ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. మంగళవారం పాలపళ్ళ విభాగంతో గెలుపొందిన ఎడ్ల జతలకు నగదు బహుమతులు షీల్డు బహుకరించారు. అనంరతం భక్తుల సహయ సహకారంతో ఐదురోజుల పాటు భారీ అన్నదానాన్ని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, దాచేపల్లి నగరపంచాయితీ చైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మసాంబయ్య ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 10వేల మందికి పైగా పాల్గొన్నారు. సాయంత్రం బియ్యం కొలత కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం జతపళ్ళ విభాగంలో ఎడ్ల బలప్రదర్శన బండలాగుడు పోటీలు రసవత్తరంగా నిర్వహించడం జరిగింది.

# పారిశుధ్య నిర్మూళనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

పంచాయతీ అధికారులను ఆదేశించిన జిల్లా పంచాయతీ అధికారి భాస్కరరెడ్డి

**కారంపూడి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** గ్రామాల్లో పారిశుధ్య నిర్మూళనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి భాస్కరరెడ్డి గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాయలంలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. పారిశుధ్యం, తాగునీరు, విద్యుతన బకాయిలకు మాత్రమే ఉపయోగించాలన్నారు. గ్రామాల్లో సంపద సృష్టి కేంద్రాలకు చెత్తాచెదారాన్ని తరలించి సంపదను తయారు చేయాలన్నారు. ఇంటి పన్ను వసూళ్లలో జిల్లాలోనే కారంపూడి ప్రథమ స్థాయంలో ఉందని, 85.89 శాతం పన్నులు వసూలు చేశారన్నారు. చివరిదశలో సత్తెనపల్లి 63.49 శాతం మాత్రమే ఇంటి పన్నులు వసూలు చేశారన్నారు. జిల్లాలో అక్రమ లేఅవుట్లపై త్వరలో



ఉక్కుపాదం మోపుతామన్నారు. కమిటి ద్వారా లేఅవుట్లను పరిశీలించి అనుమతులు లేని లేఅవుట్లపై చర్యలు తీసుకుంటామన్నారు. వైఎస్ఆర్ సుమిత్ర పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూహక్కు, భూరక్ష పథకం ద్వారా భూమిపై శాశ్వత హక్కు దారుడయ్యే అవకాశాన్ని ప్రభుత్వ కల్పించిందన్నారు. ప్రభుత్వం ఈ పథకం ఎడ్లపాడు మండలంలో కొనసాగుతోందని, త్వరలోనే కారంపూడి మండలంలో అమలు చేస్తామని అన్నారు. స్థలంలో ఎవరైతే నివాసముంటున్నారో వారికే సుమిత్ర పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, కార్యదర్శి కసిన్యానాయక్ పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరాకు అంతరాయం

**నరసరావుపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇన్‌ఛార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. మున్సిపల్ గెస్ట్‌హౌస్ ఆవరణలో ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్ నీటి విడుదలకు సంబంధించి వాల్వు పని చేయడం లేదన్నారు. అక్కడ నూతన వాల్వు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. దీని వలన 27వతేదీ ఉదయం, సాయంత్రం, 28వతేదీ ఉదయం మంచినీటి సరఫరా ట్యాంక్ పరిధిలోని ప్రాంతాలకు నిలిచిపోతుందన్నారు. శుక్రవారం యధావిధిగా మంచినీరు ప్రకాష్‌నగర్, షాలేంనగర్, అరండల్‌పేట, రామిరెడ్డి ప్రాంతాలకు సరఫరా అవుతుందని ఇన్‌చార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు తెలిపారు.

**హీరో అఖిల్ అక్కినేని, సురేందర్‌రెడ్డిల క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ఏజెంట్.. ఏప్రిల్ 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమైన సందర్భంగా నిర్మాత అనిల్ సుంకర మీడియాతో మాట్లాడారు.**

**ఈచిత్రం మీ బ్యానర్‌లో ప్రతిష్టాత్మక చిత్రం కదా...ఎక్సయిట్‌మెంట్ ఉందా? ఒత్తిడి ఫీలవుతున్నారా?**

రెండు రకాలుగా ఉంది. నిజాయితీగా చెప్పాలంటే కొంచెంత ఒత్తిడి అయితే ఉంది.. ఫలితం గురించి కాదు.. గత నెల రోజులుగా రాత్రి పగలు యూనిట్ అంతా పనిచేస్తోంది. చాలా పెద్ద సినిమా గంటన్నర సీజీవర్క్ . ప్రతి ఫ్రేం లో సీజీ ఉంటుంది. ఇదంతా ఒత్తిడితో కూడుకున్నదే.

**ఏజెంట్ ఏ విషయంలో బిగ్ మూవీ?**

ఏజెంట్ భారీ స్పాన్ ఉన్న సినిమా సై సినిమా అనగానే అవుట్ డోర్ ఉంటుంది.. అన్నీ పారిన్ లొకేషన్స్... యాక్షన్ సీనన్స, కొరియోగ్రఫీ చేసిన తర్వాత ఎడిటింగ్ చేసిన తర్వాత మార్పులు వస్తే కష్టం. మామూలు ఎంటర్‌టైనర్స , డ్రామా మూవీల్లో చిన్నచిన్న తప్పులు ఉంటే సర్దుకుపోవచ్చు. ఏజెంట్ లాంటి మూవీకి అది కుదరదు.. అందుకే చాలా సమయం తీసుకుంది.



**బడ్జెట్ కూడ మార్కెట్‌కు మించి ఉందని విన్నాం?**

ఇది వరకే చెప్పాను. మార్కెట్ అనేది ఇంకలేదు. కంటెంటే మార్కెట్.. కంటెంట్‌కు పెట్టాల్సిన ఖర్చు పెడితే దాన్ని వెనక్కి తీసుకురావచ్చు.

## 'ఏజెంట్' తర్వాత అఖిల్ స్పాన్ మరోస్థాయిలో ఉంటుంది:

**మీరు స్టార్ట్ చేసినప్పటికీ ఇప్పటికీ మార్కెట్ బాగా పెరిగింది కదా.. ఇది మీకు అడ్వాంటేజ్ అయ్యిందా?**

కచ్చితంగా అడ్వాంటేజ్ . మార్కెట్ పెరుగుతుంది కాబట్టి ఎంత ఒత్తిడి ఉన్నప్పటికీ హిట్ కొడితే మనది మనకి వచ్చేస్తుందనే నమ్మకం ఉంది..

**ఏజెంట్ పాన్‌ఇండియా సబ్జెక్టు కదా.. అటువైపు ఎందుకు ఆలోచించలేదు?**

ఏజెంట్ అందరికీ వచ్చే కంటెంట్ అయితే పాన్‌ఇండియా విడుదలకు కనీసం మూడు నెలలు సమయం ఉండాలి.. మొదట తెలుగుపై ఫోకస్ చేసి సెకండ్ వీక్ నుంచి అటువైపు ప్లాన్‌చేసే ఆలోచన ఉంది. ఇప్పటికే డబ్బింగ్ అంతా పూర్తయింది..

**బడ్జెట్ బిజినెస్ పరంగా ఇపుడు నిర్మాతలు కష్టాలు ఎదుర్కొంటున్నారనే అభిప్రాయం ఉంది కదా?**

నా వరకూ నేను చాలా హ్యాపీ అండీ..సినిమా మొదలుపెట్టినపుడే మేం పెద్ద సవాల్‌ని తీసుకుంటున్నామనే క్లారిటీ ఉంది.. మేం ఒక లక్ష్యంతో వచ్చాం. జేంట్ విడుదలైన తర్వాత అఖిల్ స్పాన్ డిఫరెంట్‌గా ఉంటుంది..

**ఏజెంట్ ఎలా ఉండబోతుంది?**

ఈ సినిమా యాక్షన్ ఫిల్మ్ కథ.. భిన్నంగా ఉంటుంది. ముగ్గురు ఏజెంట్స్ మధ్య జరిగే కథ. ఎమోషన్స్ కూడ బలంగా ఉంటాయి. అఖిల్‌కు బిఫోర్ ఏజెంట్ ఆఫ్టర్ ఏజెంట్‌లా ఉంటుంది. విజువల్స్ చాలా గ్రాండ్‌గా ఉంటాయి. ఆశ్చర్యపరుస్తాయి.. గొప్ప థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చిత్రమిది.

**నిర్మాతగా ఏజెంట్ మీకు ఎలాంటి అనుభవాన్ని ఇచ్చింది?**

ఏజెంట్ డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ చాలా ఒత్తిడిలో విడుదల చేస్తున్న సినిమా ఇది. ఒక డేట్‌ను లాక్ చేసి ఎలాగైనా ఆ డేట్‌లో రావాలని అనుకున్నాం.. ఆ డేట్ కోసం గత నెలరోజులుగా డే అండ్ నైట్ కష్టపడ్డాం..

**భోళాశంకర్ అప్‌డేట్స్ గురించి?**

యాక్షన్ పార్ట్ జరుగుతోంది. ఆగస్టు 11న విడుదల చేస్తున్నాం.

# అందరికీ నచ్చే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

గోపీచంద్, డైరెక్టర్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. డింపుల్ హాయతి హీరోయిన్‌గా నటిస్తోంది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. గోపీచంద్ మాట్లాడుతూ, ఎక్కడా రాజీపడకుండా సినిమాకు కావాల్సిన ప్రతిదీ




మేకర్స్ అందించి గ్రాండ్‌గా నిర్మించారని అన్నారు.. డింపుల్ హాయతి బాగా నటించిందన్నారు.. మిక్కీ జే మేయర్ సంగీతం బాగుందన్నారు.. ఇప్పటికే పాటలకు మంచి స్పందన వచ్చిందన్నారు. మే 5న ఈచిత్రం విడుదల అవుతుందని అన్నారు. అందరికీ తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు శ్రీవాస్ మాట్లాడుతూ, సినిమా అవుట్‌పుట్ చూశాక చాలా నమ్మకగా అన్పించిందన్నారు. ఈచిత్రాన్ని ఇంత గ్రాండ్ స్కిల్‌లో చేయటానికి పూర్తి సహకారం అందించిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్‌గారికి, వివేక్ గారికి కృతజ్ఞతలు అన్నారు. ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎమోషన్స్ అన్నీ అద్భుతంగా కుదిరిన సినిమా అన్నారు.. కార్యక్రమంలో డింపుల్ హాయతి, వివేక్ కూచిభొట్ల, మధు తదితరులు మాట్లాడారు.

# హిలేరియస్‌గా 'సేవ్ ది టైగర్స్'



ప్రియదర్శి, అభినవ్ గోమటం, కృష్ణచైతన్య, పావని , జోర్దార్ సుజాత, దేవయాని ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్‌సిరీస్ 'సేవ్ ది టైగర్స్'.. భార్య భర్త లమధ్య జరిగే భిన్నమైన కథల సమాహారంగా రూపొందిన ఈ సిరీస్‌ను డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ లో ఈనెల 27 నుంచి స్ట్రీమిం గ్ కానుంది.. ఇప్పటికే ఈ సిరీస్ ఆడియెన్స్‌లో ఆసక్తిని పెంచింది. వారి అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. దర్శకుడు తేజ కాకుమాను మాట్లాడుతూ, తాను జీవి తాంతం ప్రదీప్‌గారికి థాంక్స్ అన్నారు. మంచి టీం దొరికిందని, అందరూ చాలా బాగా సహకరించారన్నారు.. అందరూ పూర్తిగాసహకరించటంతో ఈ ఏడాదిలోనే షూటింగ్ పార్ట్‌ను పూర్తిచేయ గలిగామన్నారు. కార్యక్రమంలో సినిమాటోగ్రాఫర్ విశ్వేశ్వర్, సంగీత దర్శకుడు అజయ్, ఎడిటర్ శ్రవణ్, నటుడు చైతన్య కృష్ణ, హీరోయిన్ దేవయాని, రచయితలు విజయ్,కార్తీక్ , నటుడు అభినవ్ గోమటం, నటి పావని, నటి సుజాత,నటుడు ప్రియదర్శి మాట్లాడారు. ఈనెల 27 నుంచి స్ట్రీమింగ్ కానుంది.



న్యూ ఫొటోషూట్: వేదిక

# 'చాంగురే బంగారు రాజా' టీజర్

రవితేజ, యువప్రతిభావంతమైన ఫిల్మ్‌మేకర్స్‌తో కంటెంట్ రిచ్ సినిమాలను తీయటానికి ఆర్టీ టీమ్ వర్క్స్‌ను స్థాపించారు. ఆర్‌టీ టీమ్ వర్క్స్. తాజా ప్రొడక్షన్ చాంగురే బంగారు రాజా.. టీజర్‌ను ఫ్రేమ్‌బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్న రవితేజ లాంచ్ చేశారు.. ఈచిత్రానికి సతీష్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. శ్వేత కాకర్లపూడి , షాలిని నంబు ఈచిత్రానికి క్రియేటివ్




ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. కార్తీక్ రత్నం హీరోగా నటిస్తున్నారు. . ఈచిత్రంలో గోల్డీ నిస్సీ హీరోయిన్‌గా నటిస్తోంది. రవిబాబు, సత్య ఈచిత్రంలో ఇతర ప్రధాన తారాగణం.. రవితేజ లాంచ్ చేసిన ఈసినిమా టీజర్‌లో మూడు పాత్రల చుట్టూ కథ ఆసక్తికరంగా తిరుగుతుంది.. సునీల్ వాయిస్‌లో కుక్కను పరిచయం చేయటంతో టీజర్ ప్రారంభం అవుతుంది.. టీజర్ హిలేయస్ గ్రిప్పింగ్ కథనాలతో క్యూరియాసిటీని పెంచింది.. కృష్ణ సౌరభ్ సంగీతం అందించారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోంది.

**అభిరుచిగల నిర్మాతగా బెక్కెం వేణుగోపాల్ పేరొందారు.. సక్సెస్‌ఫుల్ నిర్మాతగా పేరు తెచ్చుకున్న ఆయన ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. కాగా ఏప్రిల్ 27 (నేడు) ఆయన పుట్టినరోజు సందర్భంగా మీడియాతో మాట్లాడారు..ఆయన మాటల్లోనే..**



## ఇపుడు నిర్మాతలు కథ కంటే కాంబినేషన్‌నే ఎక్కువ నమ్ముతున్నారు

నిర్మాతగా బిజీగా ఉన్నాను. 2006 అక్టోబర్ 12న నిర్మాతగా నా తొలి చిత్రం విడుదలైంది.. మొదటిచిత్రం టాటా బిర్లా మధ్యలో లైలా చిత్రంతోనే తొలి సక్సెస్ అందుకున్నాను.. అక్కడి నుంచి 16 సంవత్సరాలు గడిచిపోయింది.. సినిమా తప్ప వేరే వ్యాపకం లేదు.. బిజినెస్ నాకు లేదు.. సినిమా తర్వాత సినిమా చేస్తూ వచ్చాను. నిర్మాతగా 12 సినిమాలు వేరే బ్యానర్లతో కలిసి 4 సినిమాలు నిర్మించాను.. డబ్బుల గురించి చెప్పను కానీ, అంతకంటే విలువైన అనుభవం సంపాదించాను.. ఇర్మాతగా ప్రతి సినిమాను ఇష్టంగా నిర్మించాను.. అదే నాకు గొప్ప అనుభూతి.. నాకు ఎంతో ఇష్టమైన ఫీల్డ్‌లో ఉన్నాను. సూపర్‌స్టార్ కృష్ణగారి సినిమా చూద్దామని వచ్చిన నేను ఈరోజు నిర్మాతగా ఎదగటం, నాకు ఇష్టమైన సినిమాలోఉండటం ఎంతో ఆనందంగా ఉంది.. గొప్ప సినిమాలు చేయాలన్న తపన ఉంది... ఏది చేయాలన్న కథే కావాలి.. ఆ కథల గురించి అన్వేషణ గురించి నిత్యం అన్వేషిస్తుంటాను.. భారీ బడ్జెట్ చిత్రాలు చేయకపోవటానికి రీజన్ అంటూ ఏమీ లేదు. ఒక కథ తర్వాత ఒకటి చేస్తూ వచ్చాను.. కరోనా సమయంలో రెడీ చేసుకున్న రెండు బిగ్ బ్జెట్ సినిమా కథలు ఉన్నాయి.. వాటి విశేషాలు త్వరలోనే చెబుతాను.. అంతేకాకుండా జనాధరణ కథలతో సినిమాలు నిర్మించటమే నాకు ఇష్టం.. కథ బాగుంటే ఎన్నో అద్భుతాలు జరుగుతాయి.. నన్ను ఆడియెన్స్ ఎపుడూ మోసం చేయలేదు.. నేను ఒకటి రెండు సార్లు నమ్మకాన్ని నేను వమ్ము చేశాను.. భవిష్యత్‌లో మళ్లీ అలా జరగకుండా చూసుకుంటాను.. నిర్మాతగా ఎంతో సంతృప్తిగా ఉన్నాను. ఆడియెన్స్ మన జడ్జిమెంట్‌ను నమ్ముతున్నారు.. వాళ్ల నమ్మకాన్ని కాపాడుకోవాలి అనేది మాత్రమే నామైండ్‌లోఉంది.. దిల్ రాజుగారితో జర్నీ తప్పకుండా చేస్తాను.. మా జర్నీకి దిష్టి తగలకూడదని కోరుకుంటున్నాను. ఆయన సపోర్ట్ నాకు ఎపుడు ఉంటుంది.. ఆయన జడ్జిమెంట్‌పై నాకు నమ్మకం ఉంటుంది.. ప్రస్తుతం సినిమా పరిశ్రమ గురించి చెప్పాలంటే నిర్మాతది ఎపుడూ క్లిష్ట పరిస్థితి.. సినిమా మీద నాలెడ్జ్ ఉన్న వాళ్లు అనుభవం ఉన్న నిర్మాతలు తీసిన సినిమాల్లో సక్సెస్‌రేట్ ఎక్కువ... అనుభవంతో పాటుసినిమా మీద కథ కంటే కాంబినేషన్ నమ్ముకుని ఎక్కువ సినిమాలు చేస్తున్నారు నిర్మాతలు.. దాని వల్ల సినిమా సూపర్ హిట్ అయినా లాభాలు రావటం లేదు.. కాంబినేషన్ నమ్ముకుని పారితోషికాలు పెంచేయటం వల్ల సినిమాల బడ్జెట్ కూడ ఊహించని స్థాయికి చేరుకుంటుంది.. చనిపోయేంత వరకు మంచి సినిమాలు తీస్తూనే ఉండాలనేది నా లక్ష్యం..

# కమర్షియల్ మూవీగా 'అరంగేట్రం'

రోషన్.ముస్తఫా అస్కరి, శ్రీనివాస్ , అనిరుధ్, పూజ, లయ, ఇందు, సాయిశ్రీ, శ్రీవల్లి, కీర్తన, సత్తిపండు , కోటేష్ మానవ తదితరులు నటిస్తున్న చిత్రం అరంగేట్రం... మహి మీడియా వర్క్స్ బ్యానర్‌పై శ్రీనివాస్ ప్రభవ్ దర్శకత్వంలో మహేశ్వరి కె.ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మే 5న ఈచిత్రం రిలీజ్ కాబోతోంది. ఈమూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను బుధవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు.. దర్శకుడు శ్రీనివాస్ ప్రభవ్ మాట్లాడుతూ, మా ఈచిత్రం పక్కా కమర్షియల్ మూవీ అన్నారు. అయితే సైకో బేస్డ్ కాన్సెప్ట్‌తో సాగుతుందన్నారు. మంచి ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్, మంచి లవ్‌స్టోరీ ఉంటుందన్నారు.. వీటిని లింక్ చేసేలా క్రైమ్ ఎలిమెంట్ కూడ ఉంటుందన్నారు. పాటలు,ఫైట్స్, కామెడీ అన్నీ ఉంటాయన్నారు. ఆరుగురు అమ్మాయిలు, ముగ్గరు






అబ్బాయిల మధ్య ప్రధానంగా సాగేసినిమా అన్నారు. ఇందులో అనుకోకుండా నేను నటించాల్సి వచ్చిందన్నారు. నిర్మాత మహేశ్వరి కె మాట్లాడుతూ, మా చిత్రం చాలా బాగా వచ్చిందన్నారు. మే 5న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామ్నారు. తప్పకుండా అందరినీ నచ్చుతుందని అన్నారు. సంగీత దర్శకుడు గిడియన్ కట్టా, ముస్తఫా, అనిరుధ్,రోషన్ తదితరులు మాట్లాడారు.

# విశ్వక్ సేన్ హీరోగా విఎస్11

విశ్వక్‌సేన్ ప్రధానపాత్రలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రం విఎస్ 11( వర్కింగ్ టైటిల్) పూజా కార్యక్రామలతో బుధవారం ఉదయం ప్రారంభమైంది.. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి ప్రతిభావంతుడైన కృష్ణ చైతన్య రచన, దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రానికి సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.. ప్రముఖ నిర్మాతలు దిల్‌రాజు,



బోయనపల్లి వెంకట్, సుధాకర్ చెరుకూరి, రామ్ ఆచంట, గోపీ ఆచంట,సాహు గారపాటి, హరీష్ పెద్ది, దర్శకులు వంశీ అట్లూరి, మల్లిక్ రామ్, శ్రీకాంత్ ఎస్.రెడ్డి, కళ్యాణ్ శంకర్ వంటి పలువురు సినీ ప్రముఖులు పాల్గొని యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.. యువ సంచలనం విశ్వక్‌సేన్ తన అద్భుతమైన కథల ఎంపికతో ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు. ఈసారి కూడ ఆయన మరో విభిన్న జానర్‌లో అద్భుతమైన కథతో వస్తున్నారు. ఈ కథ పట్ల, అందులోని ఆయన పాత్ర పట్ల విశ్వక్‌సేన్ ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. 90వ దశకంలో రాజమండ్రి పరిసరాల నేపథ్యంలోజరిగిన కథతో రూపొందుతున్న విఎస్11 కోసం చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. ఈచిత్రానికి యువన్‌శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. చిత్రం ప్రారంభం సందర్భంగా నిర్మాత సుధాకర్ చెరుకూరి కెమెరా స్విచ్చాన్ చేశారు.. నిర్మాత దిల్ రాజు తొలిక్లాప్ ఇచ్చారు. మొదటి సన్నివేశానికి నిర్మాత వెంకట్ బోయనపల్లి దర్శకత్వం వహించారు. దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత రామ్ ఆచంట చేతులమీదుగా స్క్రిప్టును యూనిట్‌కు అందించారు. మే నుంచి ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.. మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు'

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో సుహాస్ హీరోగా తెరకెక్కుతున్న 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' ఆడియో రైట్స్‌ను సోనీ మ్యూజిక్ సొంతం చేసుకుంది.. ప్రముఖ నిర్మాత బన్నీవాసు , దర్శకుడు వెంకటేష్ మహా ఈచిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు.. షార్ట్ ఫిల్మ్స్‌తో కెరీర్ మొదలు కలర్‌ఫొటో సినిమాతో సాలిడ్ హిట్ అందుకున్న సుహాస్.. కేవలం యూత్‌కు నచ్చే కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలు మాత్రమే కాకుండా రీసెంట్‌గా రైటర్ పద్మభూషణ్ వంటి సినిమా చేసి ఫ్యామిలీ ఆడియెన్స్‌కూడ దగ్గరయ్యారు సుహాస్... ప్రస్తుతం సుహాస్




హీరోగా చేస్తున్న అంబాజీపేట... మూవీ ఇపుడు షూటింగ్ పనులను పూర్తిచేసుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది.. జీఏ2 పిక్చర్స్, దీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్, వెంకటేష్ మహా నిర్మాణంలో దుష్యంత్ కటికనేనిని దర్శకుడిగా పరిచయం చేస్తూ ధీరజ్ మొగిలినేని ఈ సినిమాను నిర్మించారు.. ఈచిత్రంలో మ్యారేజ్ బ్యాండ్‌లో పనిచేసే మల్లి అనే కుర్రడిగా సుహాస్ ఈసినిమాలో నటిస్తున్నారు.. తాజాగా యూనిట్ ఈచిత్రం ఫస్టలుక్‌ను విడుదల చేసింది.. మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'మదర్ థెరిసా అండ్ మీ'



మదర్ దెరిసా అండ్ మీ.. అనే శక్తివంతమైన ఈ కథ.. ఆశ, కరుణ, ప్రేమలతో సమ్మిళితమైన ముగ్గురు అసాధారణ మహిళల జీవితం మదర్ థెరిసా అండ్ మీ. సినిమా మంచి మేకర్స్ ఫస్టలుక్‌ను విడుదల చేశారు.. ఈచిత్రం పోస్టర్‌ను విడుదలైన అతి తక్కువ సమయంలో సోషల్‌మీడియాలో సంచలనంగా మారి, సినిమా ప్రేమికులను ఈ పోస్టర్ ఆకట్టుకుంటోంది.. ముఖ్యంగా ఈ చిత్రం భారత దేశంలో పేదలు, రోగులు అలాగే అనారోగ్యంతో మరణానికి దగ్గరైన వారికి మదర్‌థెరిసా 1940 కాలంలో అందించిన సేవల నేపథ్యంలో తెరకెక్కించబడింది.. ఆ సమయంలో మదర్‌థెరిసా ఏ విధంగా సాయపడింది... ఆ సమయంలో ఆమె ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంది.. వీటితోపాటు ఆమె గురించి కొన్ని ప్రధాన ప్రశ్నలను, అలాగే భారత సంతతికి తెలిసిన బ్రిటీషు మహిళ కవిత కథను కూడ ఈచిత్రంలో ఆవిష్కరించారు. ఈచిత్రం మొదట ఇంగ్లీషు, హిందీలో విడుదలై తర్వాత స్పానిష్‌లో డబ్ చేస్తున్నట్టు తెలుస్తోంది. దర్శకుడు కమల్ ముసలే ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈసినిమాను తెరకెక్కించారు.. బనితా సంధు, ముఖ్య తారాగణంగా నటించింది. ఈమె పంజాబీ సంతతికి చెందిన బ్రిటీషు నటి, ఈ సందర్భంగా తన పాత్ర గురంచి మాట్లాడుతూ, నిజజీవితంలో కవిత పాత్రకు నాకు చాలా దగ్గర పోలికలు ఉన్నాయని, కవిత తనలో తాను వెతుక్కునే అమ్మాయి అన్నారు మేం రిహార్సల్స్‌లో కూడ చాలా కష్టపడ్డామని తెలిపారు. కాగా మదర్ థెరిసా పాత్రలో జీవించిన నటి జాక్వెలిన్ ఫిట్షి.. కోర్నాజ్‌కు నటనలో దాదాపు 30ఏళ్ల అనుభవం ఉంది.. ఈచిత్రం క్రౌడ్ ఫండింగ్ ద్వారా విరాళల ద్వారా తెరకెక్కించటం జరిగిందని, విడుదల తర్వాత ఈచిత్రానికి వచ్చే లాభాలను అనాధాశ్రమాలకు, ఆరోగ్యం, విద్య వంటి సంక్షేమ శాఖలకు అందజేయనున్నట్టు తెలిపారు. సినీ పోలీస్, పెన్ మరుధర్ ఈచిత్రాన్ని దేశ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు. మదర్ థెరిసా అండ్ మీ చిత్రం మే 5న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# బ్రిటన్ ప్రజలు పేదవారంటున్న ప్రముఖ ఆర్థిక వేత్త

## వాస్తవ వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచన



**లండన్, ఏప్రిల్ 26:** బ్రిటన్ వాసులు పేదవారేంటి? అది అభివృద్ధి చెందిన దేశం కదా? అన్న సందేహాలు రావచ్చు. బ్రిటన్‌లో ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు నేపథ్యంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌కు చెందిన ప్రముఖ ఆర్థికవేత్త హ్యూ పిల్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. యూకెవాసులు తాము పేదవారమన్న విషయాన్ని అంగీకరించాలని, లేదంటే ధరల పెరుగదల ఆగదని ఆయన హెచ్చరించారు. అయితే తాము పేదలమని అంగీకరించేందుకు ప్రజలు ఇష్టపడరు అని ఆయన అన్నారు. బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. 2 శాతం పరిధిలో కట్టడి చేయాలన్నది బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ లక్ష్యం. కానీ మార్చి నెలకు ద్రవ్యోల్బణం 10.1 శాతంగా నమోదైంది. పెరుగుతున్న ధరలను కట్టడి చేయడానికి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ రేట్లను పెంచు తోంది. ధరలకు బ్రే క్ వ డ క పోతే ఇక ముందు పెంచాల్సి వస్తుంది. ఈ తరుణంలో పెరిగిపోతున్న ధరలు, వేతనాలు పెంచాలనే డిమాండ్ల నేపథ్యంలో పిల్ ఇలా వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ధరల పెరుగుదలతో వినియోగం తగ్గి, అలా అయినా ద్రవ్యోల్బణం దిగొస్తుందని అంచనా. ప్రజల వినియోగాన్ని తగ్గించడంపై అక్కడ సెంట్రల్ బ్యాంక్ దృష్టి పెట్టింది. అయినా అక్కడ రేట్లు పెరుగుతూనే ఉన్నాయి. బ్రిటన్‌లో ప్రజలు తాము అధ్వాన పరిస్థితుల్లో ఉన్నామన అంగీకరించాలి. తమ వాస్తవ వినియోగ శక్తితో ధరలను పెంచడాన్ని ఆపివేయాలి అని పిల్ సూచించారు.

# అత్యంత సంక్లిష్ట సమయాల్లోను భారత్ సాహస నిర్ణయాలు

## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

**సోమ్‌నాథ్, ఏప్రిల్ 26:** అత్యంత సంక్లిష్టపరిస్థితుల్లో కూడా భారత్ సాహసోపేతనిర్ణయాలు తీసుకుని అన్ని క్లిష్ట సమయాలను అధిగమించ గలిగిందని వ్యతిరేక శక్తు లు ఒపక్క హెచ్చరిస్తున్నా అన్ని అడ్డంకులను అధిగ మిస్తూ ముందుకు పోతున్నదని ప్రధాని మోడీ అన్నారు. 2047 నాటికి అత్యంత అభి వృద్ధి చెందిన దేశంగా రూపు దాల్చేందుకు భారత్‌కు అన్ని శక్తులు ఉన్నాయని మోడీ చెప్పారు. సౌరాష్ట్ర తమి ళ్ సంగమ్ ముగింపు వేడుకలో వర్చువల్‌గా మోడీ ప్రసంగించారు. విభిన్న సంస్కృతులుతో మేళవించిన దేశంగా భారత్ ఇప్పటికీ కొనసాగుతుందని, అన్ని మతాలు భాషలతో సంబందాలను పటిష్టంచేసుకుంటుందని అన్నారు. సౌరాష్ట్ర తమిళ్ సంగమమ్ ఈసందర్భంగాప్రధాని ఏక్ భారత్ శ్రేష్‌భారత్ కార్యాచరణను ముందుకు తీసుకు వెళతామని ప్రకటించారు. గుజరాత్; తమిళనాడుల మధ్య మరింత సాంస్కృతిక స్నేహసంబంధాలను మరింత పెంపొందించేదిశగా పనిచేస్తామని వెల్ల డించారు. అభివృద్ధిచెందిన దేశంగా 2047 నాటికి రూపుదిద్దే లక్ష్యంతోపనిచేస్తున్నామని ఈ లక్ష్యసాధనలో ఎవరు ఎన్ని అపోహలు సృష్టించినా ముందుకు వెళతామని చెప్పారు. తమిళనాడు, సౌరాష్ట్ర సోదర



ప్రధాని నరేంద్రమోడీ

స్నేహ సంబంధాలు ఆదిశగా మరింత ముందుకు తీసుకువెళతాయని అన్నారు. విభిన్న సంస్కృతుల మేళ వింపును మనం ముందుకు తీసుకెళుతున్నామని విభిన్న భాషలు, సంస్కృతుల మేళవింపుతో సంఘటితంగా ముందుకు పోవాలని ఆయన పిలుపునిచ్చారు. 75 ఏళ్ల స్వాతంత్ర వేడుకలు జరుపుకుంటున్న భారత్ లో సంస్కృతి, వారసత్వ సాంప్రదాయాలు సుస్థి రంగా ఉన్నాయన్నారు. బానిస మనస్తత్వంనుంచి దేశ ప్రజలకు విముక్తి లభిస్తోందని అన్నారు. సౌరాష్ట్ర తమిళ్‌సంగమమంతో లక్షలాది స్వాతంత్ర్య సమరయోధుల కలల సాకారం అవుతున్నాయని, ఏక్ భారత్ శ్రేష్ఠభారత్‌ఆవిర్భావానికి ప్రాణత్యాగాలుచేసిన మహనీయుల కలలు సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గుజరాత్, తమిళనాడులో అనేక అంశాల్లో సారూప్యత ఉందని అన్న మోడీ విదేశీయుల దండయాత్రలో సౌరాష్ట్రనుంచి తమిళనాడుకు వలస పోయిన చరిత్ర కొంతవరకే పరిమితమని అన్నారు. అంతకు ముందు నుంచి కూడా రెండురాష్ట్రాలమధ్య విడదీయరాని బంధం ఉందన్నారు. పవిత్ర సోమ్ నాథ్‌పై విదేశీయుల దండయాత్ర జరిగినపుడు సౌరాష్ట్ర ప్రజలు తమిళనాడుకు పరారయ్యారని, వారి విశ్వాసాలు, గుర్తింపు పరిరక్షించుకున్నారన్నారు.

తమిళనాడు ప్రజలు వారిని హృదయపూర్వకంగా ఆహ్వానించారని, అన్ని వసతులు కల్పించి కొత్త జీవితాలకు నాందిని పలి కారన్నారు. ఏక్‌భారత్‌శ్రేష్ఠభారత్‌కు అంతకంటే ఉదా హరణ ఏముంటుందన్నారు. తమిళ సాధువుంగడువు తిరువల్లువార్‌ను ఉటంకిస్తూ సాంస్కృతిక విభేదాలకు తావులేకుండా సామరస్య వాతా వరణం పెంపొందించేందుకు పరస్పరం కృషిచేయాల్సి న అవసరం ఎంతో ఉంద న్నారు. మీరంతా తమిళసంస్కృతిని ఆమో దించారని అదేసమయంలో సౌరాష్ట్రప్రాంత అభి రుచులు, భాష, సాంప్రదాయాలను మరువరాదన్నారు.

# ట్రిపుల్ తలాక్ చట్టానికి మరింత కఠిన నిబంధనలు జోడింపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** సుప్రీంకోర్టు న2017లో ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా చట్టం అమలవుతున్నా ఇప్పటికీ దేశంలో విభిన్న ప్రాంతాల్లో ట్రిపుల్ తలాక్‌అమలుచేస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, దీనివల్ల ఇపుడు ముస్లిం మహిళల హక్కులు, వివాహ చట్టం 2019కి కొంతమేర మరింత కఠిన సవరణలు తీసుకురావాలని సూచిస్తూ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ దాఖలుచేసింది. యీ చట్టం అమలుకు వచ్చిప్పటికీ ట్రిపుల్ తలాక్ ఇప్పటికీ కొన్ని చోట్లఅమలవుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, అక్రమ వివాహాలు, చట్టబద్ధత లేని వివాహాలను తగ్గిం చాల్సి న అవసరం ఎంతైనా ఉందని, దీనివలన ముస్లిం మహిళలకు రక్షణ లభిస్తుందని కేంద్రం సుప్రీంకు అఫిడవిట్ దాఖలుచేసింది. షాయరాభానోకేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి అఃలభారత ముస్లిం పర్సనల్ లాబోర్డు కూడా కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలుచేసిందని, దానిపై విడాకులకు కొన్ని మార్గదర్శకాలు పాటించాలన్న తీర్పు కూడా వచ్చిందన్నారు. ముస్లిం భర్తలు ట్రిపుల్ తలాక్‌ను అమలుచేయకూడదని సూచించిందని కేంద్రం స్పష్టంచేసింది. తలాక్ ఇ బిద్దత్‌ను చదువుకున్నవారు, ఉన్నత విద్యావంతులు కూడా వినియోగించి భార్యలకు విడాకులు ఇస్తున్నారని, ఇప్పటికే అనేక ప్రసారమాధ్యమాల్లో వస్తున్నట్లు కూడా కేంద్రం స్పష్టం చేసింది. చట్టంలో కఠిన నిబంధనలు లేక పోవడం వల్లనే పోలీసులు కూడా చర్యలుచేపట్టేందుకు నిస్స హాయులుగా ఉన్నారని ఈనేపథ్యంలోనే వివాహిత ముస్లిం మహిళలకు భద్రత కోసం 2019లో ఈ చట్టం తెచామన్నారు. లింగ వివక్షనిర్మూలన, లింగసమానత్వం దిశగా వివాహిత ముస్లిం మహిళలు కూడా తమ ప్రాథమిక హక్కులు పొందేందుకు వీలుగా ఈచట్టం అమలుకు తెచ్చినట్లు తెలిపింది. ఈచట్టం రాజ్యాంగ వ్యతిరేకమని, రాజ్యాంగంలోని 14,15,21, 25 అధికరణాలను ఉల్లంఘించిందని అందువల్ల ఈ చట్టం రద్దుచేయాలని కోరుతూ లెక్కలేనన్ని పిటిషన్లు సుప్రీంలో దాఖలయిన నేపథ్యంలో కేంద్రం తన అఫిడవిట్‌లో వివరాలను అందించింది. సుప్రీంకోర్టు షాయిరాబానో కేసులో మెజార్టీ నిర్ణయాలమేరకరు ట్రిపల్ తలాక్‌ను పక్కనపెట్టాలని తీర్పుచెప్పింది. ముస్లిం భర్తలు తమ భార్యలకు విడాకులు చట్టబద్ధంగా తీసుకోవాలని, సుప్రీం ఆదేశించింది. దీనితో ఒక బిల్లును పార్లమెంటులోప్రవేశపెట్టి ఆమోదింపచేసారు. అనంతరం 2019లో ముస్లిమ్ మహిళల హక్కులు, వివాహభద్రత చట్టం అమలుకు తెచ్చినట్లు కేంద్రం తన వాదనలు వినిపించింది.

సుప్రీంకోర్టుకు కేంద్రం అఫిడవిట్

ట్రిపుల్ తలాక్‌చట్టం చెల్లదన్న పిటిషన్లలో ఎంతమాత్రంవాస్తవాలు లేవని కేంద్రం తన వాదనను వినిపిస్తూ ఈ చట్టం అమలు అయినా కూడా దేశంలో ఇప్పటికీ కొన్నిప్రాంతాల్లో ట్రిపుల్‌తలాక్ అమలుచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కూడ సుప్రీంకు వివరించింది.



# ప్రచారానికి చిన్నబ్రేక్ రెస్టారెంట్‌లో దోసెలు వేసిన ప్రియాంక

**మైసూరు, ఏప్రిల్ 26:** కర్ణాటక ఎన్నికల ప్రచారంలో బిజీగా గడుపుతున్న ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తన ప్రచారానికి చిన్న బ్రేక్ ఇచ్చి రెస్టారెంట్‌లో దోశ తీసుకున్నారు. అంతేకాకుండా రెస్టారెంట్‌ప్రతినిధులను అడిగి దోశ తయారీ వివరాలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ డికె శివకుమార్, పార్టీప్రధాన కార్యదర్శి కర్ణాటక ఇన్‌ఛార్జి రణదీప్ సింగ్ సూర్జేవాలా మరికొందరుసీనియర్లతోకలిసి మైసూరులోని అత్యంత ప్రాచీన హోటల్ మైలారి హోటల్‌కు ఉపాహారం సేవించేందుకు వెళ్లారు. ఇడ్లీ, దోశ తిన్న తర్వాత ప్రియాంక దోశ తయారీ వివరాలు తెలుసుకునేందుకు ఆసక్తిచూపించారు. రెస్టారెంట్ యజమాని అందుకు వెంటనే అంగీకరించి కిచెన్‌లోకి ఆమెను తీసుకుని వెళ్లారు. దోసె బాణలిలో ఉన్న పిండిని ప్రియాంక పొయ్యిమీద ఉన్న తవ్వాపై వేసి దోసెలు తయారుచేసారు. అయితే నాలుగు దోసెలు వేస్తే వాటిలో రెండు మాడిపోయాయి. సకాలంలో తీయకపోవడం వల్లనే ఇలా జరిగిందని, రెండుదోసెలు ఎంతో మంచిగా వచ్చాయని రెస్టారెంట్ నిర్వాహకులు తెలిపారు. ప్రియాంక ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమాని, ఆతని కుటుంబంతో సెల్ఫీ దిగారు. దోసె తయారీలో తనకు మెళకువలు నేర్పినందుకు ఆమె వారికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రధాని మోడీకి, రాహుల్‌కి పోలికా: యెడియూరప్ప



**బెంగళూరు, ఏప్రిల్ 26:** లింగాయత్ సిఎం అవినీతిపరుడు అని ఆరోపణలు చేసిన మాజీ సిఎం సిద్ధరామయ్య లింగాయత్ కులం మొత్తాన్ని అవమా నించారని మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడియూరప్ప మండిపడ్డారు. కర్ణాటక గురించి రాహుల గాంధీకి ఏమీ తెలుసు? ఎన్నికల సమ యంలో యువరాజు అలా వచ్చి ఇలా వెళ్లిపోతున్నాడని యడియూరప్ప ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీకి ఏమైనా పోలిక ఉందా, ఇద్దరి మధ్య నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని, మోడీ ముందు రాహుల్ గాంధీ ఏమాత్రం పనికిరారని, ఈ విషయమ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తు పెట్టుకోవాలని కర్ణాటక మాజీ సిఎం బిఎస్ యడియూరప్ప సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో ముస్లింల రిజర్వేషన్ల రద్దును మొదట తాను స్వాగతించానని, అయితే ముస్లిం రిజర్వేషన్ల విషయంలో కోర్టు ఎలాంటి తీర్పు ఇచ్చినా తాము గౌరవిస్తామని యడియూరప్ప అన్నారు. కర్ణాటకలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 140 స్థానాల్లో విజయం సాధించి మరోసారి మేమే అధికారంలోకి వస్తామని మాజీ సిఎం యడియూరప్ప ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో మేమే అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని, వారి కలలు నెలవేరయని మాజీ సిఎం బిఎస్ యడియూరప్ప వ్యంగంగా అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి రోజు వరకు తాను ఎన్నికల ప్రచారం చేస్తానని, 70 అసెంబ్లీ నియోజక వర్గాల్లో తాను రోడ్ షోలు, బహిరంగ సభల్లో పాల్గొంటానని యడియూరప్ప వివరించారు. కాంగ్రెస్‌లో వర్గ పోరు మొదలైయిందని, మాజీ సిఎం సిద్ధరామయ్య ఓ దిక్కు, కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ మరో దిక్కు వెళుతున్నారని యడియూరప్ప ఆరోపించారు. 2013 నుంచి 2018 మధ్య కాలంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నీటి పారుదల శాఖలో భారీ అవినీతికి పాల్పడిందని, బిడిఎ స్కామ్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం పరుపులు, దిండ్లు కొనుగోలు చేయడానికి భారీ మొత్తంలో లంచాలు తీసుకుందని, ఆ మధ్యకాలంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 100కు 100శాతం అవినీతికి పాల్పడిందని కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడియూరప్ప విరుచుకుపడ్డారు.

# బోర్నవిటాకు బాలల హక్కుల పరిరక్షణ సంస్థ షాక్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** జాతీయ స్థాయిలో పనిచేస్తున్న బాల లహక్కుల పరిరక్షణ సంస్థ పౌష్టికాహార డ్రింక్‌గా పేర్కొంటున్న బోర్నవిటాపై తప్పుడు ప్రచారం విరమించలని ఆదేశించింది. మాండలెజ్ ఇండియా కంపెనీ ఆధ్వర్యంలో వస్తున్న బోర్నవిటాకు ప్రస్తుతం ప్రచారంచేస్తున్న అన్ని వ్యాపార ప్రకట నలు తప్పు దారి పట్టించేవిగా ఉన్నా యని, పాకేజింగ్, లేబుల్స్ మొత్తం అ న్నింటినీ ఉప సం హరిం చాలని ఎన్‌సి పిసి ఆర్ ఆదేశిం చింది.




బోర్నవిటాలో చక్కెరశాతం ఎక్కువ ఉందని హక్కుల కార్య కర్తలు ఫిర్యాదులతో బాలల హక్కులపరిరక్షణ సంస్థ వెంటనే రంగంలోకి దిగి మాండలెజ్ కంపనీకి షోకాజ్‌నోటీసులు జారీచేసింది. రేవంత్ హిమత్‌సింగ్కా అన్ని ప్లాట్‌ఫామ్‌లపైనుంచి ఈ విడియోను తొలగించారు. మాండెలెజ్ కంపెనీ లీగల్‌నోటీసు జారీచేయడంతో ఈ హక్కుల కార్యకర్త విడియోను తొలగించారు. అప్పటికే 12 మిలియన్లమందికిపైగా ఈ విడియోను చూసారు. బోర్నవిటా తనంతతానుగానే ఆరోగ్యడ్రింక్‌గా ప్రచారంచేస్తోందని అయితే ఈ ఉత్పత్తిలో అధిక చక్కెర ఉన్నట్లు ఫిర్యాదులు వచ్చాయని దీనివల్ల చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావంచూపిస్తుందని చెప్పారు. మీ ఉత్పత్తి ప్రచారం, లేబుల్, ప్యాకేజింగ్; డిస్‌ప్లే, వ్యాపారప్రకటనలు అన్నీ కూడా ప్రజలను తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని ఎన్‌సిపిసిఆర్ వెల్లడించింది. వెంటనే ఇలాంటి ప్రకటనలన్నింటినీ ఉపసంహరించు కోవాలని లేనిపక్షంలో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కూడా బాలల హక్కులపరిరక్షణ సంస్థ స్పష్టంచేసింది. అయితే ఈ వైరల్ అయిన విడియోలపై బోర్నవిటా ఇప్పటికే స్పందించింది. తాము ఏడు దశాబ్దాలుగా ఈ ఉత్పత్తిని మార్కెట్ చేస్తున్నామని, వినియోగదారుల నమ్మకం, విశ్వా సాన్ని చూరగొన్నట్లు తెలిపారు. పౌష్టికాహార నిపుణుల బృందం ఆధ్వర్యంలో అన్నింటినీ పరిశీ లించిన తర్వాతమాత్రమే తాము ఉత్పత్తికి విడు దల చేస్తామని అన్నారు. అలాగే ఆహార ఉత్పత్తుల శాస్త్రవేత్తల తనిఖీలుకూడా తప్పని సరిగా ఉంటాయన్నారు.

# భారత సంతతి తంగరాజును ఉరితీసిన సింగపూర్



**సింగపూర్, ఏప్రిల్ 26:** భారత సంతతికి చెందిన వ్యక్తి తంగరాజు సుప్పయ్య (46)ను సింగపూర్ అధికారులు ఉరి తీశారు. కాగా తంగరాజు సింగపూర్‌కు కేజీ గంజాయిని అక్రమంగా తరలించారనే కేసులో దోషిగా తేలిన విషయం విదితమే. ఈ క్రమంలో కోర్టు ఉరిశిక్ష విధించింది. దీంతో ఉరిశిక్షను అధికారులు అమలు చేశారు. వివరాల్లో వెళితే, సింగపూర్‌కు కిలోకిపైగా గంజాయిని రవాణా చేసేందుకు తంగరాజు ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల్లో తంగరాజు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. దీంతో తంగరాజుకు అక్టోబరు 9, 2018లో న్యాయస్థానం ఉరిశిక్ష విధించింది. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున చాంగి జైలులో తంగరాజు సుప్పయ్యను ఉరి తీసినట్లు ఆయనకుటుంబ సభ్యులు తెలిపారు. కాగా ఆయనకు క్షమాభిక్ష పెట్టాలని కోరుతూ సుప్పయ్య కుటుంబసభ్యులు, ఐక్యరాజ్య సమితి యాక్టివిస్టులు విజ్ఞప్తులు చేసినప్పటికీ సింగపూర్ అధికార యంత్రాంగం ఉరి శిక్షను అమలు చేసింది. ఇదిలా ఉండగా, తంగరాజు సుప్పయ్య కుటుంబ సభ్యులు, యాక్టివిస్టులు ఆయనకు క్షమాభిక్ష పెట్టాలని కోరుతూ సింగపూర్ అధ్యక్షుడు హలిమా యాకోబ్‌కు చివరి నిమిషంలో లేఖ రాశారు. అయినప్పటికీ ఉరి శిక్షను అమలు చేయడం విశేషం. అయితే తంగరాజు నేరం చేయలేదనే బలమైన ఆధారాలు లేకపోవడంతో ఈ కేసులో దోషిగా తేలాడు. ఆయనకు విచారణ సమయంలో కూడా పరిమితంగా లీగల్ మద్దతు లభించిందని యాక్టివిస్టులు చెబుతున్నారు. మరోవైపు తంగరాజు ఉరిశిక్షపై ఆయన కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత వారం తంగరాజు ఉరిశిక్షకు సంబంధించిన నోటీసు వచ్చిన తర్వాత ఛాంగి జైలులో గ్లాస్ కిటికీ మధ్యలో నుంచి తాము సుప్పయ్యను చూసేందుకు ప్రయత్నించామని తెలిపారు. ఈ రోజు వస్తుందని తంగరాజు మానసికంగా సిద్ధమై ఉన్నారని, అన్యాయం జరిగిందని ఆయన భావిస్తున్నారని చెప్పారు. కాగా సింగపూర్‌లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా కఠినమైన చట్టాలున్నాయి. సమాజాన్ని సంరక్షించాల్సి న బాధ్యత తమపై ఉందని సింగపూర్ చెబుతోంది. అందుకు ఇలాంటి చట్టాలు అవసరమని స్పష్టంచేసింది. ఈ క్రమంలోనే మాదక ద్రవ్యాలు సరఫరా చేసిన వారికి కఠిన శిక్షలను అమలు చేస్తున్నట్లు అక్కడి అధికారులు చెబుతున్నారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బాంబు బెదిరింపు మెయిల్‌తో ఉలిక్కిపడింది. పాఠశాల ఆవరణలో బాంబులు ఉన్నాయని పేర్కొంటూ ఇ-మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఢిల్లీ పోలీసులు ఆ పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. అయితే అలాంటిదేమీ కనుగొనలేదని పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు ఢిల్లీలోని మధుర రోడ్‌లో ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చినట్లు తెలిపారు. బుధవారం పాఠశాల అధికారుల నుంచి ఈ విషయమై తమకు ఫోన్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. దీంతో తాము హుటాహుటినా సంఘటనా స్థలికి చేరుకుని పాఠశాలను వెంటనే ఖాళీ చేయించామని చెప్పారు. ప్రస్తుతానికి ఎలాంటి పేలుడు పదార్థాలు కనుగొనలేదన్నారు. ఈ నెల ప్రారంభంలో ఢిల్లీలోని సాదిక్‌నగర్‌లో ది ఇండియన్ స్కూల్‌కి ఇ-మెయిల్ ద్వారా వచ్చిన బాంబు బెదిరింపు మరువక ముందే అలాంటి ఘటనే మరొకటి చోటు చేసుకోవడం విశేషం. అయితే ఆ ఘటనలో బాంబు స్క్వాడ్, ఇతర ఏజెన్సీలు తనిఖీలు చేపట్టగా, అలాంటివేమీ కనిపించలేదు.

# సముద్రగర్భంలో 900 అడుగుల లోతైన భారీ బిలం

## ప్రపంచంలోనే రెండో అతిపెద్దది



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** మెక్సికో సముద్రగర్భంలో 900 అడుగుల లోతైన భారీ బిలాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇది ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బిలమని తెలిపారు. దీనిని మెక్సికోలోని యుకాటన్ ద్వీపకల్పం తీరంలో చేటుమల్ బేలో కనుగొన్నారు. ఇది సుమారు 900 అడుగుల లోతు 1,47,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందని తెలిపారు. దీనికి టామ్ జా అని పేరు పెట్టారు. టామ్ జా అంటే మయన భాషలో లోతైన నీరు అని అర్థం. వాస్తవానికి ఈ భారీ బిలాన్ని 2021లో కనుగొన్నారు. ఈ విషయాన్ని ఫ్రాంటియర్ ఇన్ మెరైన్ సైన్స్ అనే సైంటిఫిక్ జర్నల్ ఇటీవలే ప్రచురించింది. దక్షిణ చైనా సముద్రంలో కనుగొన్న డ్రాగన్ బిలం ప్రపంచంలోనే అతి పెద్దది. దీని తర్వాతి స్థానం టామ్ జా ఆక్రమించింది. ఈ బిలాల్లో ఆక్సిజన్ శాతం చాలా తక్కువగా ఉంటుంది. సూర్య కిరణాలు ఉపరితలం వరకే ప్రసరిస్తాయి. దీని అడుగుభాగంలో సున్నపురాయి నిక్షేపాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. బిలాల్లోని ప్రత్యేక పరిస్థితులు శిలాజాలను సంరక్షించడానికి తగిన వాతావరణాన్ని సృష్టిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. దీర్ఘకాలంగా అంతరించిపోయిన జాతులను గుర్తించడంలో ఇవి సహాయపడతాయి.

2012లో బహామాస్ దేశంలోని బిలాల్లో ఇతర జీవులు ఏవీ మనుగడ సాగించలేని చోట బ్యాక్టీరియాను కనుగొన్నారు. ఇతర గ్రహాలపైనా మనుగడ సాగించగల జీవరకాలపై కీలక సమాచారాన్ని అందించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9629, మృతులు 29

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,16,736

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9629 కేసులు నమోదయ్యాయి. మృతి 29 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49, 16, 736కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,23,045మంది కోలుకోగా 62,293మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,398 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.68 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,62,842కి చేరగా, 80,08,786మంది వరకు కోలుకున్నారు. 1,48,507మంది ప్రాణా లు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,88,580కి చేరింది. అందులో 68,01,635మంది కోలుకున్నారు. 71,766మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,85,259కి చేరింది. అందులో 40,43,020 మంది కోలుకున్నారు. 40,344మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,06,854కి చేరింది. అందులో 35,65,205 మంది కోలుకున్నారు. 38,064 మరణించారు.

# మహారాష్ట్రలో పూర్తికాలం ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే

## డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ స్పష్టీకరణ



**విజయపుర, ఏప్రిల్ 26:** మహారాష్ట్రలో ముఖ్యమంత్రిపదవినుంచి ఏక్‌నాథ్‌షిండేను బిజెపి తప్పిస్తుందన్న వార్తలకు ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ చెక్‌పెట్టారు. పూర్తికాలం పాటు మహారాష్ట్రముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్‌షిండే కొనసాగుతారని ఆయన చెప్పారు. ప్రభుత్వం కాలపరిమితి పూర్తయ్యేంతవరకూ షిండే సిఎంగా కొనసాగుతారని తెలిపారు. వచ్చే అసెంబ్లీఎన్నికలవరకూ ఏక్‌నాథ్‌షిండే ముఖ్యమంత్రిగానే కొనసాగుతారని, తర్వాత మేం ఎన్నికల్లో పోరాడి మహారాష్ట్రలోమరోసారి విజయం సాధిస్తామని ఫడ్నవిస్ తెలిపారు. బాబలేశ్వర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థికి విజయపురలో ప్రచారంచేసేందుకువచ్చిన ఫ్నడిస్ మాట్లాడుతూ మహారాష్ట్రలో ముఖ్యమంత్రి మార్పు వార్తలు నిరాధారమని అంతా మీడియా సృష్టేనని ప్రకటించారు. మహారాష్ట్ర ప్రభుత్వం తరచూ బెలగావి సరిహద్దుపరంగా వివాదాలు ఎదుర్కొంటున్నదన్న ప్రశ్నకు ఆయన జవాబివ్వలేదు. ఈ అంశంప్రస్తుతం సర్వోన్నత న్యాయస్థానం పరిధిలోఉన్నందున వ్యాఖ్యానించలేనన్నారు. కర్ణాటకలో సరిహద్దుల్లో ఉన్న 865 సరిహద్దు గ్రామాలకు మహారాష్ట్రప్రభుత్వ ఆరోగ్యభద్రత పథకాన్ని అమలుచేస్తోంది, బిజెపి ప్రభుత్వం ఈస్కీంకోసం ఎలాంటి కొత్త ఉత్తర్వులు కూడా జారీచేయలేదన్నారు. గతకాంగ్రెస్‌ప్రభుత్వ హయాంలో ఈ పథకం అమలుచేసారని, మా ప్రభుత్వం హయాంలో కాదని మేం ఇందుకు సంబంధించి సరైన ఆధారాలు కూడా చూపించామన్నారు. సరిహద్దుగ్రామాల్లోని కన్నడ ప్రజలపట్ల మహారాష్ట్రప్రభుత్వం వివక్ష చూపిస్తోందన్న ఆరోపణలపై ఫడ్నవిస్ స్పందించారు. ఇవన్నీ నిరాధారమని ఆప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతులన్నింటినీ అమలుచేస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం నాలుగుశాం రిజర్వేషన్ల నిలిపివేతను ఫడ్నవిస్ సమర్థించారు. మతం ప్రాతిపదికగా రిజర్వేషన్లను రాజ్యాంగం అనుమతించదని, బిజెపి ప్రభుత్వం ఈ పొరపాటును తొలగించి కాంగ్రెస్ ప్రభుత్వ తప్పులను సవరించిందన్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉన్న ఈ వ్యవహారంపై ప్రభుత్వానికి సానుకూల తీర్పు వస్తుందని విశ్వసిస్తున్నట్లు డిప్యూటిసిఎం ఫడ్నవిస్ తెలిపారు.

# ప్రపంచదేశాల్లో 68.66 కోట్లకుపెరిగిన కరోనా కేసులు

## 68.60 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, ఏప్రిల్ 26:** ప్రపంచ దేశాల్లో కరోనా కేసులు క్రమేపీ పెరుగుతూ పోతున్నాయి. కొత్త కేసులతో చిన్న చిన్నదేశాల్లో మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.66 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.60 లక్షలమంది చనిపోయారు. మరో 39,443 మ ందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.92కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.05 కోట్లమందివరకూ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.87 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.50 లక్షలమంది చనిపోయారు. మరో 6417 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.50 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తు న్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.61 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6563 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.27 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,678 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.04 కోట్లవరకూ నమోదుకాగామరో 1.44 కోట్లమంది వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.53 లక్షల మంది చనిపోయారు. మరో 10,148 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకపైగా నమోదు కాగా మరో 7,14,870 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకు కరోనా బాధితులుంటే 2,58,714 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకు నమోదు కాగా మరో 4,75,429పరిస్థితి విషమంగా ఉంది. 19 ద్వీపదేశాల్లో 1.41 కోట్లకు కరోనా బాధితులుంటే వారిలో 27,119 చనిపోయారు.



# టార్గెట్ ముఖ్తార్ అన్సారీ - యోగి లిస్టులో మరో పేరు!

**లక్నో ఏప్రిల్ 26:** ఉత్తరప్రదేశ్‌లో గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్ ఎపిసోడ్ తర్వాత ముఖ్తార్ అన్సారీ కుటుంబం తెరపైకి వచ్చింది. దీంతో ముఖ్తార్ అన్సారీ, అతని కుమారుడు అబ్బాస్ అన్సారీలకు కష్టాలు పెరుగుతున్నాయనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా జైల్లో ఉన్న తండ్రీకొడుకులను ఆదాయపు పన్ను శాఖ అధికారులు విచారించవచ్చని ప్రచారంజరుగుతోంది. రూ.125 కోట్ల వ్యవహారం కేసులో వీరిని విచారించే ఛాన్స్ ఉంది. మరోవైపు ముఖ్తార్ అన్సారీ భార్య అఫ్షాన్‌పై ఉత్తరప్రదేశ్ పోలీసులు 50 వేల రివార్డును పెంచారు. ముఖ్తార్ అన్సారీ 2021 నుంచి బందా జైలులో ఉన్నారు. యూపీతో పాటు పంజాబ్‌లో కూడా ముఖ్తార్‌పై కేసులు నమోదయ్యాయి. 1987లో ఓ కాంట్రాక్టు విషయంలో ముఖ్తార్‌పై మొదటిసారి హత్య ఆరోపణలు వచ్చాయి. ముఖ్తార్ అన్సారీపై ఇప్పటివరకు 61 కేసులు నమోదయ్యాయి. ఇటీవల యూపి పోలీసుల నేరస్థుల జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో పోలీసులు రివార్డు ప్రకటించిన 12 మంది నేరస్తుల పేర్లు ఉన్నాయి. ఇందులో ముక్తార్ అన్సారీ భార్య అఫ్షాన్ అన్సారీపై 406, 420, 386, 506 సెక్షన్ల కింద కేసునమోదు చేశారు. ముక్తార్ అన్సారీ, అఫ్జల్ అన్సారీలకు సంబంధించి గ్యాంగ్‌స్టర్ చట్టం కింద ఘాజీపూర్ ఎంపి, ఎమ్మెల్యేల కోర్టులో ఏప్రిల్ 29న నిర్ణయం వెల్లడించాల్సి ఉంది. 2005లో మౌ అల్లర్లకు సంబంధించి అన్సారీపై ఆరోపణలు వచ్చాయి.

# టిడిపి ప్రభుత్వంలో ప్రతి రైతును ఆదుకుంటాం

## ఆదోనిలో మిర్చియార్డు ఏర్పాటు - రైతులకు నారా లోకేష్ హామీలు - మంత్రాలయం మండలంలోకి ప్రవేశించిన పాదయాత్ర - అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు

**మంత్రాలయం,ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** ఒక్క సంవత్సరం ఓపిక పట్టండి టిడిపి ప్రభుత్వం ఖచ్చితంగా అధికారంలోకి వస్తుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సమస్యలు పరిష్కరిస్తాం అంటూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రైతులకు హామీ ఇచ్చారు. నారాలోకేష్ యువగళం పాద యాత్ర బుధవారం మంత్రాలయం మండలంలోకి ప్రవేశించింది. కోసిగి మండలం దొడ్డి బెళగల్ మీదుగా మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి పాదయాత్రగా వచ్చారు. పాదయాత్ర మార్గమధ్యంలో రైతులతో మాట్లాడారు. మిరప, పత్తి, ఉల్లి పంటలు సాగుచేసిన రైతులతో ముచ్చటించారు. తాము సాగు చేసిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేద ంటూ రైతులు లోకేష్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా లోకేష్ రైతులతో మాట్లాడుతూ పంటలకు గిట్టు బాటు ధరలతో పాటు రైతులకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. గ్రామాల్లోని రైతులకు సాగు, తాగునీరు అందించి రైతులకు లాభసా టి వ్యవసాయం చేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆదోని పట్టణంలో మిర్చియార్డు నిర్మాణం చేపడతామన్నారు. టమోటా రైతులను ఆదుకోవడాని కి జూ్యస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామన్నారు. రైతులకు పంటనష్ట పరిహారం అందించి ఆదుకుంటా మన్నారు. రైతుల మోటర్లకు మీటర్లు బిగిస్తే పగులగొట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. రైతులకు టిడిపి పార్టీ అండగా ఉంటుం దన్నారు. రచ్చుమర్రి గ్రామానికి చెందిన రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను లో కష్ దృష్టికి తీసుకువచ్చారు. టిడిపి పాలనలో గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు పుష్కలంగా అందితే ప్రస్తుతం మోటర్లు పనిచేయక, నీరందక పం టలు పండడం లేదని చెప్పారు. వంక పక్కనే ఇంటిపట్టాలు మంజూరు చేయడంతో వరదల సమయంలో ముంపునకు గురయ్యే అవకాశం ఉందని వెల్లడిం చారు. గ్రామంలో సిసి రోడ్లు, వీధిలైట్లు వేయడ ం లేదన్నారు. తుంగభద్ర నది పక్కలోనే ఉన్నా ఇసుక దొరకడం లేదని లోకేష్‌కు తెలిపారు. ఇందుకు లోకేష్ స్పందిస్తూ వైసిపి ప్రభుత్వం చేపట్టాక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలన్నింటినీ పాడుబెట్టిందన్నారు. టిడిపి ప్రభుత ్వంలో గ్రామీణ ప్రాంతాల్లో 25 వేల కి.మీ సిసి రోడ్లు, 30 లక్షల తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో కర్నూలు జిల్లాలో ఎత్తిపోతల పథకాలు పాడుబడ్డాయన్నారు తుంగభద్ర ఎల్ఎల్‌సి ద్వారా సాగునీరు సరిగా అందని 51వేల ఎకరాలకు గురురాఘవేంద్ర ప్రాజెక్ట్‌లో భాగంగా 9 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను టిడిపి హ యాంలో చేపట్టామన్నారు. కరెంటు బిల్లులు కట్టలేని చేతగాని దద్దమ్మ జగన్ ప్రాజెక్టులు కడతామంటే ఎలా నమ్మాలి అంటూ ప్రశ్నించారు. లోకేష్ పాదయా త్రకు ప్రజలు, రైతులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీమంత్రి భూమా అఖిలప్రియ, టిడిఎఇంచార్జ్ తిక్కారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, యువనాయకులు దివాకర్‌రెడ్డి, నరవ రమాకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, చావడి వెంకటేష్, గోపాల్‌రెడ్డి, మాధవరం అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, డిఎస్‌పి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ వ్యవస్థలో మార్పులు రావాలి

## - మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**ఆత్మకూరు(నెల్లూరు), ఏప్రిల్26ప్రభాతవార్త:** నేటి రాజకీయ వ్యవస్థలో సమూలమైన మార్పులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు పట్టణంలో దివంగత మాజీ శాసనసభ్యులు డాక్టర్ బి.సుందరరామిరెడ్డి కాంస్య విగ్రహాన్ని వెంకయ్యనాయుడు చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులకు శాశ్వత శత్రుత్వం ఉండరాదన్నారు. ఎన్నికైన తర్వాత పార్లమెంట్, శాసనసభ వంటి చట్ట సభల్లో హుందాతనంగా వ్యవహరించాలన్నారు. కొంతమంది ప్రజా స్వామ్య విలువలకు విరుద్ధంగా జుగుప్సకరమైన రీతిలో తమ వ్యవహారశైలి ఉంటుందన్నారు. నాయకుల వ్యవహారశైలిని ప్రచార మాధ్యమాలద్వారా ఓట్లు వేసిన ఓటర్లు గమనిస్తుంటారన్నారు. ఇలాంటి నాయకులకు ఎన్నికల సమయాల్లో బటన్‌నొక్కి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. యువత మంచి వ్యక్తిత్వం ఉన్న ఆశయాలను అనుసరించి రాజకీయాల్లోకి ప్రవేశించాలన్నారు. ఆత్మకూరు శాసనసభ్యుడిగా డాక్టర్ బి.సుందరరామిరెడ్డి నీతివంతమైన, నిరాడంబరంగా, క్రమశిక్షణతో కూడిన రాజకీయాలు చేశారన్నారు. ఆయన రాజకీయ నాయకుడిగానే కాకుండా ప్రజావైద్యునిగా వైద్యరంగంలో విశిష్ట సేవలు అందించి నియోజకవర్గ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. సుందరరామిరెడ్డి కాంస్య విగ్రహాన్ని తన చేతులమీదుగా ఆవిష్కరింపచేసిన బొమ్మిరెడ్డి కుటుంబ సభ్యులకు వెంకయ్యనాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా బిఎస్ఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం బిఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి , రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు చండ్రా రాజగోపాల్, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడి , ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు బొల్లినేని కృష్ణయ్యనాయుడు, కొమ్మిలక్ష్మయ్యనాయుడు, కంచర్ల శ్రీహరినాయుడు, సర్వేపల్లి మాజీ ఎమ్మెల్యే సి.వి.శేషారెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి బిఎస్ఆర్ కుటుంబ సభ్యులు, ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని బిఎస్ఆర్ కుటుంబ అభిమానులు, పార్టీల కతీతంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి హాజరైన అతిథులకు మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి సారథ్యంలో వారి కుటుంబ సభ్యులు శాలువాలతో జ్ఞాపికలను అందజేశారు.

# వేదవిశ్వవిద్యాలయంలో జాతీయవిద్యావిధానం

## రేపు 7వ స్నాతకోత్సవం - మహామహోపాధ్యాయ, వాచస్పతి పురస్కారాలు - వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి



**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయంలో ఈ విద్యాసంవత్సరం నుంచి జాతీయ విద్యావిధానం (నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ)అమలుచేస్తామని విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి తెలిపారు. ఇందుకు అనుగుణంగా భోధనాంశాల్లో మార్పులు, చేర్పులకోసం మూడునెలలుగా కసరత్తు చేసినట్లు వివరించారు. వ్యాకరణం, న్యాయవిభాగాల్లో ఎంఎ కోర్సులు ప్రవేశ పెడుతున్నామన్నారు. శుక్రవారం ఉదయం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో విశ్వవిద్యాలయం 7వ స్నాతకోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. సర్టిఫికెట్ కోర్సుల నుండి పిహెచ్‌డి దాకా కోర్సులు పూర్తిచేసుకున్న 550మంది విద్యార్థులకు ఈ సందర్భంగా పట్టాలు బహుకరిస్తామన్నారు. అలాగే ఇద్దరు ప్రముఖులకు మహామహోపధ్యాయ, మరో ఇద్దరికి వాచస్పతి పురస్కారాలు ప్రదానం చేస్తామని ఆయన వివరించారు. స్నాతకోత్సవానికి ఛాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ నజీర్, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి హాజరవుతున్నారన్నారు. 7వ స్నాతకోత్సవం ఏర్పాట్లు, పురస్కారాల ప్రదానంపై బుధవారం ఉదయం వేదవిశ్వవిద్యాలయంలోని ఛాంబర్‌లో ఉపలకుపతి ఆచార్య రాణిసదాశివమూర్తి మీడియాప్రతినిధులకు వివరాలు వెల్లడించారు. వేదపరిరక్షణ, వేదప్రచారం కోసం టిటిడి 2006వ సంవత్సరంలో ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం స్థాపించిందన్నారు. వేదవిశ్వవిద్యాలయంలో బోధన పరంగా వసతుల కల్పన, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటుచేసే అంశాలపై అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సంస్కృతం నుండి ఆంగ్లం, తెలుగు భాషలోకి అనువాదాలు చేయడం కోసం అనువాద అభ్యసన కోర్సులు ప్రారంభించినట్లు తెలిపారు. వివిధ ధ్యాన ప్రమాణాలు, ప్రాచీన మనో విజ్ఞాన విశేషాలు సమాజానికి అందించడానికి సూపర్ సెన్సరీ నాలెడ్జ్ కోర్సులు ప్రారంభిస్తామని తెలిపారు. దీంతోబాటు యోగలో ప్రస్తుతం సర్టిఫికెట్ కోర్సులు అందిస్తున్నామని, ఇకపై డిప్లొమో కోర్సులు ప్రారంభిస్తామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు, తాళపత్రాల పరిరక్షణకోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో బంకర్లునిర్మించి, లాకర్లు ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు. తాళపత్రాలను చదివి, అర్థం చేసుకోవడానికి ప్రత్యేకంగా డిప్లొమో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభిస్తామని ఆచార్య రాణిసదాశివమూర్తి తెలిపారు. ఈ మీడియాసమావేశంలో వేదవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్, విశ్వవిద్యాలయం పిఆర్‌ఒ ఆచార్య బ్రహ్మాచార్యులు, టిటిడి పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసిబి దాడులు

## అనధికారికంగా పనిచేస్తున్న ముగ్గురిపై ఆరా - స్టాంప్ రైటర్లను విచారించిన ఏసిబి - రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వారిని కూడా విచారణ - రూ.5 లక్షలు నగదు స్వాధీనం

**బద్వేలు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కారా ్యలయంపై ఏసీబి అధికారులు ఒక్కసారిగా దాడులు చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి వ్యవహారంపై ఫిర్యాదులు ఎక్కువ కావడంతో గత కొద్ది రోజులుగా ఏసీబి అధికారులు బద్వేలు కార్యాలయంపై నిఘా ఉంచారు. ఏక కాలంలో అనేక చోట్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించిన నేపథ్యంలో బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై కూడా ఒక్కసారిగా దాడులు చేపట్టారు. కార్యాలయంలో అనధికారికంగా ముగ్గురు వ్యక్తులు పని చేస్తున్నట్లు గుర్తించారు. ఈ ముగ్గురు వ్యక్తులను ఎవరు నియమించారు? వీరికి జీత భత్యాలు ఎవరు ఇస్తున్నారు? వీరు నిర్వహిస్తున్న విధులు ఏమిటి? ఎవరి నుండి ఎంత వసూలు చేశారనే దానిపై ఆరా తీశారు. అనధికారికంగా ఈ ముగ్గురు వ్యక్తులు పని చేస్తున్నట్లు సమాచారం మేరకే వారిని అదులపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ముగ్గురు స్టాంప్ రైటర్లను కూడా అదుపులోకి తీసుకొని విచారించారు. స్టాంప్ రైటర్లు ఎంత వసూళ్ళు చేస్తున్నారు? ఆఫీసులో ఎంత చెల్లిస్తున్నారనే దానిపై క్షుప్తంగా వివరాలు సేకరించారు. ఇవన్నీ గత కొద్ది నెలలుగా ఫిర్యాదుల రూపంలో ఏసీబి అధికారులకు రావడంతో ఈ దాడులు చేసినట్లు తెలిపారు. అనధికారికంగా విధులు నిర్వహించిన వారి వద్ద, స్టాంప్ రైటర్ల వద్ద, కార్యాలయంలో దొరికిన మొత్తం నగదు 5 లక్షల రూపాయలను సీజ్ చేశారు. ఈ డబ్బు ఎక్కడి నుండి వచ్చింది? ఎవరు ఇచ్చారు? కార్యాలయంలోకి వచ్చిన వ్యక్తుల వద్ద ఎందుకు ఉన్నది? సబ్ రిజిస్ట్రార్ చేస్తున్న వ్యవహారం ఏమిటి? అనే వాటిపై క్షుప్తంగా రాత్రి వరకూ విచారించారు. బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబి దాడులు చేయడం కొత్తేమి కాదు. గతంలో కూడా ఎన్నో మార్లు ఏసీబీ దాడులు జరిగాయి. ముఖ్యంగా బద్వేలు మున్సిపాలిటీలో రిజిస్టర్ భూములు తక్కువ శాతం ఉండడం వలన మార్కెట్ విలువ కూడా అధిక మొత్తంలో ఉన్నందున క్రయ విక్రయాలు వేగంగా జరుగుతుంటాయి. వీటికి తోడు ప్రభుత్వ భూములు కూడా రిజిస్ట్రేషన్ చేశారనే ఆరోపణలు ఈ కార్యాలయంపై ఉన్నాయి. గతంలో దాడులు చేసినపుడు కూడా సిబ్బంది వద్ద, స్టాంప్ రైటర్ల వద్ద నగదు స్వాధీనం చేసుకొని విచారించారు. ఆ దాడుల్లో సబ్ రిజిస్ట్రార్ సెలవుపై వెళ్ళారు. కానీ పక్కా ప్రణాళిక ప్రకారం ఈ సారి అధికారులు, సిబ్బంది అందరూ విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఆకస్మిక దాడి చేశారు. ఈ సందర్భంగా ఏసీబి అధికారులు మాట్లాడుతూ బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి జరుగుతున్నట్లు అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ ఫిర్యాదుల మేరకే దాడులు చేయగా ఇక్కడ జరుగుతున్న వ్యవహారాన్ని రికార్డు చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందన్నారు. ఇక్కడ అనధికారికంగా పనిచేసే వ్యక్తులకు జీత భత్యాలు ఎవరు ఇస్తున్నారనే వాటిపై రికార్డు చేశామని, దీని ఆధారంగా ఇక్కడ జరుగుతున్న అవినీతిపై పూర్తి సమాచారం సేకరించామని వారు తెలిపారు. వీటన్నిటినీ ఉన్నతాధికారులకు తెలియజేసి తదుపరి విచారణ అనంతరం అధికారులు, సిబ్బందిపై చర్యలుంటాయని తెలిపారు. అవినీతికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తప్పవని పేర్కొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణలు చేపట్టండి

## కేంద్ర సమాచార కమిషనర్ సమారియా

**సచివాలయం, ఏప్రిల్26, ప్రభాతవార్త:** ఏపీ సమాచార కమిషన్‌లో వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా విచారణలు చేపడితే బాగుంటుందని కేంద్ర సమాచార కమిషనర్ హీరాలాల్ సమారియా సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా విచారణలు నిర్వహించడం వల్ల అప్పీలు దారులు, ఫిర్యాదుదారులు, పీఐఓలు, ప్రథమ అప్పీలు అధికార్లకు వ్యయ ప్రయాసలు తగ్గిపోతాయని ఆయన అభిప్రాయపడ్డారు. హీరాలాల్ సమారియా గతంలో గుంటూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. ఏపీ ఉమ్మడి రాష్ట్రంలో అనేక కీలక పదవులు నిర్వహించారు. వ్యక్తిగత పనుల మీద రాష్ట్రానికి వచ్చిన సమారియా బుధవారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఏపీ సమాచార కమిషన్ కార్యాలయాన్ని సందర్శించి గంటకు పైగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన పలువురు కమిషనర్లు, సిబ్బందితో స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావాడానికి వీలుగా ఈ-ఫైల్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. అలాగే ప్రభుత్వానికి బడ్జెట్ భారాన్ని తగ్గించడానికి కమిషన్‌కు సొంత భవనం ఏర్పాటు చేసుకోవాలన్నారు. తాను గుంటూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేసినప్పటి అనుభవాలను, అనుభూతులను ఆయన ఈ సందర్భంగా నెమరు వేసుకున్నారు. కమిషన్ కార్యాలయాన్ని సందర్శించినప్పుడు ఆయనకు ఘన స్వాగతం లభించింది.

# ఫ్యాన్‌కు ఉరివేసుకుని సర్పంచ్ వర్రే రేణుక ఆత్మహత్య

## - ముమ్మిడివరప్పాడులో విషాదఛాయలు

**రావులపాలెం, ఏప్రిల్ 26, (ప్రభాతవార్త ):** రావులపాలెం మండలం ముమ్మిడివరప్పాడు సర్పంచ్ వర్రే రేణుకాదేవి (41) ఆత్మహత్మకు పాల్పడటం సంచలనం రెకెత్తించింది. బుధవారం ఉదయం ఇంట్లోనే బెడ్రూంలో ఫ్యాన్‌కి ఉరివేసుకుని ఆత్మహత్మకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. రావులపాలెం ఎస్సై వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం.. ఆమె భర్త వర్రే లక్ష్మీ నారాయణ మద్యానికి బానిసై అనారోగ్యానికి గురవ్వడంతో తన కుమార్తె ఆత్మహత్మకు పాల్పడినట్లు మృతురాలి తండ్రి పెద్దింటి వీర్రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు తెలిపారు. తెల్లవారుజామునే లేచి ఇంటిపనులు చేసుకుని మరలా వచ్చి పడుకుందని, తాను కూడా నిద్రపోయి ఉదయం లేచి చూసే సరికి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఉందని భర్త లక్ష్మీనారాయణ కన్నీరు మున్నీరుగా విలపించారు. విషయం తెల్సుకున్న ప్రభుత్వ విప్, కొత ్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గి రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతదేహానికి నివాళులర్పించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గత పంచాయతీ ఎన్నికల్లో ఆమె వైఎసా ్రసిపి మద్దతుతో సర్పంచ్‌గా గెలుపొందారు. ఆమెకు భర్త, ఒక కుమారుడు ఉన్నారు. ఇటీవల గ్రామంలో జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డితో కలిసి ఉత్సాహంగా పాల్గొన్న ఆమె ఇంతలోనే ఆత్మహత్మకు పాల్పడటం గ్రామంలో తీవ్ర విషాదం నింపింది.

# యూసిఐఎల్ ఉద్యోగులకు సిబిఐ నోటీసులు

## - ఉదయ్‌కుమార్‌రెడ్డిపై ఆరా తీసేందుకే - రోజురోజుకు పెరుగుతున్న ఉత్కంఠ

పులివెందుల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ అధికారులు వేముల మండలంలోని ఎం.తుమ్మలపల్లె వద్ద ఉన్న యురేనియం కర్మాగారంలో పనిచేస్తున్న ముగ్గురు యూసీఐఎల్ అధికారులకు సీబీఐ అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం సీబీఐ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. ఎంపీ వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డిని సీబీఐ అరెస్టు చేసి ఆరో నిందితుడిగా చేర్చి గత కొన్ని రోజులుగా విచారణ చేసిన విషయం తెలిసిందే. గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి యురేనియంలో ఉద్యోగిగా పనిచేస్తుండటంతో ఉదయ్‌కుమార్‌రెడ్డి విషయాలపై ఆరా తీసేందుకే యూసీఐఎల్ అధికారులను సీబీఐ విచారణకు రమ్మని చెప్పినట్లు తెలిసింది. వివేకా హత్య జరిగిన సమయంలో ఉదయ్‌కుమార్‌రెడ్డి విధులకు హాజరయ్యారా, అలాగే గూగుల్ టేకౌట్ ప్రకారం ఎక్కడెక్కడ ఉన్నాడు, తదితర విషయాలు, ఉదయ్‌కుమార్‌రెడ్డిని విచారించి ఆయన చెప్పిన అంశాలను అధికారులు రికార్డుల్లో నమోదు చేశారు. అయితే విచారణలో ఉదయ్‌కుమార్‌రెడ్డి చెప్పిన విషయాలు గూగుల్ టేకౌట్‌లో చూపించే అంశాలు పొంతన లేకపోవడంతో ఉదయ్‌కుమార్‌రెడ్డి గురించి ఇంటి పరిసర ప్రాంతాల్లోను, అతను పనిచేసే చోట, అతని వ్యవహార శైలిలో సీబీఐ అధికారులు గత మూడు రోజులుగా ఆరా తీస్తూ వస్తున్నారు. యూసీఐఎల్ కర్మాగారానికి వెళ్లి వివేకా హత్య జరిగిన రోజున విధుల్లో ఉన్నారా, లేదా తెలుసుకోవడంతో పాటు సహచర ఉద్యోగులను ఉదయ్‌కుమార్‌రెడ్డి వ్యవహారశైలిపై ఆరా తీయగా ఉదయ్‌కుమార్‌రెడ్డి మంచివాడని, తన పని తాను చేసుకునేవాడని అంటూ సమాధానాలు వచ్చినట్లు తెలిసింది.

# ఇంటర్‌లో అత్యుత్తమ ఫలితాలు - అగ్రగామి విద్యాసంస్థగా నారాయణ రికార్డ్

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్-2023 ఫలితాల్లో నారాయణ రికార్డుల మోత మోగించింది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అన్ని గ్రూపుల్లో స్టేట్ టాప్ మార్కులతో అదరగొట్టింది. సీనియర్ ఇంటర్‌లో 1000 మార్కులకు గాను 989 మార్కులతో 17 మంది.. 988 మార్కులతో 18 మంది.. 987 మార్కులతో 46 మంది విద్యార్థులు స్టేట్‌లోనే అత్యుత్తమ మార్కులను సాధించగా.. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకి గాను 466 ఆపైన 7 మంది.. 465 ఆపైన 26 మంది విద్యార్థులు సాధించారు. జూనియర్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించారని నారాయణ విద్యా సంస్థల డైరక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ పేర్కొన్నారు. ఏ విధంగా చూసినా ఆంధ్రప్రదేశ్‌లో నారాయణ తప్ప మరి ఏ ఇతర విద్యాసంస్థ ఇటువంటి ఫలితాలు సాధించలేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్ ఎంపీసీ మరియు బైపీసీ విభాగాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి రికార్డు నెలకొల్పామన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌ను పటిష్టమైన మైక్రోషెడ్యూల్స్‌గా రూపొందించి కాన్సెప్ట్యువల్ ఓరియంటేషన్‌లో విద్యాబోధన చేయటం వలనే తమ విద్యార్థులు ఇంతటి అద్భుత ఫలితాలను సాధించగలిగారని తెలిపారు. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని నారాయణ విద్యా సంస్థల్లో జూనియర్ మరియు సీనియర్ ఇంటర్‌లలో అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించటం జరిగిందని తెలిపారు. సబ్జెక్టుల వారీగా విశ్లేషణాత్మక ధోరణిలో విద్యార్థుల మేధోసంపత్తిని పెంపొందించే విధంగా పాఠ్యాంశ బోధన చేయటం అనేది నారాయణ ప్రత్యేకతగా చెప్పారు. 44 సంవత్సరాల ఈ మహాప్రస్థానానికి కొనసాగింపుగా, నేటి ఈ ఇంటర్‌లో సాధించిన అత్యద్భుత మార్కులే రేపటి జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్ మరియు ఎయిమ్స్ ఫలితాలకు ఆరంభమని, ఆ ప్రవేశ పరీక్షలన్నింటిలోనూ తమ విద్యార్థులే అత్యద్భుత ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన తమ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి నారాయణ విద్యాసంస్థల తరపున అభినందనలు తెలియజేశారు.

# మతోన్మాద బిజెపిని గద్దె దింపుదాం

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**గుంతకల్లు టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త** రాబోయే ఎన్నికల్లో ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మతోన్మాద బిజెపి గద్దె దింపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలో బుధవారం సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో దేశాన్ని కాపడుకుందాం అనే ప్రచారభేరిని నిర్వహించారు. స్థానిక బీరప్ప గుడి నుండి గాంధీచౌక్ వరకు ఎడ్లబండ్లు, గుర్రాలపై పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ, సిపిఎం పట్టణ కార్యదర్శులు ఎస్.గోపినాథ్, బి.శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగసభను ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడారు. దేశంలో ప్రమాదకర రాజకీయాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల లౌకిక రాజ్యంలో అన్ని మతాల వారు ఐక్యంగా వుంటున్నామన్నారు. అయితే రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా నరేంద్రమోడి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తూ కులమతాల మధ్య చిచ్చురేపుతూ భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. ప్రజలను విస్మరించి ఆదాని, అంబానీలను పెంచి పోషిస్తున్నారన్నారు. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని మోడి హటావో దేశ్‌కి బచావో కార్యక్రమాన్ని పెద్దఎత్తున తీసుకెళుతున్నామని పేర్కొన్నారు. దేశప్రజలు ఐక్యమై రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితి దివాలా తీసిందని ఉద్యోగులకు కనీసం జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. కేవలం పార్టీ ప్రచారాల ఆరా ్భటాలకు పెద్దఎత్తున ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఏమి సాధించారని ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటిస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో తన కుటుంబసభ్యులే సంతోషంగా లేరని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రా ష్ట్ర కార్యవర్గసభ్యులు జగదీష్, సిపిఎం రాష్ట్ర నాయకులు ఓబులు, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం నాయకులు నల్లప్ప, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, సిపిఐ జిల్లా నాయకులు గోవిందు, సిపిఎం నాయకులు డి.శ్రీనివాసులు, నాయకులు వీరభద్రస్వామి, రామదాసు, మారుతి, రామురాయల్, దాసరి శ్రీనివాసులు, చిరంజీవి, ఎస్ఎండి గౌస్, రామాంజినేయులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.





# టిడిపి హయాంలోనే ముస్లింలకు మేలు

## మాజీ సిఎం చంద్రబాబు



**అమరావతి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** టిడిపి హయాంలోనే ముస్లింలకు మేలు జరిగిందని మాజీ సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. అమరావతి దేవి గార్డెన్‌లో ముస్లిం మైనార్టీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ పేద ముస్లింలకు దుల్హన్ పథకం, విదేశీ విద్య, మక్కా యాత్ర, చంద్రన్న రంజాన్‌తోఫా ఇలా అనేక పథకాలు అమలు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. నేడు వైకాపా ప్రభుత్వం ఆ పథకాలన్నీ తొలగించిందని తెలిపారు. ముస్లింలను ఓటు బ్యాంక్‌గానే వాడుకున్నారని తెలిపారు. రానున్నది తెలుగుదేశం పార్టీయేనని ఆ పథకాలన్నీ తిరిగి పునరుద్ధరిస్తామని నారా చంద్రబాబునాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, జి.వి.ఆంజనేయులు, షేక్.ముంతాజ్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# గంగజాతరకు ముందే ఎమ్మెల్యే భూమన కర్రసాము



**తిరుపతి,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమజిల్లాల్లోనే ఎంతో విశేషంగా, తలమానికంగా వారంరోజులు జరిగే తిరుపతితాతయ్యగుంట గంగమ్మ జాతర పర్వదినం వేడుకలు మొదలయ్యాయి. గంగమ్మ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా త్వరలోనే మహాకుంబాభిషేకానికి ఆలయం ముస్తాబవుతోంది. మేనెలలో జాతర పర్వదినం కూడా మొదలుకానుండటంతో ఇందుకు సంబంధించి అమ్మవారికి కుంకుమార్చన చేయించిన కుంకుమను, జాతర కరపత్రాలను బుధవారం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష, ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఇఒ మునికృష్ణయ్య, భక్తులతో కలసి ఇంటింటికి అందజేశారు. కుంకుమ ప్యాకెట్లతోబాటు మూడులక్షల జాతర ఆహ్వానపత్రికలను అందిస్తున్నట్లు చెప్పారు. వివిధ మార్గాలద్వారా గంగజాతర ప్రాశస్త్యం గురించి విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని భూమన తెలిపారు. దేశంలోనే అతిపురాతమైన గ్రామదేవత ఆలయంలో తిరుపతి తాతయ్యగుంట గంగమ్మఆలయం నిర్మితమైనట్లు పురాణ ఇతిహాసాల్లో పేర్కొన్నారు. జాతరకు ముందే గంగమ్మ ఆలయంవద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో పులివేషగాళ్ళు, కర్రసాము విన్యాసాలను ఎమ్మెల్యే భూమన అభినందించారు .వైసిపి నాయకుడు దొడ్డారెడ్డి సిద్దారెడ్డితో కలసి ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డి కర్రసాము విన్యాసాల్లో పాల్గొన్నారు.

# ప్రేమించి మోసం చేసినందుకు యువతి ఆత్మహత్య


**తణుకు-ప్రభాతవార్త.** ప్రేమించి పెళ్లిచేసుకుంటానని నమ్మించి గర్భవతిఅయ్యాక మోసం చేయడంతో ఇరగవరం మండలం ఐతంపూడి గ్రామనికి చెందిన రాయి దివ్య ఫ్యాన్‌కు ఉరి వెసుకోని ఆత్మహత్య చేసుకోంది తణుకు రూరల్ సిఐ సిహెచ్ ఆంజనేయులు తెలిపి సమాచారం ప్రకారం దివ్య ఉల్లంపర్రులో నర్సింగ్ చదువుతుంది. ఇంటి సమీపంలోగల కోమ్మర సతిష్ అనే వ్యక్తి సంవత్సరం నుండి ప్రేమిస్తున్నాడు. దీనితో దివ్య నాలుగు గర్భిణి కావడంతో తను పెళ్లి చేసుకోవాలని కోరింది. తండ్రి సోదరుడుబావ కుడా పెళ్లి చెసుకోవాలని కోరినప్పటికి నిరాకరించాడని తెలిపారు. సతిష్ తండ్రి పినతండ్రి కుడా అంగికరించలేదని అన్నారు. దీనితో మనస్తాపం చేందిన దివ్య మంగళవారం సాయింత్రం ఫ్యాన్‌కు చూన్నితో ఉరి వెసుకోని ఆత్మహత్య చేసుకోందని తెలిపారు. దివ్య సోదరుడు రవితేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురుపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ ఆంజనేయులు తెలిపారు.

# ఏపిలో ఏడుగురు ఐపిఎస్‌లు 70 మంది డీఎస్పీలు బదిలీ

విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో ఏడుగురు ఐపీఎస్ అధికారులను,70 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ ఏపీ డిఐజీ కె.రాజేంద్రనాధ్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేసారు.మొత్తం 55 పోలీసు సబ్‌డివిజన్‌లకు ప్రస్తుతం ఉన్నవారి వేరే వారిని ఎసడీపీవో, ఏసీపీ, ఏఎస్పీ(ఐఏఎస)లను నియమించారు. ఐపీఎస్ అధికారుల్లో సునీల షేరోన్‌ను ఆసాల్ట్ కమాండర్ ,గ్రేహండ్స్ నుంచి పార్వతీపురం ఎస్‌డీపీవోగా నియమించారు.ఇప్పటి వరకు వెయిటింగ్‌లో ఉన్న ఎస్ఎస్ విశ్వనాధ్‌ను గుంటూరు ఈస్ట్ ఏఎస్పీగా నియమించారు.రంపచోడవరం ఏఎస్పీ ఆధిరాజ్ రాణాపు ఆదే హోదాలో ఆదోని బదిలీచేసారు. చింతూరు ఏఎస్పీ కెవి మహేశ్వరరెడ్డిని రంపచోడవరం ఓఎస్డీగా,ఆసాల్ట్ కమాండర్ ,గ్రేహండ్స్ కమాండర్‌గా ఉన్న రాహుల్‌మీనాను చింతూరు ఏఎస్పీగా.ఆసాల్ట్ కమాండర్ ,గ్రేహండ్స్ జగదీప్ అడహలిని రంపచోడవరం ఏఎస్పీగా బదిలీ చేసారు.రామచంద్రాపురం ఎస్‌డిపీవో డి.బాలచంద్రారెడ్డిని టెక్కలి,కాకినాడ ఎస్ డీఎస్పీ ఎం.అంబికా ప్రసాద్‌ను రామచంద్రాపురం, మార్కాపురం ఎస్‌డిపివో ఎం.కిశోర్‌కుమార్‌ను అమలాపురం,అక్కడి నుంచి వై.మాధవరెడ్డిని మచిలీపట్టణం,ఆత్మకూరు నుంచి వై.శృతిని శ్రీకాకుళం,బాపట్ల నుంచి ఏ శ్రీనివాసరావును, ఆత్మకూరు బదిలీ చేసారు.నందిగామ నుంచి జి,నాగేశ్వరరరెడ్డిని కాశీబుగ్గకు బదిలీ చేసారు.కాశీబుగ్గ నుంచి ఎం,శివరామ్‌రెడ్డిని విశాఖపట్టణం నార్త్ ఏసీపీగా,సీఐడీ డీఎస్పీ ఎస్,కాళీదాస్‌ను విజయనగరం ఎస్‌డిపివోగా బదిలీ చేసారు.సీఐడీ డీఎస్పీ వి.గిరిధర్‌ను బొబ్బిలి ఎస్‌డీపీవోగా బదిలీ చేసారు.సీఐడీ డిఎస్పీ ఎఎన్ చక్రవర్తిని చీపురుపల్లి ఎస్‌డీపీవోగాను,ఏసీబీ డీఎస్పీ వి.సుబ్బరాజును అనకాపల్లి ఎస్‌డీపీవోగాను,పశ్చిమ గోదావరి జిల్లా దిశ డీఎస్పీ కెవి సత్యనారాయణను పరవాడ ఎస్‌డిపివోగాను, కర్నూలు దిశ డిఎస్పీ బి.వెంకటరామయ్యను ఆళ్ళగడ్డ ఎస్‌డిపివోగాను,అనంతపురం డీటీసీ ఎస్. ప్రసాదరావును చీరాల ఎస్‌డీపీవోగాను, పోలవరం ఎస్‌డిపివో పెద్దాపురం ఎస్‌డిపివోగా బదిలీ చేసారు.విజయవాడ వేస్ట్ ఏసీపీ హనుమంతరావును పోలవరం ఎస్‌డిపివోగాను, గన్నవరం ఎస్‌డీపీవో కె.విజయ్‌పాల్‌ను రాజమహేంద్రవరం సెంట్రల్ ఎస్‌డిపివోగాను బదిలీ చేసారు. కందుకూరు ఎస్‌డిపివో కె.శ్రీనివాసులును రాజమహేంద్రవరం సౌత్‌కు బదిలీ చేసారు. సీఐడీ డిఎస్పీ జయసూర్యను గన్నవరం బదిలీ చేసారు.చీరాలనుంచి పి.శ్రీకాంత్‌ను గుడివాడ బదిలీ చేసారు.అవనిగడ్డ నుంచి ఎండి మహబూబ్ బాషాను గుంటూరు సౌత్‌కు బదిలీ చేసారు.పి.మురళీధర్‌ను నిఘా విభాగం నుంచి అవనిగడ్డ,గుంటూరు ఈస్ట్ డీఎస్పీ బి.సీతారామయ్యను ఎమ్మిగనూరు,సీఐడీ డిఎస్పీ ధనుంజయుడిని జంగారెడ్డిగూడెం, విజిలెన్స్, పోర్స్‌మెంట్ డిఎస్పీ టి.అశోక్‌వర్ధన్‌ను ఒంగోలుకు, అదే విభాగంలో ఉన్న జి,వీరరాఘవరెడ్డిని మార్కాపురం బదిలీ చేసారు,ఒంగోలు దిశ డిఎస్పీ ఏ.పల్లపనరాజు గురజాలకు, రేణిగుంట ఎస్‌డిపివో ఏ.రామచంద్ర కందుకూరుకు,కదిరి ఎస్‌డిపివో ఎస్,భవ్యకిశోర్ రేణిగుంటకు బదిలీ అయ్యారు. రాజమహేంద్రవరం సౌత్ డిఎస్పీ ఎం.శ్రీలతను కదిరి,తిరుపతి ఎస్‌బి డీఎస్పీ ఎస్‌డిపివోగా తిరుపతి ఈస్ట్‌కు బదిలీ అయ్యారు. పుటపర్తి ఎస్‌డీపివో టిడి యశ్వంత్ చంద్రగిరికి బదిలీ అయ్యారు.వెయిటింగ్‌లో వున్న వి. భీమారావు శ్రీకాళహస్తికి బదిలీ అయ్యారు.చిత్తూరు ఎస్సీ,ఎస్టీసెల్-1 డిఎస్పీ కర్నూలు ఎస్‌డీపీవోగా, నిఘావిభాగం డిఎస్పీగా పి.భాస్కరరావు విజయవాడ సెంట్రల ఏసీపీగా,కడప ఎస్‌బి డిఎస్పీగా ఉన్న బి.వెంకటశివారెడ్డిని అనంతపురం రూరల్ ఎస్‌డిపివోగా,తాడిపత్రి ఎస్‌డిపివో వివన్‌కే చైతన్యను రాజంపేట,వెయిటింగ్‌లో ఉన్న గంగయ్యను తాడిపత్రి,ఏసీబీ డిఎస్పీ పి,కంజక్షాన్‌ను హిందుపురం ఎస్‌డిపివోగాను, అనంతపురం దిశ డిఎస్పీ ఏ.శ్రీనివాసులను పత్తికొండ ఎస్‌డిపివోగా బదిలీ చేసారు.శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌బీ డీఎస్పీ బి,ఉమామహేశ్వరరెడ్డిని జమ్మలమడుగు ఎస్‌డిపివోగా, ఆదోని ఎస్‌డిపివో కెవెస్ వినోద్‌కుమార్‌ను పులివెందుల ఎస్‌డిపివోగా నియమించారు.తిరుపతి పీటీసీ డిఎస్పీ మహ్మద్ షరీఫ్‌ను కడప ఎస్‌డిపివోగాను,అనంతపురం సీసీఎస్ డీఎస్పీ ఎండి భాషాను రాయచోటి ఎస్‌డిపివోగాను,డిఎస్పీ నిఘా విభాగానికి చెందిన వై.శ్రీనివాసరావును పుత్తూరు ఎస్‌డిపివోగాను,కడప దిశ డిఎస్పీ ఆర్,వాసుదేవన్‌ను పుటపర్తి ఎస్‌డిపివోగాను,తిరుపతి ఏసీబీ డిఎస్పీ కె.జనార్ధన్‌నాయుడిని నందిగామ ఎస్‌డిపివోగాను బదిలీచేసారు.

# పాడేరు ఘాట్ మలుపు వద్ద దూసుకు వెళ్లిన కారు

## - ముగ్గురు దుర్మరణం - డ్రైవర్ సహా భార్యాభర్తలు మృతి



ప్రమాద స్థలంలో మృతి చెందిన మహేశ్వరి



ప్రమాద స్థలంలో మృతి చెందిన మహేశ్వరి

పాడేరు, ఏప్రిల్ 26,ప్రభాతవార్త వంశపారపర్యంగా గంగమ్మతల్లి జాతర నిర్వహించి జాతర ముగించుకొని స్వగ్రామం ముంచంగిపుట్టు మండలం కిలగాడ నుంచి విశాఖపట్నం కారులో వెళుతున్న సమయంలో పాడేరు ఘాట్ యేసుప్రభు మలుపువద్ద కారు అదుపు తప్పి లోయలోకి దూసుకువెళ్లిన ప్రమాద సంఘటనలో ఇద్దరు సంఘటనా ప్రదేశంలో దుర్మరణం చెందగా తీవ్ర గాయంతో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని పాడేరు ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స చేస్తున్న సమయంలో మృత్యువాతకు గురయ్యారు. ఈ ప్రమాద సంఘటనలో డ్రైవర్‌తో పాటు ముగ్గురు మృతి చెందగా ఒకరి తీవ్రగాయాలు పాలు కావడంతో ప్రస్తుతం పాడేరు జిల్లా ఆస్పత్రిలో అత్యవసర చికిత్సలు పొందుతున్నారు.వివరాల్లోకి వెళితే.. ముంచంగిపుట్టు మండలం కిలగాడ గ్రామనికి చెందిన చెండా సుబ్బారావు విశాఖపట్నం ఎల్ఐసి లో డివిజన్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ కుటుంబంతో విశాఖ పెదవాల్తేర్‌లో స్థిరపడ్డారు. చెండా సుబ్బారావు వంశపారపర్యంగా కిలగాడ గ్రామంలో ప్రతీ ఏడాది గంగమ్మ తల్లి జాతర ను నిర్వహిస్తూ వస్తున్నారు.ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా వంశపారపర్యంగా నిర్వహిస్తున్న గంగమ్మతల్లి జారతను నిర్వహించడానికి ఈనెల 22వ తేదీ శనివారం తన భార్య మహేశ్వరితో కలిసి కిలగాడ గ్రామానికి వచ్చారు.ఆది,సోమ,మంగళవారాల్లో గ్రామ దేవత గంగమ్మ తల్లి పండుగను నిర్వంచారు.బుధవారం మధ్యాహ్నం కిలగాడ గ్రామం నుంచి విశాఖపట్నం ఎపి 31 ఈఆర్ 9743 నంబర్ గల తన కారులో భార్య మహేశ్వరితో పాటు భర్త చెండా సుబ్బారావు,అలాగే ముచంగిపుట్టు మండలం దుర్గాగుడా గ్రామానికి చెందిన సమరెడ్డి పూర్ణచందర్(38)తో విశాఖకు చెందిన డ్రైవర్‌తో కలిసి విశాఖ బయలుదేరారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో పాడేరు ఘాట్ యేసుప్రభు విగ్రహం మలుపువద్దకు రాగానే కారు బ్రేకులుఫెయిల్ అయ్యాయో?లేదా మలుపు వద్ద డ్రైవర్ కంట్రోల్ చేయలేక పోయారో తెలియదుగానీ స్పీడుగా వెళుతున్న కారు మలుపు వద్ద ఉన్న రక్షణ గోడను,ఐరన్‌తో ఏర్పాటు చేసిన ఇనుప రాడ్ ను కూడా ఢీ కొని సుమారు వంద అడుగులు లోయలోకి కారు దూసుకెళ్తూ బోల్తా పడింది.దీంతో కారు నడుపుతున విశాఖపట్నం కంచరపాలెంకు చెందిన కాండ్రపుఉమామహేశ్వర్‌రెడ్డి డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ ప్రమాదంలో కారు ఎయిర్ బెలూర్ ఓపెన్ అయినా డ్రైవర్ ప్రాణాలను కాపాడలేకపోయింది. ఈ ప్రమాదంలో కారు లోనుంచి బయటకు తుల్లిపోయిన ముంచంగిపుట్టుకు చెందిన చెండా మహేశ్వరి (50)అక్కడికక్కడే దుర్మరణం చెందగా చెండా సుబ్బారావు(55) కొన ఊపిరితో ఉండగా పాడేరు జిల్లా ఆస్పత్రికి 108 అంబులెన్స్‌లో తరలించి అత్యవసర చికిత్సలు అందిస్తుండగా మృతి చెందారు. కారులో ఉన్న ముంచంగిపుట్టు మండలం దుర్గాగూడ గ్రామానికి చెందిన సమరెడ్డి పూర్ణయ్య తీవ్ర గాయాలు తగలడంతో మృతి ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్సలు అందిసు న్నారు.ఈయన పరస్థితి ప్రస్తుతం పర్వాలేదని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో భార్యభర్తలు చెండా సుబ్బారావు,సమరెడ్డి మహేశ్వరి మృతి చెందటంతో కిలగాడ గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. కారు లోయలో పడిన సమయంలో విశాఖ నుంచి ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి సర్పంచ్ నరసింగరావు,టీచర్ రాజుపడాల్ పాడేరు వస్తుండగా ప్రమాదాన్ని గమనించి లోయలో పడిన కారులో ఇరుక్కున్న చెండా సుబ్బారావును, పూర్ణయ్యలను బయటకు తీసి అంబులెన్స్‌లో అత్యవస చికిత్సలకు తరలించినా చెండా సుబ్బారావు మృతి చెందడం బాధాకరం.ఇదిలా ఉండగా వీరు గానీ ఈ ప్రమాదాన్ని చూడక పోతే లోయలోకి పడి ఉన్న కారులో వారంతా మృతి చెందేవారని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కారు ప్రమాదం సంఘటనపై పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు హుటాహుటినా సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.డ్రైవర్ మృతదేహాన్ని,మహిళ మహేశ్వరి మృతదేహాన్ని బుధవారం రాత్రి జిల్లా ఆస్పత్రి పోస్టు మార్టం నిమిత్తం తరలించారు.



## అందరికి మంచి జరగాలి

### - తెలంగాణ ఎంపి ఉత్తమకుమార్

తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి: తెలుగు రాష్ట్రాల ప్రజలకు అందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ, రానున్న రోజుల్లో ప్రజలు కూడా సదభిప్రాయంతో ముందుకు నడుస్తారని తెలంగాణా కాంగ్రెస్ ఎంపి ఉత్తమకుమార్ తెలిపారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసదాలు అందజేశారు.

# అమరావతిలోని పేదలంటే చంద్రబాబుకు కడుపుమంట

## తాడికొండ నియోజవకర్గ వైఎస్సార్సీ నేత శృంగారపాటి సందీప్

సచివాలయం, ఏప్రిల్26, ప్రభాతవార్త: అమరావతి రాజధాని ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చోటు లేదా.. తొలి నుంచి అమరావతి ప్రాంతంలోని ఎస్సీ, ఎస్టీల పట్ల చంద్రబాబు ఎందుకింత వివక్షత వైఖరిని చూపుతున్నారో చెప్పాలని తాడికొండ నియోజవరవ్గ వైఎస్సార్ సీపీ నేత శృంగారపాటి సందీప్ అన్నారు. చంద్రబాబు ఉమ్మడి గుంటూరు జిల్లాల పర్యటన నేపథ్యంలో రాజధాని ప్రాంతానికి చెందిన వైఎస్సార్ సీపీ నేత సందీప్‌ను పోలీసులు మంగళవారం హౌస్ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శృంగారపాటి సందీప్ మాట్లాడుతూ అమరావతి ప్రకటన దగ్గర నుంచి ఇప్పటి వరకు అమరావతి ప్రాంతంలో పేదల పట్ల చంద్రబాబు వివక్షత చూపుతున్నారని మండిపడ్డారు. పట్టా భూములకు ఎక్కువ ప్యాకేజీ, అసైన్డ్ భూములకు తక్కువ ప్యాకేజీ అంటూ దేశంలో ఎక్కడా లేని విధంగా చట్టం చేసి పేదల కడుపుకొట్టాడన్నారు. సీఎం జగన్ ముఖ్యమంత్రి అయ్యాక పేదలకు రూ.2500 నుంచి రూ.5000కు నిరుపేద పరిహార భృతి పెంచి.. పట్టా భూముల కంటే అదనంగా అసైన్డ్ భూములకు ప్యాకేజీ ప్రకటించి అసెంబ్లీ సాక్షిగా సీఆర్‌డీఏ చట్ట సవరణ చేస్తే టీడీపీ నేతలతో చంద్రబాబు కోర్టుల్లో అడ్డుకుంది నిజం కాదా అని ప్రశ్నించారు. తాజాగా అమరావతి ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే టీడీపీ నేతల ద్వారా కోర్టుల్లో అడ్డుకుంటుంది కూడా చంద్రబాబే అన్నారు. పేదలంటే చందద్రబాబుకు ఇంత కడుపు మంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలోని పేదలకు మంచి చేయాలని సీఎం జగన్ పరితపిస్తుంటే చంద్రబాబు ఎన్ని రకాలుగా అడ్డుకోవాలో అన్ని విధాలుగా అడ్డుకుంటున్నాడని మండిపడ్డారు.

గతంలో అమరావతి ప్రాంతంలోని పేదలు కన్నెర్ర చేస్తే తాడికొండ సీటు వైఎస్సార్ సీపీ ఎలా గెలిచిందో చంద్రబాబు చూసాడని.. మరోసారి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు తాడికొండలో టీడీపీకి బుద్ధి చెప్పాడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాజధాని ప్రాంతంలో కేవలం అగ్రవర్ణాల వారే ఉండాలనేది చంద్రబాబు అభిమతమన్నారు. రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలాల విషయంలో చంద్రబాబు తీరుకు నిరసనగా చంద్రబాబు రాజధాని ప్రాంతంలో తిరిగితే ఖచ్చితంగా నిలదీస్తామని హెచ్చరించారు.

# తహశీల్దార్ కార్యాలయంలో ఎసిబి తనిఖీలు



జలుమూరు (శ్రీకాకుళం జిల్లా), ఏప్రిల్ 26 ప్రభాతవార్త స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో ఎసిబి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎసిబి సిఐ కె.భాస్కరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా టోల్‌ఫ్రీ ద్వారా ఎక్కువ ఫిర్యాదులు చేసిన తహశీల్దార్ కార్యాలయాలను తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సర్వీసులను ప్రజలకు ఏ విధంగా అందిస్తున్నారు అనే విషయాన్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసిబి సిఐ సత్యారావు, స్థానిక తహశీల్దార్ బి.సత్యం తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మైనర్‌బాలికపై అత్యాచారం, నిందితుడు అరెస్టు

తణుకు-ప్రభాతవార్త. 13ఏళ్ళ బాలికను గర్భవతిచేసిన ఆటో డ్రైవర్ ఘటన తణుకులో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పట్టణానికి చెందిన 7తరగతి చదువుతున్న బాలికను మాయమాటలతో లోబరుచుకోని ములగల దుర్గాప్రసాద్ పలుమార్లు అత్యాచారం చేసాడు.ఇంటి పక్కన అద్దేకు ఉంటున్న దుర్గాప్రసాదు గత మూడు నెలలుగా పలుమార్లు అత్యాచారనికి పాల్పడినట్లు బాధితురాలు పోలిసులకు ఫిర్యాదు చేసింది.బాలిక ఆరోగ్యం క్షిణించడంతో బాలిక తల్లి ప్రవేటు హస్పటల్ చూపించింది.బాలిక గర్భందాల్చినట్లు వైద్యులు వెల్లడిచండతో బాలిక తల్లి పోలిసులకు ఫిర్యాదు చేసింది.నిందితుడు దుర్గాప్రసాదును పోలిసులు అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టారు.నిందుతుడుపై ఫోక్సో ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటి కేసుతో పాటు పలుసేక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసారు.నరసాపురం డిఎస్‌పి మనోహరచారి పర్యవేక్షణలో తణుకు పట్టణ సిఐ ముత్యాల సత్యనారాయణ దర్యాప్తు చేస్తున్నారు.



## పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టేదాకా ఉద్యమం: ఆర్.కృష్ణయ్య

గుంటూరు, ఏప్రిల్ 26, ప్రభావతార్త ప్రతినిధి: పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టి చట్ట సభల్లో 60శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రత్వశాఖ ఏర్పాటుచేయాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించాలని డిమాండ్ దేశ వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు.. బుధవారం గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన కేంద్రంలో జరిగదిన బిసి సంక్షేమ సంఘం సమావేశానికి రాష్ట్ర బిసి యువత అధ్యక్షుడు గూడూరి నాని అధ్యక్షత వహించారు. 6 వేలకు పైగా హాజరైన ఈ సభకు స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా, ఎపి నిరుద్యోగ జోన్ చైర్మన్ నీలం వెంకటేశ్, ఓబిసి రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్ ప్రసంగించారు. బిసిలకు రాజ్యాధికారంలో వాటా కోసం జరిగే ఈ మహాధర్మ పోరాటంలో బిసి లందరూప పార్టీలకు అతీంగా పాల్గొనాలని కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఇక ముందు జరిగే బిసిల ఉద్యమం రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బిసిల పేరు మీద ఓ సభ పెట్టినా, ఉద్యమం జరిగినా చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలనే లక్ష్యంగా సాగాలని పిలుపునిచ్చారు. బిసి కులాల వారు కొన్ని వేల సంవత్సరాలుగా తమ కుల వృత్తులద్వారా దేశ సంపద సృష్టించి సమాజాన్ని బతికించారని, నడిపించారని అన్నారు. నేడు ప్రజాస్వామ్య వ్యవస్థలో జీవిస్తున్నామని, అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక, వ్యాపార , వాణిజ్య పారిశ్రామిక, కాంట్రాక్టర్ రంగాల్లో జనాభా ప్రకారం వాటా ఇవ్వాలని అన్నారు. కానీ 75 సంవత్సరాల కాలంలో ఏ రంగంలో కనీస వాటా కూడ లభించలేదని, దేశ సంపద సృష్టించారు కానీ, సందపలో వాటా లభించలేదన్నారు. పార్టీలు మాటున అధికారం చాటున అగ్రకులాలు బిసి కులాలను అణిచిపెట్టారని, కానీ ఒకే ఒక ఆంధ్రప్రదేశ్ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు అన్నిరంగాల్లో వాటా ఇచ్చారన్నారు.. రాజకీయ రంగంలో బిసిలకు 50శాతం వాటాను అన్నిస్థాయిల్లో ఇచ్చార్నారు. కాగా బిసిలకు రాజకీయ రిజర్వేషన్ల పెట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈసందర్భంగా పలు తీర్మానాలను ఆమోదించారు. పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టి చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనాభా గణనలో బిసి కుల గణన చేపట్టాలని వంటి పలు తీర్మానాలను ఆమోదించారు.

# ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన టిడిపి నేతలు



నెల్లూరు ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా జలవనరుల శాఖలో అవినీతి గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ నాలుగేళ్ళలో తారాస్థాయికి చేరుకుందని, దాదాపు 100కోట్ల పైచిలుకు ప్రభుత్వ నిధులు వైసీపీ నేతల జేబుల్లోకి చేరిపోయాయని, ఈ అవినీతి అంతా మంత్రి కాకాణి, మాజీమంత్రి అనిల్‌తోపాటు వైసీపీ ఎమ్మెల్యేలు, నాయకులు కనుసన్నల్లో జరుగుతోందని తెలుగుదేశం పార్టీ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర ఆరోపించారు. బుధవారం ఉదయం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ నాయకులు, తెలుగురైతు నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి రామలింగాపురం వద్ద ఉన్న జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీరు కార్యాలయాన్ని ముట్టడించి కార్యాలయం ఎదుట ఫ్లెక్సీలతో ప్రభుత్వ అవినీతిని ఎండగట్టి నిరసన ప్రదర్శన, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీకు కృష్ణమోహన్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వివిధ అంశాలపై సోమిరెడ్డి, రవిచంద్రలు ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం నేతలు కృష్ణమోహన్‌ను రానున్న 10రోజుల్లో తమకు జలవనరుల శాఖకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందచేయాలని, లేనిపక్షంలో పదిరోజుల తరువాత భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యాలయాన్ని ముట్టడించడమే కాకుండా ఇక్కవ నిరవధిక ధర్నా కార్యక్రమాన్ని చేపడతామన్నారు. సోమిరెడ్డి, రవిచంద్ర విలేఖరులతో మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళలో ప్రధానంగా జలవనరుల శాఖలో అవినీతికి హద్దుపొద్దు లేకుండా పోయిందన్నారు. ఎక్కడ చూసినా అవినీతి రాజ్యామేలుతోందన్నారు. వందల కోట్ల రూపాయలు ప్రజాసొమ్మును వైసీపీ అవినీతిపరుల జేబుల్లో చేరిపోతుండడం, దానికి ఇరిగేషన్ శాఖ అధికారులు వత్తాసు పలకడం క్షమించరాని నేరమన్నారు.

# నరసాపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి సోదాలు

నరసాపురం-ప్రభాతవార్త. నరసాపురం సబ్‌రిజస్టార్ కార్యలయంపై ఏసిబి మెరుపుదాడి చేసింది.కార్యలయం పరిసరా ప్రాంతంల్లోనే సిబ్బంది ఉండి జరుగుతున్న రిజిస్టేషన్‌లు లావాదేవిల గుట్టును బాగ గుర్తించి సాయింత్రం 4-5గం.లమద్యలో ఒక్కసారిగా దాడి చేసారు.రిజస్టార్ బయటి వెళ్లిపోతున్న సమయంలో ఆయనను పట్టుకోని కార్యలయంలోపలికి తీసుకువెళ్ళరు.

ఏసిబి డిఎస్‌పి సిబ్బంది ఒక్కసారిగా తనీఃలు చేసారు.ప్రాథమిక సమాచారం మేరకు 50వేల రూపాయలు వరకు కార్యలయం దోరకాయిని సమాచారం.కోంతమంది దస్తవేజులు రాసే లేఖర్లును కుడా కార్యలయంలో డిఎస్‌పి ప్రశ్నించారు.కోంత మంది లేఖర్లు వద్ద ఉన్న నగదును స్వాధీనం చేసుకోన్నారు.రిజిస్టేషన్ నిమిత్తం వచ్చిన పార్టీలను ఏవరికైన లంచాలు ఇచ్చారా అని ఏ మేరకు డిమాండ్ చేసారు అనే ప్రశ్నలను వారిని అడిగి సమాదానలు రాబట్టరు.సబ్ రిజిస్టార్ ఎం.వీరభద్రరావు కార్యలయ సిబ్బంది ఈ సమయంలో కార్యలయంలో ఉన్నరు.రాత్రి 10గం.ల వరకు ఏసిబి దార్యప్తు కోనసాగింది

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై అవినీతి నిరోధకశాఖ దాడులు

కందుకూరు(నెల్లూరు), ఏప్రిల్ 26,ప్రభాతవార్త శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై అవినీతి నిరోధకశాఖ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు.ఆకస్మికంగా తనిఖీలు చేశారు.దీంతో కార్యాలయ సిబ్బంది బిత్తరపోయారు. బయట ఉన్న స్టాంప్ వెండర్లు తలుపులు వేసుకుని పరారైయ్యారు.ఏసిబి అధికారులు కార్యాలయం వద్దకు చేరుకోవడంతో సిబ్బంది సైతం పరుగులు పెట్టారు.రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ఆరుచోట్ల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు,రెండుచోట్ల తహశీల్దార్ కార్యాలయాలపై ఏసిబి అధికారులు ఒకే కాలంలో తనిఖీలు చేపట్టారు.ఇందులో భాగంగా బుధవారం మధ్యాహ్నం 3:30గంటల సమయంలో కందుకూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై 11మంది ఏసిబి అధికారులు తనిఖీలు చేపట్టారు.నెల్లూరు ఏసిబి డిఎస్పీ జె.మోహన్‌రావు ఆధ్వర్యంలో నలుగురు సీఐలతో పాటు పలువురు సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.రిజిస్ట్రార్ కార్యాలయంలోకి వెళ్లి రిజిస్ట్రేషన్ జరిగే పత్రాలను స్వాదీనపరుచుకున్నారు.రికార్డులను పరిశీలిస్తున్నారు.ఈ క్రమంలో 1లక్షా30వేల రూపాయల నగదు కార్యాలయంలో స్వాదీనపరుచుకున్నట్లు ఏసిబి అధికారులు పేర్కొన్నారు.క్రయ,విక్రయాలకు సంబంధించి రికార్డులు క్షుణంగా పరిశీలిస్తున్నారు.రాత్రి 7గంటల వరకు ఈ పరిశీలన జరిపారు.గతంలో జరిగిన రిజిస్ట్రేషన్ల వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అక్కడకు వచ్చిన వారిని విచారించారు.కాగా సబ్‌రిజిస్ట్రార్ సుల్తాన్ గత రెండు రోజులుగా సెలవుపై వెళ్లి ఉన్నారు.కందుకూరు కార్యాలయ సిబ్బందిపై కొందరు ఫిర్యాదు చేసినట్లు ఇందులో భాగంగా తనిఖీలకు వచ్చామని ఏసిబి సిబ్బంది పేర్కొన్నారు.కాగా కార్యాలయం బయట స్టాంప్ వెండర్లు కొందరు కార్యాలయ సిబ్బందిపై తరుచూ ఫిర్యాదు చేస్తున్నారు.అయితే రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల ఈ దాడులు జరగడం గమనార్హం.

# ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులను, ఎఆర్‌ఒలను నియమించాలి: రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : రానున్న ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను ఏఆర్‌ఓలను నియమించేందుకు ప్రతిపాదనలను ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం నిర్ధేశించి నమూనాలో మూడు రోజులలో పంపించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం హైద్రాబాద్ నుండి జిల్లా కలెక్టర్‌లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ ఒకటి నుండి ఈవిఎం, వివిప్యాట్ల ఎఫ్.ఎల్.సి నిర్వహించాలని రాజకీయ పార్టీలకు ముందస్తు సమాచారం అందించి వీడియో రికార్డింగ్ నిర్వహిస్తూ ఎఫ్ఎల్‌సిపూర్తి చేయాలని అన్నారు. ఎఫ్ఎల్‌సి నిర్వహణ అవసరమైన సామాగ్రిని తీసుకునేందుకు ప్రతి జిల్లా నుంచి నోడల్ అధికారి నియమించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం ఉద్యోగులకు సిబ్బంది శిక్షణ అందించేందుకు రాష్ట్ర స్థాయి,జిల్లాస్థాయి మాస్టర్ ట్రయినర్ల నియామక ప్రతిపాదనలు ఏప్రిల్ నెలాఖరు వరకు అందించాలని అన్నారు.ఫోటో సిమిలర్‌ఎంట్రి కింద తొలగించిన ఓట్ల వివరాలు, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలన పురోగతిపై జిల్లాల వారిగా ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి ఓటర్ నమోదు చేరికలు తొలగింపు దరఖాస్తులు పరిష్కారంపై వివరిస్తూ మినెట్స్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ ఒకటినాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తూ సప్లిమెంటరీ ఓటరు జాబితా విడుదల చేయాలని,జిల్లాలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఓటరుగా నమోదు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో గత అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఓటింగ్ తక్కువ జరిగిన నమోదయిన ప్రాంతాల్లో ఓటరు ప్రాముఖ్యత కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించేందుకు ప్రణాళిక తయారుచేసుకోవాలని, జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో స్వీప్ యాక్టివిటిస్ కోసం ప్రత్యేక శ్రద్ద వహించాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిబంధనలు పకడ్బందీగా పాటిస్తూ సకాలంలో నిర్దేశిత ఎన్నికల పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

# ఎసిబి వలలో మేడికొండూరు తహశీల్దార్

## -కారు డ్యాష్‌బోర్డు లోని రూ.1,04,700 నగదు

మేడికొండూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: స్థానిక తహశీల్దార్ కార్యాలయంపై బుధవారం ఎసిబి డిఎస్పీ ప్రతాప్ ఆధ్వర్యంలో అధికారులు మెరుపుదాడిచేశారు.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1440 నెంబర్‌తోపాటు స్పందనకు మేడికొండూరు మండల తహశీల్దార్ కార్యాలయంపై బాధితుల నుంచి అనేక ఫిర్యాదులు వెల్లువెత్తినట్టు ఎసిబి డిఎస్పీ ప్రతాప్ తెలిపారు.. దీనిలో భాగంగా బుధవారం మేడికొండూరు మండల తహశీల్దార్ కార్యాలయంపై మెరుపుదాడులు నిర్వహించగా, తహశీల్దార్ వ్యక్తిగత కారు డాష్ బోర్డులో అక్రమంగా ఉన్న రూ.1,04,700 నగదును స్వాధీనం చేసుకున్నట్టు డిఎస్పీ తెలిపారు.. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలను తహశీల్దార్ కరుణకుమార్ చూపలేకపోయారని, డిఎస్పీ తెలిపారు.. నిర్ణీత గడువులో పూర్తిచేయాల్సిన అర్జీలను ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో దీనికి గల కారణాలను తహశీల్దార్ ద్వారా వివరణ తీసుకుని కార్యాలయాన్ని సోదా చేస్తున్నట్టు డిఎస్పీ తెలిపారు..

గతంలో రికార్డు అసిస్టెంట్‌గా తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించిన కరుణకుమార్ మండలంలో తనకున్న పరిచయాలతో ప్రతి ఒక్క గ్రామానికి మధ్యవర్తులను నియమించుకుని వీరి ద్వారా అర్జీదారుల నుండి వసూళ్లకు పాల్పడుతున్నట్టు గ్రామస్థులు పెద్దఎత్తున ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు..

ఈ దాడులలో ఎసిబి సిఐ రవిబాబు, అంజిబాబు, సురేష్‌బాబు, మన్మధరావు, ఎస్ఐ శ్రీనివాసమూర్తి, ఎఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుల్, ఎసిబి సిబ్బంది పాల్గొన్నారు.

# తుని సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో ఎసిబి సోదాలు

తుని, ఏప్రిల్ 26, (ప్రభాతవార్త ): తుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి నిరోధకశాఖ అధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు. పదిమంది సిబ్బందితో కూడిన అవినీతి నిరోధకశాఖ అధికారుల బృందం కార్యాలయంలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సుమారు 5గంటల పాటు ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించిన అనంతరం కార్యాలయ సిబ్బందిని వివిధ అంశాలపై ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏసీబీ అడిషనల్ డీఎస్పీ సిహెచ్ సౌజన్య మాట్లాడారు. బాధితులు తుని సబ్ రిజిస్టర్ కార్యాలయంపై గ్రీవెన్స్ ద్వారా ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోదాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యాలయంలో అనధికారికంగా రూ.40వేల 850 రూపాయల నగదును ప్రాథమికంగా గుర్తించడం జరిగిందన్నారు. అనధికార వ్యక్తులు కొందరు కార్యాలయంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పూర్తిస్థాయిలో సోదాలు నిర్వహించిన అనంతరం బాధ్యులను గుర్తించి కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సోదాలలో అడిషనల్ ఎస్పీ సౌజన్య, సిఐలు పుల్లారావు, వాసుతో పాటు పదిమంది సిబ్బంది పాల్గొన్నారు.

# అరంగేట్రంలోనే సిక్సర్ సాధించిన అర్జున్ టెండూల్కర్



**అహ్మదాబాద్:** ఐపిఎల్‌లోభాగంగా అహ్మదాబాద్ మోడీ స్టేడియంలో గుజరాత్ ముంబయి జట్లమధ్య జరిగినపోటీలో దిగ్గజ క్రికెటర్ సచిన్ తనయుడు అర్జున్‌టెండూల్కర్ ఒక రికార్డుసాధించాడు. ఈ సీజన్‌లోనే ఐపిఎల్‌లో అరంగేట్రం చేసిన జూనియర్ టెండూల్కర్ తొలిసిక్సర్ కటొట్టాడు. తొమ్మిదోనెంబరుగా బ్యాటింగ్‌కు వచ్చిన అర్జున్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో బంతిని స్టాండ్స్‌లోకి పంపించాడు. ఈ మ్యాచ్‌లో తొమ్మిది బంతులాడిన జూనియర్‌సచిన్ 13 పరుగులుచేసి మోహిత్ బౌలింగ్‌లోనే ఔట్ అయ్యాడు. బౌలర్‌గా ఆకట్టుకున అర్జున్ బ్యాటింగ్‌లోనూ ఆకట్టుకోవడంపై సచిన్‌ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేస్తున్నారు. మ్యాచ్‌లో అర్జున్ టెండూల్కర్ సిక్సరే హైలైట్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.

బ్యాటింగ్‌లోప్రమో షన్ ఇవ్వాలని చెపుతున్నారు. అర్జున్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకుపంపితే ముంబయి జట్టుకు మంచి మేలుజరు గుతుందని సిఫారసులు పోస్టులుపెడుతున్నారు. తండ్రిలాగే తనయుడు కూడా అంటూ ట్వీట్లు వైరల్ అవుతున్నాయి. సచిన్ టెండూల్కర్ తొలిసిక్స్, అర్జున్ టెండూల్కర్ తొలిసిక్స్ కొట్టిన ఫోటోలు షేర్‌చేస్తున్నారు. 2008 మే 14వ తేదీ సచిన్ తొలిసిక్స్ కొట్టాడని, అర్జున్‌టెండూల్కర్ 2023 ఏప్రిల్ 25న తొలిసిక్స్ కొట్టాడని సోషల్‌మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి.

# డబ్ల్యుటిసి ఫైనల్ ప్రాక్టీస్ విస్మరించిన టీమిండియా!




**ముంబయి:** టీమిండియాకెప్టెన్ రోహిత్ శర్మ మాట తప్పాడని ప్రచారం. ఐపిఎల్ మోజులోపడి టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్స్ సన్నాహకాలను గాలికొదిలేసాడని విమర్శలుపెరిగాయి. ఐపిఎల్ 2023సీజన్‌ముగిసిన వెంటనే టీమిండియా ఇంగ్లండ్ వేదికగా ఆసీస్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్ మ్యాచ్ ఆడాలి. జూన్ ఏడునుంచి 11 తేదీలమధ్య లండన్‌లోని ఓవల్ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్‌జరుగుతుంది. పదేళ్లుగా టీమిండియా ఒక్క ఐసిసి టైటిల్‌కూడా గెలవలేదు. 2013 ఛాంపియన్స్‌ట్రోఫీ విజయం తర్వాత 2015 వన్డేప్రపంచకప్ సెమీఫైనల్, 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్, 2019 వన్డేప్రపంచకప్ సెమీఫైనల్, 2021 టి20 ప్రపంచకప్ లీగ్‌దశలోనే తిరిగి వచ్చేసింది. 2021 వరల్డ్‌టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌తోపాటు 2022 టి20 ప్రపంచకప్‌లోనూ సెమీస్‌లోనే ఓటమి పాలయింది. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీని సాధించి డబ్ల్యుటిసి ఫైనల్ చేరిన టీమిండియా ఈమ్యాచ్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చెప్పింది. డబ్ల్యుటిసి టైటిల్ గెలిచి ఐసిసిట్రోఫీలలేమిని భర్తీచేస్తామని కెప్టెన్ రోహిత్ అన్నాడుకూడా. ఐపిఎల్ సీజన్ జరుగుతున్నా డబ్ల్యుటిసి ప్రిపరేషన్స్ కొనసాగుతాయని ఆటగాళ్ల వర్క్‌లోడ్‌ను బిసిసిఐ ప్రత్యేకంగాపర్యవేక్షిస్తుందనికూడా చెప్పాడు. పేసర్లు ఏజట్టులో ఉన్నా డ్యూక్‌బాల్స్‌తో నెట్‌ప్రాక్టీస్‌చేస్తారన్నాడు. ఐపిఎల్‌కారణంగా డబ్ల్యుటిసి ఫైనల్‌కుఎలాంటి లోటురాకుండాచూస్తామన్నాడు. కానీ ఐపిఎల్‌ప్రారంభం అయిన వెంటనే ఈ మాటలన్నీ రోహిత్ మరిచిపోయాడు. డబ్ల్యుటిసి ప్రిపరేషన్స్ మరిచిపోయాడన్న విమర్శలు వెల్లువెత్తారు. అలాగే బిసిసిఐకూడా పెద్దగా పట్టించుకన్నట్లు లేదు,. డబ్ల్యుటిసి ఫైనల్ జట్టును కూడా ముందురోజే ప్రకటించింది. నాకౌట్‌చేరిన జట్లలోని ఆటగాళ్లు ఇంగ్లండ్ బయలుదేరి టీమిండియా ప్రాక్టీస్ క్యాంప్‌లో పాల్గొంటారని బోర్డు వర్గాలు తెలిపాయి. 23నుంచి ఈప్రాక్టీస్ క్యాంప్ మొదలవుతుందని కోచ్‌రాహుల్‌ద్రవిడ్ 20నే ఇంగ్లండ్ బయలుదేరుతారని సమాచారం. మరోవైపు ఆసీస్‌మాత్రం తమ ఆటగాళ్లను ఇంగ్లండ్ పంపించి కౌంటీక్రికెట్ ఆడిస్తోంది. ఐపిఎల్ ఆడుతున్న క్రికెటర్లను మే 20లోపు ఇంగ్లండ్‌చేరాలని ఆదేశించింది.




# విక్టరీ ట్రాక్‌పైకి సిద్ధమవుతున్న రాజస్థాన్

## నేడు సిఎస్కేతో రాజస్థాన్ రాయల్స్ ఢీ

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో వరుసగా రెండుమ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసిన రాజస్థాన్‌రాయల్స్ మరో ఆసక్తికర పోరుకు సిద్ధం అవుతోంది. సొంతగడ్డపై గురువారం చెన్నై సూపర్ కింగ్స్‌తో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధం అవుతోంది. ఆర్సీబీతో గత మ్యాచ్‌లో త్రుటిలో విజయం చేజార్చుకున్న రాజస్థాన్ చెన్నైతోజరిగే మ్యాచ్‌లో గెలుపొంది మళ్లీ విజయాల ట్రాక్‌లోకి రావాలనిచూస్తోంది. మరోవైపు చెన్నై సూపర్‌కింగ్స్ వరుసవిజయాలతోజోరుమీద ఉంది.

ఇరుజట్లమధ్య గురువారంనాటిపోరు ఉత్కంఠభరితంగా మారుతోంది. రాజస్థాన్ ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతోంది. ఆర్సీబీతో దేవదత్ పడిక్కల్ అర్ధసెంచరీతో చెలరేగడంతో రియాన్‌పరాగ్‌మరోసారి బెంచ్‌కే పరిమితం అవుతాడు. తొలి మ్యాచ్‌ల్లో వరుసగా అవకాశాలు అందుకున్న రియాన్‌పరాగ్ దారుణంగా విఫలం అవడంతో జట్టునుంచి తప్పించారు.

గత రెండుమ్యాచ్‌ల్లోరాజస్థాన్ ఓడినా ఆతడినిమళ్లీ జట్టులోకి తీసుకొచ్చే ప్రయత్నం రాజస్థాన్ టీమ్‌మేనేజ్‌మెంట్‌చేయకపోవచ్చు. ఓపెనర్లుగా జోస్ బట్లర్, యశస్విజైస్వాల్‌లు అదిరిపోయే ఆరంభాలు అందిస్తున్నారు. అయితే రెండు మ్యాచ్‌ల్లో జోస్‌బట్లర్ ఘోరంగా విఫలం అయ్యాడు. దీనితో జట్టు ఛాన్స్‌లు దెబ్బతీసింది. ఫస్ట్‌డౌన్‌లో సంజూశాంసన్ ఆడుతుండగా నాలుగోస్థానంలో దేవదత్‌పడిక్కల్ బరిలోకి వస్తున్నాడు. ఐదో స్థానంలో షిమ్రాన్ హెట్‌మెయిర్, ఆరోస్థానంలో ధృవ్ జురేల్ ఫినిషర్‌పాత్రలో ఉన్నారు.

విధ్వంసకర బ్యాటింగ్‌తో రాజస్థాన్‌కు విజయాలు తెచ్చిన హెట్మెయిర్‌ఖ గత మ్యాచ్‌లో నిరాశపరిచాడు. ఆతడు బ్యాట్ వదిలితే రాజస్థాన్‌కు తిరుగుండదు. స్పిన్నర్లుగా రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్ ఆడుతుంటే పేసర్లుగా ట్రెంట్‌బౌల్ట్, సందీప్‌శర్మ, జాసన్ హోల్డర్‌లు బరిలోకి దిగనున్నారు.

సిఎస్కేతో రాజస్థాన్ తుదిజట్టు జోస్ బట్లర్, యశస్విజైస్వాల్, సంజూశాంసన్, దేవదత్‌పడిక్కల్, షిమ్రాన్ హెట్మెయిర్, ధృవ్‌జురేల్, రవి చంద్రన్ అశ్విన్, జాసన్ హోల్డర్, ట్రెంట్‌బౌల్ట్, సందీప్‌శర్మ, యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారు.

# నాలక్ నా మేహా!

## బ్యాటింగ్‌లో నా క్రెడిట్ అంతా ఆమెదే: అక్షర్‌పటేల్

**న్యూఢిల్లీ:** ఢిల్లీకేపిటల్స్‌కు దక్కిన రెండు వరుసవిజయాలతో మంచి జోరుమీద ఉంది. సన్‌రైజర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో అటు బ్యాట్‌తో పాటు బంతితోను మంచి ఆటను ప్రదర్శించిన అక్షర్‌పటేల్ విజయంలో కీలకపాత్రపోషించాడు. 34 పరుగులుచేసి జట్టు గౌరవప్రదమైన స్కోరుసాధించడంలో అక్షర్‌సపోర్టు ఎంతో ఉంది. ఆ తర్వాత రెండు వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. విజయంపై జట్టుపేసర్‌ముఖేష్‌కుమార్‌తో



అక్షర్‌మాట్లాడుతూ ఈక్రెడిట్ అంతా తన భార్య మేహాకు దక్కుతుందన్నాడు. లేడీ లక్ అవును నా విజయాల వెనుక రహస్యం ఆమే. అలాగే ఆటతీరుపై నా కాన్ఫిడెన్స్. గత ఏడాదిగా నా బ్యాటింగ్ సామర్థ్యంపై నాకు విశ్వాసం పెరిగింది. దీన్ని ఇలాగే కొనసాగిస్తాను. నిలకడగా ఫామ్‌ను ముందుకు తీసుకువెళతా. ఇక నా లేడీ లక్.ఓ డైటీషియన్‌కూడా. అంటూ అక్షర్ వివరించాడు. ఇందుకు సంబంధించిన విడియోను ఐపిఎల్ ట్విట్టర్‌లో పంచుకుంది. ఈ ఏడాదిజనవరిలో అక్షర్ మేహా వివాహబంధంతో ఒక్కటి అయిన సంగతి తెలిసిందే. రెండు వికెట్లు పడగానే ఇక బ్యాటింగ్ వంతు వచ్చిందని, డగౌట్‌లో కాఫీ ఆర్డర్‌చేసానని, నా చేతిలో కాఫీ కప్పు ఉండగానే ఇద్దరుక్రికెటర్లు పరుగున వచ్చి భాయ్ నీవంతు వచ్చింది. బ్యాటింగ్‌కువెళ్లు అన్నారు. కాఫీకూడా చల్లారింది. నేను బ్యాటింగ్‌కువెళ్లానని ఆరోజు అనుభవాన్ని అక్షర్ గుర్తుచేసుకున్నాడు. ఇక ఢిల్లీ కేపిటల్స్ తర్వాత మరోసారి హైదరాబాద్‌జట్టుతోనే తలపడుతోంది. ఈమ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఆటతీరు ఎలా ఉంటుందన్నది వేచిచూడాల్సిందే.

# మేరా భాయ్, మేరాజాన్..

## సారా సపోర్టు ఎవరికి గిల్‌కా, అర్జున్‌కా?



**ముంబయి:** టీమిండియా ఆటగాడు గుజరాత్‌టైటాన్స్ ఓపెనర్ శుభ్‌మన్‌గిల్, సచిన్ ముద్దుల తనయ సారా టెండూల్కర్‌లమధ్య మంచి ఫ్రెండ్‌షిప్ ఉన్నమాట నిజమే సోషల్‌మీడియాలో వీరిద్దరికీ మంచి ఫాలోయింగ్ ఉంది. గిల్, సారాలు ప్రేమాయణం సాగిస్తున్నారని ఎప్పటినుంచోప్రచారం జరుగుతోంది. వీరిద్దరూ ఎప్పుడూ స్పందించకపోయినా వీరిపై సోషల్‌మీడియాలో పోస్టులు తెగ వైరల్ అయ్యాయి. గిల్ మంచిఫామ్‌లో ఉన్నపుడల్లా సారాపేరు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. గుజరాత్ ముంబయి మ్యాచ్ తర్వాత వీరిద్దరిపై మళ్లీట్రోలింగ్ మొదలయింది. సారా సోదరుడు అర్జున్ ఈసీజన్‌లోముంబయి తరపున అరంగేట్రంచేసాడు. గిల్ గుజరాత్ టైటాన్స్ తరపున ఓపెనర్‌గా ఉన్నాడు. ఈపోరులో గిల్, అర్జున్ టెండూల్కర్ ప్రత్యర్థులుగా బరిలోకి దిగారు. గుజరాత్ ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో అర్జున్ వేసిన బంతులను గిల్ ఎదుర్కొన్నాడు.ఆ తర్వాత మళ్లీ ఛాన్స్‌రాలేదు. ముంబయి మ్యాచ్‌లో సారా ఎవరికి సపోర్టుచేసిందంటూ నెటిజన్లు ట్విట్టర్‌లోమీమ్స్ వైరల్‌చేస్తున్నారు. సారా సపోర్టు సోదరుడికా లేదా బాయ్‌ఫ్రెండ్‌కా అంటూ కామెంట్లు పెట్టారు. ఎవరికి సపోర్టుచేయాలో తెలియక గందరగోళంలో ఉందంటూ నెటిజన్లు మీమ్స్‌పోస్టుచేస్తున్నారు. ఈమ్యాచ్‌లో గిల్ అర్ధసెంచరీచేయగా సారా సంతోషపడిందంటూ సినిమాల్లోని క్లిప్పింగ్‌లను ఎడిట్‌చేసి సందర్భానికి అనుగుణంగా మార్చి పోస్టులుపెట్టారు. ముంబయి, గుజరాత్ జట్లు రెండూ గెలవాలని సారా కోరుకుంటున్నట్లు మీమ్స్ సృష్టించి వదులుతుండటం విశేషం.

# లక్షల కోట్లతో బంగారం కొంటున్న ఆర్‌బిఐ


**ముంబై, ఏప్రిల్ 26:** కరోనా తర్వాత ఆర్థిక వ్యవస్థలో రిస్క్ అవర్షన్ ఏర్పడింది. దీని వల్ల ఆర్థికవ్యవస్థలు తీవ్రంగా ప్రభావితం అవుతాయి. ఇలాంటి అనిశ్చితులను ఎదుర్కోవడంలో బంగారం కీలక పాత్ర పోషిస్తుంది. ఇలాంటి ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొనేందుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన వద్ద బంగారం నిల్వలను పెంచుకుంది. ఆర్‌బిఐ డేటాను పరిశీలిస్తే మార్చి 2020లో విదేశీ నిల్వల్లో కేవలం బంగారం వాటా 6 శాతంగా ఉంది. అయితే మార్చి 24, 2024న రిజర్వ్ బ్యాంకు బంగారం నిల్వలు 7.85 శాతానికి పెరిగాయి. అంటే విలువ ప్రకారం రూ.2.09లక్షల కోట్లు విలువైన బంగారం 2020లోఉండగా, ప్రస్తుతం దాదాపు రూ.3.75లక్షల కోట్ల ఖరీదైన గోల్డ్ ఉంది. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు కొనసాగుతున్న తరుణంలో చాలా దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారం నిల్వలను పెంచుకునేందుకు చర్యలు చేపడుతున్నాయి. 2022లో ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు తమ నిల్వలకు దాదాపు 70 బిలియన్ డాలర్ల విలువైన 1,136 టన్నుల బంగారాన్ని జోడించాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ డేటా వెల్లడించింది. అనిశ్చితితో కూడిన ఆర్థిక పరిస్థితుల్లో బంగారం అత్యంత సురక్షితమైనది, క్రాస్ బోర్డర్ కరెన్సీ మాదిరిగా పనిచేస్తుంది కాబట్టి సెంట్రల్ బ్యాంకులు పసిడి నిల్వలను పెంచుకున్నాయి. విదేశీ




పెట్టుబడిదారులు తమడబ్బును వెనక్కి తీసుకోవడం, యుఎస్ ఫెడ్ దూకుడుగా రేట్ల పెంపు వంటి కారణాలతో రూపాయి విలువ 2022లో భారీగా పడిపోయింది. డాలర్‌తో మారకపు విలువ 83 మార్కును దాటడం ఆందోళనను కలిగించింది. అలాగే బంగారం నిల్వలు భారీగా పెరగడానికి కరోనా మహమ్మారి, ఉక్రెయిన్ రష్యా యుద్ధం, అధిక ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు వంటి అనేక కారణాలుగా నిలిచాయి. ఈ తరుణంలో బంగారం నిల్వలు పెరిగే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉందని డీలర్లు అంచనా వేస్తున్నారు. చాలా సెంట్రల్ బ్యాంకులు కేవలం విదేశీ మారక నిల్వల్లో కరెన్సీలనే కాకుండా బంగారాన్ని కలిగిఉండేందుకు మొగ్గు చూపడమే కొనుగోళ్లకు అసలు కారణంగా నిలుస్తోంది.

# దాయాదికి ఆర్థికవేత్తల సలహా..

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26:** ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్ పరిస్థితి రోజు రోజుకూ క్షీణిస్తోంది. మోయలేని అప్పుల భారానికి ద్రవ్యోల్బణం తోడై ఖర్చులు అమాంతం పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలో తనను తాను కాపాడుకుందుకు పాక్ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫాలో అయిన మార్గాన్నే ఎంచుకోవాలని చూస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు చలామణిలో ఉన్న అత్యధిక విలువ కలిగిన 5వేల రూపాయల నోటును రద్దు చేయాలని పాకిస్థాన్‌కు చెందిన ఆర్థిక వేత్త ఒకరు సూచించారు. ఈ మార్గాన్ని అనుకరించిన భారతదేశంలో అద్భుత ఫలితాలు రావడంతో పాటు పన్ను వసూళ్లు కూడా పెరిగాయని వారు అన్నారు. విదేశీ మారక నిల్వల



క్షీణతను ఎదుర్కొంటున్న పాక్ ద్రవ్యోల్బణంతో పాటు పన్ను రాబడి తగ్గడాన్ని ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో ఐఎంఎఫ్ నుంచి నిధులు రాకపోతే శ్రీలంక మాదిరిగానే డిఫాల్ట్ అయ్యే ప్రమాదంలో పడనుందని ఆర్థిక వేత్తలు హెచ్చరిస్తున్నారు. భౌతిక కరెన్సీ చెల్లింపుల వినియోగం వల్ల పన్నులు చెల్లించని అనధికారిక ఆదాయం పాక్ ఆర్థిక వ్యవస్థలో ఎక్కువైందని ఆర్థిక వేత్త చెప్పారు. ఈ క్రమంలో అధిక విలువ కలిగిన కరెన్సీ నోట్లను చెలామణి నుంచి రద్దు చేయాలని వీటిని ఎక్కువగా కలిగి ఉండేది ధనవంతులేనని వారు చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో ఎక్కువగా పన్ను చెల్లించని డబ్బురొటేట్ అవుతోందని ఆర్థికవేత్త అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో లావాదేవీలకు పాకిస్థాన్ కరెన్సీ వినియోగాన్ని తగ్గించి డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించాలని అన్నారు. దీనికి ముందు భారతప్రభుత్వం 2016లో రూ.500, రూ.1000 కరెన్సీనోట్లను రద్దు చేసింది. ఆర్థిక వ్యవస్థలోని నల్లధనాన్ని వెలికి తీయటమే లక్ష్యంగా మోడీప్రభుత్వం ఈ సాహసాన్ని చేసింది. ఆతర్వాత యుపిఐ సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో డిజిటల్ చెల్లింపుల యుగం విజయవంతంగా కొనసాగుతోంది.

# కాగ్నిజెంట్ సిఇఒ తొలగింపు

**వాషింగ్టన్, ఏప్రిల్ 26:** బ్రియాన్ హంఫ్రీస్‌ను సిఇఒ పదవి నుంచి తొలగించినట్లు అమెరికాకు చెందిన ప్రముఖ దిగ్గజ టెక్ కంపెనీ కాగ్నిజెంట్ ప్రకటించింది. స్టాక్ ఎక్ఛేంజీ ఫైల్స్‌లో ఈ విషయాన్ని వెల్లడించిన కంపెనీ, హంఫ్రీస్ తొలగింపునకు గల స్పష్టమైన కారణాలు వెల్లడించలేదు. ఈ యేడాది కాగ్నిజెంట్ బోర్డ్ సభ్యులు సంస్థ వేగంగా పురోగమించడం, వ్యాపార కార్యకలాపాల్ని వేగవంతం చేయడం, ఆదాయ వృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించింది. కాబట్టే సిఇఒ పదవీ బాధ్యతల్లో మార్పులు అవసరమని తాము విశ్వసిస్తున్నట్లు ఆ సంస్థ బోర్డ్ చైర్మన్ స్టీఫెన్ జె రోహ్లాడర్ తెలిపారు. సిఇఒ పదవి నుంచి తొలగించడంతో జనవరి 12 నుంచి మార్చి 15 వరకు కాగ్నిజెంట్‌లో సలహాదారులుగా పనిచేశారు. హంఫ్రీస్ సిఇఒ పదవి నుంచి తొలగించడంతో ఆయన స్థానాన్ని భారత్‌కు చెందిన టెక్ జాయింట్ ఇన్ఫోసిస్‌కు ప్రెసిడెంట్‌గా పని చేసిన రవికుమార్ భర్తీ చేసిన విషయం విదితమే. హంఫ్రీస్‌ను ఫైర్ చేయడానికి అనేక కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆదాయం పడిపోవడం, వైస్ ప్రెసిడెంట్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు సంస్థను విడిచిపెట్టడం, వార్షిక ప్రాతిపదికన అట్రిషన్ రేటు పెరిగిపోవడం వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. సిఇఒగా బాధ్యతలు నిర్వహించే సమయంలో హంఫ్రీస్‌కు



చెల్లించే పరిహారం భారీగా తగ్గినట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. 2021తో పోలిస్తే 2022లో హంఫ్రీస్ పరిహారం 9శాతం తగ్గిందని ప్రకటనలో తెలిపింది.

# లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీలు

**ముంబై, ఏప్రిల్ 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. మాంద్యం భయాలతో అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు రావడంతో ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు, తర్వాత క్రమంగా కోలుకుని వరుసగా ఐదో సెషన్‌లోనూ లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 170 పాయింట్లు పెరగ్గా, నిఫ్టీ కూడా 44.35 పాయింట్లు పెరిగింది. ఉదయం 60,087 పాయింట్ల వద్ద సెన్సెక్స్ స్వల్ప నష్టాలతో ప్రారంభమై చివరికి 60,300.58 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 44.35 పాయింట్లు పెరిగి 17,813.60 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు క్షీణించాయి. మంగళవారం ముగింపుతో పోలిస్తే బుధవారం డాలరుతో మారకంలో రూపాయి విలువ 15పైసలు పెరిగి 81.76 రూపాయల వద్ద నిలిచింది.




# వాణిజ్యం

# దేశంలో తగ్గిపోతున్న బ్లూ కాలర్ ఉద్యోగులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** దేశంలో బ్లూ కాలర్ ఉద్యోగాల ఖాళీలు ఈ యేడాది మార్చి నాటికి 57.1 లక్షలకు పెరిగాయని ఓ నివేదిక తెలిపింది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఖాళీల సంఖ్య 53.3 లక్షలుగా ఉండేది. గత కొన్నేళ్లలో బ్లూ కాలర్ ఉద్యోగాలకు డిమాండ్ గణనీయంగా పడిపోయిందని క్వెస్ కార్ప్ అనుబంధ సంస్థ బిలియన్ కెరీర్స్ డేటా వెల్లడించింది. దేశంలో బ్లూ కాలర్ ఉద్యోగుల సంఖ్య 2021-22లో 33.4 లక్షల నుంచి గత ఆర్థిక సంవత్సరానికి 20.1 లక్షలకు తగ్గిందని డేటా తెలిపింది. ముఖ్యంగా డెలివరీ సేవలు, డ్రైవర్, బిపిఒ, కస్టమర్ కేర్, డేటా ఎంట్రీ వంటి ఉద్యోగాలకు గిరాకీ తగ్గింది. ఫీల్డ్ సేల్స్, బిజినెస్ డెవలప్‌మెంట్, హెచ్‌ఆర్, అడ్మిన్, సెక్యూరిటీ గార్డ్ వంటి విభాగాల్లో ఉద్యోగుల సంఖ్య పెరిగింది. ఈ యేడాది ఫిబ్రవరితో పోలిస్తే మార్చిలో ఈ ఉద్యోగాలు క్షీణించాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో బ్లూ కాలర్ ఉద్యోగాలకు అత్యధిక డిమాండ్ ఢిల్లీలో 54 శాతం పెరగ్గా, ఇ-కామర్స్, డెలివరీ సేవలు, లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్ రంగాల్లో పెట్టుబడులు పెరగడం వల్ల ఢిల్లీలో గిరాకీ పుంజుకుందని కూడా గణాంకాలు తెలిపాయి. బెంగళూరు, హైదరాబాద్, పుణె నగరాల్లో గిరాకీ క్షీణించిందని బిలియన్ కెరీర్స్ నివేదిక తెలిపింది. ఇక దేశంలోని మొత్తం బ్లూ కాలర్ ఉద్యోగుల్లో మహిళలు కేవలం 15.74శాతం మాత్రమే ఉన్నారని, 84.26శాతం మంది పురుషులు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

# రతన్ టాటా వద్దకు పైలట్ల పంచాయతీ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** మానవ వనరుల విభాగం ఏకపక్ష నిర్ణయాలతో తమకు అన్యాయం జరుగుతోందని, వెంటనే జోక్యం చేసుకోవాలని కోరుతూ ఎయిరిండియా పైలెట్లు, క్యాబిన్ క్రూ సిబ్బంది 1500 సంతకాలతో కూడిన పిటిషన్‌ను ఎయిరిండియా మాతృసంస్థ, టాటా గ్రూప్ చైర్మన్ రతన్ టాటాకు పంపారు. ఈ యేడాది ఏప్రిల్ 17న పైలెట్లు, క్యాబిన్ క్రూ సిబ్బందికి చెల్లించేజీతాలు, కాంట్రాక్ట్‌లను ఎయిరిండియా సవరించింది. ఈనిర్ణయాన్ని పైలట్ల యూనియన్లు ఇండియన్ కమర్షియల్ పైలెట్ అసోసియేషన్, ఇండియన్ పైలట్స్ గిల్డ్‌లు వ్యతిరేకించాయి. తమని సంప్రదించకుండా హెచ్‌ఆర్ విభాగం కాంట్రాక్ట్ సవరణ, జీతభత్యాలపై నిర్ణయం తీసుకుందని ఆరోపించాయి. ఎట్టి పరిస్థితుల్లో ఈ కొత్త చెల్లింపుల్ని అంగీకరించబోమని స్పష్టం చేశాయి. రతన్ టాటాకు పంపిన పిటిషన్‌లో ఎయిరిండియా హెచ్‌ఆర్ విభాగం తీరుపై పైలట్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. సంస్థలో తమకు విలువ లేదని, శ్రమకు తగ్గ గౌరవంలేదని వాపోయారు. ఆ కారణంతోనే విధులు నిర్వహించే సమయంలో శక్తి, సామర్థ్యాలపై ప్రతికూల ప్రభావంపడుతుందని పిటిషన్‌లో వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విమానయాన సంస్థగాతీర్చిదిద్దుతున్న ఎయిరిండియా విజయంలో తాము భాగస్వాములమేనని, ప్రయాణికులకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్ అందించేలా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విమానయాన రంగం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల్ని తాము అర్థం చేసుకున్నామని చెప్పారు. సమస్యల్ని పరిష్కరించుకుంటూ సంస్థతో కలిసి పని చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు.



# రెట్టింపవుతున్న టిసిఎస్ జీతాలు!

**ముంబై, ఏప్రిల్ 26:** అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో టెక్ కంపెనీలు ఎలాంటి సంచలన ప్రకటనలు చేస్తాయోనని ఉద్యోగులు కొంత కాలంగా భయపడుతున్నారు. ఇలాంటి తరుణంలో దేశీయ ఐటి దిగ్గజం టిసిఎస్ గుడ్‌న్యూస్ అందించింది. ఇటీవల నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసిన అతిపెద్ద ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తాజాగా ఉద్యోగుల నైపుణ్యాలను పెంచడం, వారి వేతనాలను రెట్టింపు చేయాలని చూస్తోందని తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 6 లక్షల మంది ఉద్యోగులను కలిగి ఉన్న సంస్థ జీతాల విషయంలో ఉన్న అసమానతలను తగ్గించాలని కంపెనీ యోచిస్తోంది. కరోనా తర్వాత అట్రిషన్ భారీగా పెరిగిన తరుణంలో కొత్త నియామకాలకు ఎక్కువ వేతనాలు ఆఫర్ చేయడం కంటే ఉద్యోగులకు మంచి హైక్స్ ఇవ్వడం ఉత్తమంగా భావిస్తోంది. కరోనా వల్ల పెరిగిన ఐటి ఉద్యోగుల డిమాండ్ కారణంగా ఒక కంపెనీలో ఉద్యోగులు మరో కంపెనీలో ఎక్కువ శాతం జీతం ఆఫర్ చేస్తున్నారంటూ కంపెనీలు మారుతూ వచ్చారని టిసిఎస్ ముఖ్య మానవ వనరుల అధికార మిలింద్ లక్కడ్ అన్నారు. అయితే ప్రస్తుతం కంపెనీ అంతర్గతంగా ఉద్యోగుల్లో ఉన్న జీతాల అసమానతను తగ్గించేందుకు పరిహారాన్ని వివిధ కార్యక్రమాల ద్వారా అప్‌గ్రేడ్ చేసుకునే అవకాశాన్ని పొందేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల అట్రిషన్ రేటు పెరుగుతున్న సమయంలో వారి జీతం రెండింతలు అయ్యేందుకు అవకాశం కల్పిస్తూ, కంపెనీలోని వివిధ ప్రోగ్రాముల్లో ఎక్కువ మందిని ప్రవేశపెడుతోంది. వీటిని క్లియర్ చేసి ఉద్యోగుల సంఖ్య దాదాపు యేడాదికి కేవలం 10శాతంగానే ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం కంపెనీలో 150 దేశాలకు చెందిన ఉద్యోగులు ఉండగా, వారిలో మహిళలసంఖ్య దాదాపు 35.7శాతమని కంపెనీ వెల్లడించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14